ఒక్కపలుకుచాలు పరిమళాలుచిలుకు
త్రివేణి TRIVENI
తేపి పక్కపొడ
కోటిదివిసీమలు
మకుటంతో కారుకానిది
భారత పరిశోధన మందుల్ మాన్యుఫాక్చరింగ్ కో.
మచిలీపట్నం-521 001. ఆంధ్రప్రదేశ్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA — Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 145 ఉదయం * హైదరాబాదు ఆదివారం 26-8-90 పుటలు: 8 | ఆదివారం అప్లోదపేదిక వెల: 1-75 పైసలు

కామధేను శారీస్
ఫినిషింగ్ కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్
పటమంట్ రోడ్, విజయవాడ-2.
పెళ్లిళ్ల శుభవేడుకలకు
సంబరకాల ప్రముఖ చీరల
ప్రత్యేక షోరూమ్!
పంచుకలు మెచ్చ
మన సాంప్రదాయ దుస్తులు
ఎన్నో మరిన్నో!
అందానికి
హుందాతనానికి
ప్రముఖులు
హీరోయిన్లు మరియు
పెద్దలకు ప్రత్యేక గౌరవ సోరూమ్
కామధేను టెక్స్‌టైల్ కాంప్లెక్స్, పటమంట్ రోడ్, విజయవాడ-2.

ధవళేశ్వరంకు గోదావరితాకిడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

పల్లెల్ని, ఊళ్లని పొట్టన పెట్టుకున్న వరద గోదావరి ఖమ్మంజిల్లాలో తన ఉధృతిని తగ్గించుకొని, కూనవరం, ధవళేశ్వరం వద్ద మహోగ్రరూపం దాల్చింది. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 23 అడుగులకు చేరుకుంది. ఇవాళ సాయంకాలానికి ఈ మట్టం మరింతగా పెరిగే అవకాశం వుంది. ఈ వరదధాటికి కరకట్టలు ధ్వంసమయ్యే అవకాశం వుందని ప్రభుత్వ యంత్రాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

వరదల్లో చిక్కుకొనిపోయిన ప్రాంతాలను ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి రెవెన్యూమంత్రి శ్రీ డి.కె. సమరసింహారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.పి. రామారావు, ముఖ్యమంత్రి కార్యదర్శి, పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ రొడ్డం ప్రభాకరరావు ఇవాళ హెలికాప్టర్ నుంచి పరిశీలించారు. సుమారు రెండువుక్షల మంది ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

పునరావాస సహాయక కమీషనర్ శ్రీ సి. అర్జునరావు ఇవాళ సచివాలయంలో పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ పైవిషయాన్ని తెలిపారు. వరదల్లో 34 మంది మృతి చెందారని, 364 గ్రామాలు జలమయమైపోయాయనీ, నాలుగు వందల సహాయక శిబిరాలు పనిచేస్తున్నాయని శ్రీ అర్జునరావు తెలిపారు. ప్రస్తుతం ధవళేశ్వరం వద్ద గోదావరిమట్టం 23 అడుగులకు చేరుకుందనీ, గతంలోని 21.3 అడుగులను ఇది అధిగమించిందని ఆయన పేర్కొన్నారు.

ఖమ్మంజిల్లాలో వరద బాధితుల సహాయక చర్యలందించటానికి మూడు హెలికాప్టర్లను ఉపయోగిస్తున్నామనీ, హెలికాప్టర్ల ద్వారా ఆహారపొట్లాలను వరపరా చేస్తున్నామని ఆయన చెప్పారు. ఆజిల్లాలో 215 గ్రామాలు జలమయంకాగా 70 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినామనీ, 141 సహాయక శిబిరాలు, 150 సహాయక బృందాలు, 70 వైద్యబృందాలు పనిచేస్తున్నాయని ఆయన వివరించారు. పశ్చిమగోదావరిజిల్లాలో 11 మంది మృతి చెందారనీ, 27 గ్రామాలమంచి 31 వేల మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఆయన తెలిపారు.

బొబ్బిలిహాస్టల్‌లో మైనర్ బాలికలపై అత్యాచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

విజయనగరం జిల్లా బొబ్బిలిలో షెడ్యూల్ కులాలకు చెందిన బాలికల హాస్టల్‌లో ఎస్.అదిలక్ష్మి, జ్యోతి, లక్ష్మి అనే మైనర్‌బాలికలను ఈనెల ప్రారంభంలో కొందరు మానభంగం చేశారనీ ఈ విషయం ఈనెల 19దాకా లైట వడలేదనీ, తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ అశోక్‌గజపతిరాజు తెలిపారు. నేడు విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను మరికొందరితోకలిసి ఆ హాస్టల్ 20వ తేదీన సందర్శించానని, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి గంగాధర్‌కి ఈ విషయం తెలిసినా ఎలాంటి చర్యా తీసుకోవటంలేదనీ అన్నారు.

ఇరాక్‌పై సైనికచర్య

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 25:

ఇరాక్ నుంచి వచ్చిపోయే ఓడలను ఆపుచేయటానికి అంతర్జాతీయ సైనిక చర్య తీసుకోవాలని భద్రతామండలి నిర్ణయించింది.

తను విధించిన ఆంక్షలు అమలుకావటానికి భద్రతాసమితి ఇటువంటి నిర్ణయం తీసుకోవటం ఇదే ప్రథమం.

భద్రతామండలిలో శుక్రవారం, శనివారం జరిగిన చర్చలలో ఈ అంగీకారం కుదిరింది. మొత్తం 15 దేశాలలో క్యూబా, ఎమెన్ ఓటింగులో పాల్గొనలేదు. 13 దేశాలు తీర్మానానికి అనుకూలంగా ఓటుచేశాయి.

దాడికిసోవియట్ కూడాసై

గల్ఫ్ సంక్షోభం విషయంలో అమెరికాతో సోవియట్ యూనియన్ చేతులు కలుపుతున్నట్లు కనబడుతోంది. ఇరాక్ నుండి వచ్చిపోయే నౌకలనాపడానికి అతి తక్కువ సైనికశక్తిని వినియోగించాలన్న అమెరికా ప్రతిపాదనను తాము బలపరచనున్నట్లు సమితి దౌత్య ప్రతినిధి చెప్పారు.

భద్రతా మండలిలో 5 శాశ్వత సభ్య దేశాలైన, అమెరికా, సోవియట్ యూనియన్, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్‌ల దౌత్య వేత్తల మధ్య అనేక గంటల సమావేశం తరువాత రష్యా ఈ నిర్ణయానికి వచ్చింది. అనంతరం సోవియట్ దౌత్యవేత్త వాలెంటిన్ శుక్రవారం రాత్రి పత్రికాప్రతినిధుల సమావేశంలో ప్రసంగించారు. మారిన సోవియట్ వైఖరి కారణంగా ఇరాక్‌పై సమితి ఆంక్షలు సైనికపరంగానైనా అమలు జరపాలన్న అమెరికా ప్రతిపాదనకు మార్గం సుగమమయింది.

భద్రతామండలిలోని 5 శాశ్వత సభ్య దేశాలు తిరిగి సమావేశమై చర్చలు జరుపుతాయి. అనంతరం భద్రతా మండలి సమావేశమవుతుంది. గల్ఫ్ సంక్షోభం అంతం చేయడానికి సోవియట్ యూనియన్ దౌత్య రాజకీయ పరమైన చర్యలకు ఇంకా ప్రాధాన్యతనిస్తోందని వాలెంటిన్ చెప్పారు. సైనిక ప్రయోగం చివరి మార్గమేనని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా ప్రతిపాదనను అవునవడం ద్వారా ఇరాక్‌పై ఆంక్షల అమలులో బలప్రయోగానికి సోవియట్ వెనుకాడేందా ఊపింది.

అమెరికాకు చావుదెబ్బే

వికోసియా: గల్ఫ్‌లో అమెరికా జోక్యం సమీప భవిష్యత్తులో అమెరికా, గల్ఫ్‌లోని దానిమిత్ర దేశాలకు లాభం చేకూర్చినప్పటికీ దీర్ఘకాలిక ప్రయోజనకారిగా ఉండదని పలువురు భావిస్తున్నారు. 'అమెరికా ప్రస్తుత పరిస్థితి దీర్ఘకాలిక పరిణామాలు దృష్టిలో పెట్టుకోకుంటే ఆ ప్రాంతంలో శాశ్వతమైన ఎదురుదెబ్బలు తగులుతూ ఉంటాయి. ప్రాంతీయ సుస్థిరత అన్న అమెరికాలక్ష్యాన్ని అది దెబ్బతీస్తుంది' అని పశ్చిమఆసియా విశ్లేషకుడు ఛార్లెస్‌స్నో చెప్పారు.

గల్ఫ్‌లో 70 యుద్ధనౌకలు

దుబాయ్, ఆగస్టు 25:

గల్ఫ్, ఇతర పశ్చిమాసియా జలాలవద్ద 11 దేశాలకు చెందిన 70 నౌకలను మోహరింపజేస్తున్నారు. ఇరాక్, కువాయిట్‌ను ఆక్రమించుకున్నందుకు జవాబుగా ఈ చర్య తీసుకున్నారు.

భద్రతామండలి తాజా తీర్మానం

కేంద్రకార్మికసంక్షేమశాఖ మంత్రి శ్రీ రాంవిలాస్‌పాశ్వాన్‌కు విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న జనతాదల్ రాష్ట్రనాయకుడు శ్రీ బాబులీ రెడ్డి

భారతీయదళిత్ మోర్చా కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తున్న శ్రీ బంగారులక్ష్మణ్.

మిగులుజలాలపై ముఖ్యమంత్రిక రెండునాళ్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు,ఆగస్టు 25:

కృష్ణాగోదావరిజలాల పంపిణీ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ప్రకటనలు పొంతనలేకుండా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు శ్రీ మాధవరెడ్డి, శ్రీ రమణారెడ్డి, విమర్శించారు. నేడు జరిగిన పత్రికావిలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రులతో జరిపిన సమావేశంలో మెతకదనం చూపెడుతున్నారనీ, అసలు ఈ సమస్యపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టంచేయాలని వారు కోరారు. ముఖ్యమంత్రి కేవలం తెలుగుగంగ గురించే మాట్లాడుతూ, శ్రీశైలం లెఫ్ట్‌కెనాల్, రాయలసీమ ప్రాజెక్టుల విషయం దాటివేస్తున్నారనీ వారు విమర్శించారు. అక్కంపల్లి ప్రాజెక్టు విషయంలో కూడా ప్రభుత్వం శ్రద్ధ చూపించటంలేదనీ, దీనికోసం ఇప్పటికే 45 కోట్లు ఖర్చు అయ్యాయనీ, తెలుగుదేశం పాయాంలో దీనికోసం 100 కోట్లు కేటాయించామనీ, అప్పుడు కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చాలా అడ్డంకులు కల్పించిందనీ వారు తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిరసనగా తాము ఈనెల 27 నాడు నల్లొండ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నామని వారు తెలిపారు.

సంవత్సరాంతానికి సోవియట్ 'సమాఖ్య'

మాస్కో, ఆగస్టు 25:

సోవియట్ యూనియన్ రాష్ట్రాల క్రొత్త సమాఖ్యగా ఏర్పడే ఒప్పందం ఈ సంవత్సరం అంతానికి కుదరనుంది. క్రొత్త సమాఖ్యకు సంబంధించి అర్థికప్రాతిపదికను త్వరలో రూపొందిస్తారు. సోవియట్ అధ్యక్షుడు మిఖాయిల్ గోర్బచెవ్ శుక్రవారం రాత్రి సోవియట్ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు.

మార్కెట్ పరిణామాలు ప్రాతిపదికగా ప్రెసిడెన్షియల్ కౌన్సిల్, కౌన్సిల్ ఆఫ్ ఫెడరేషన్‌ల సంయుక్త సమావేశం కొద్దిరోజులలో సమావేశమై వివరాలు తయారు చేస్తుందని ఆయన చెప్పారు. యూనియన్ రిపబ్లిక్‌ల నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారు. అన్ని రిపబ్లిక్‌లకు, సమాజానికి ఆమోదయోగ్యమైన రీతిలో ఈప్రాతిపదిక తయారు చేయనున్నట్లు ఆయన వివరించారు. అయితే కొన్ని వివరాలు ఇంకా తేల్చవలసిందని గోర్బచెవ్ చెప్పారు.

నల్ల సముద్రం వద్దగల విశ్రాంతి గృహంలో ఉన్న గోర్బచెవ్ తన విశ్రాంతి కాలాన్ని తగ్గించుకొని రాజధాని చేరుకున్నారు. రష్యా పార్లమెంట్ అధ్యక్షుడు బోరిస్ ఎలిత్సిన్‌కు తనకు మధ్య కుదిరిన ఒప్పందం మేరకు ప్రెసిడెన్షియల్ గ్రూప్ ఈ అంశంపై చేస్తున్న పనిని గోర్బచెవ్ స్వయంగా పర్యవేక్షిస్తారు. వచ్చేవారం వివిధ రిపబ్లిక్ నాయకులతో సంభాషించనున్నట్లు గోర్బచెవ్ వివరించారు. మొదటి సమావేశం ఎలిత్సిన్‌తోనే జరుగుతుంది.

సోవియట్‌రష్యా దూరం

పరిస్థితులు ఇలాగే కొనసాగితే గోర్బచెవ్‌కు రష్యా దక్కకపోవచ్చునని రష్యన్ రిపబ్లిక్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీ బోరిస్ ఎల్‌ట్సిన్ సోవియట్ అధ్యక్షుని

(మిగతా 7వ పేజీలో)

పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే కేంద్రసర్వీసులబిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

వెనుకబడిన తరగతులవారికి మండలక మిషన్ సిఫారసుల మేరకు కేంద్రం ప్రకటించిన 27 శాతం రిజర్వేషన్ల నిర్ణయం తిరుగులేనిదనీ ఇప్పటిదాకా ఈ నిర్ణయం మేరకు భర్తీకావలసిన కేంద్ర సర్వీసులు కేంద్రరంగ సంస్థలలో ఖాళీలను ఈ సంవత్సరాంతంలో అమలుచేయడానికి ప్రత్యేక కేంద్రసర్వీసులో బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర కార్మికసంక్షేమశాఖ మంత్రి శ్రీ రాంవిలాస్ పాశ్వాన్ నేడిక్కడ స్పష్టం చేశారు.

దళిత్ మోర్చా జాతీయసదస్సులో పాల్గొనడానికి నగరానికి వచ్చిన శ్రీ పాశ్వాన్ విలేఖరులతో మాట్లాడుతూ రిజర్వేషన్లను ఖచ్చితంగా అమలుచేయడానికి వీలునా రిజర్వేషన్ల సూత్రాలను [illegible] శ్రీ[illegible]దేశానికు అధికారాలనిచ్చే సరో బిల్లును కూడా ప్రస్తుత సమావేశాలలోనే ప్రవేశపెట్టాలని భావిస్తున్నట్లు కేంద్రమంత్రి అన్నారు.

రిజర్వేషన్ల విధానంపై దేశవ్యాప్తంగా పలు అపోహలు నిర్వర్తుడంవల్ల అమలు నాలను తొలగించాలన్నది ఉద్దేశ్యంతోనే పలువివరణలు ఇస్తున్నట్లు శ్రీ పాశ్వాన్ అన్నారు.

మండల్ కమిషన్ సిఫార్సులకు ప్రాథమిక సూత్రం సాంఘిక, విద్యావరమైన వెనుకబడిన వర్గాలవి కాబట్టి అర్థికపరంగా వెనుకబడిన తనాన్ని పరిశీలించే సమస్యే ఉత్పన్నంకాలేదని ఈమేరకు రాజ్యాంగంలో వివరణ పొందుపరచారని కేంద్రమంత్రి అన్నారు.

అలాగే ప్రస్తుతం రిజర్వేషన్లు [illegible] రేపిస్తున్న వారి డిమాండ్ అర్థికపరమైన వెనుకబడిన తనం ఆధారంగా రిజర్వేషన్ల నిర్ణయం చేయాలంటే ఈమేరకు రాజ్యాంగం సవరణ చేయాల్సి వుంటుందని కేంద్రమంత్రి వివరించారు. ఈ విషయంలో కేంద్రప్రభుత్వం ప్రతిక్షాలందరితోను చర్చించి తదనుగుణంగా చర్యలు తీసుకునేందుకు విముఖమేమీ కాదని శ్రీ పశ్వాన్ స్పష్టం చేశారు.

మండల్‌కమిషన్ 1980లో నివేదిక సమర్పించినప్పటి నుంచి ఈరోజు దాకా దేశంలో ప్రతిక్షణాలెప్పుడూ సిఫారసుల మంగాని, నివేదికనుంగాని వ్యతిరేకించలేదనీ అయితే స్వాతంత్ర్యం వచ్చిన 43 సంవత్సరాల అనంతరం కేంద్రంలోని [illegible] నల్ ఫ్రంట్ ప్రభుత్వం ఈ చర్యలు తీసుకోవడంలో నపుంసకత్వమైందని ఆయన అన్నారు.

కులం ప్రాతిపదికగానుండా ఆర్థికపరంగా వెనుకబడిన వారు మండల్ నివేదికలోను రాష్ట్రాల రిజర్వేషన్ల జాబితాలోను కామన్‌గా వున్నవారు కాక మిగతావారుగా గుర్తిస్తారని శ్రీ పాశ్వాన్ స్పష్టం చేశారు.

విద్యార్హతలకు తిలోదకాలిచ్చి వెనుకబడినతనం ప్రాతిపదికగా ప్రభుత్వోద్యోగాలిస్తే దేశం అభివృద్ధి కుంటుపడదా? అన్న ప్రశ్నకు సమాధానంగా ఉత్తరప్రదేశ్‌లో రిజర్వేషన్లు 20 శాతం మాత్రమే ఆంధ్రలో 69% శాతం కాని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ పరిపాలన కన్నా ఆంధ్రప్రదేశ్ పరిపాలన ఎంతో చక్కగా వుంది. దీనికేమంటారు అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు.

రిజర్వేషన్లు పూర్తిగా అమలుజరిగిన తరువాత ఆర్థికపరమైన కొలమానం గురించి ఆలోచించవచ్చునని ఆయన అన్నారు.

కర్నాటకలో జస్టిస్ ఎ. చిన్నప్పరెడ్డి కమిషన్ శాస్త్రీయ బద్ధంగా జరిగింది. దాని ఆధారంగా మరి వెనుకబడిన వారిలో ఆర్థికంగా ముందడుగువేస్తున్న వారిపై సీలింగ్ పెట్టారు.

'నవనీత చోరుడు'-ఆశ్రితజనఆప్తుడు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

అర్థశతాబ్దం సుదీర్ఘ చరిత్ర కలిగి ఉన్నత విద్యాకేంద్రంగా విలసిల్లిన చారిత్రాత్మక, ప్రతిష్ఠాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నేడు కొందరు 'పైరవీ-సర్దారుల' జాగిర్దారుగా పరిణమిస్తోంది. కనీస నైతిక సత్సాంప్రదాయాలకు మంగళం పాడడంతో అస్మదీయ అధికారులాలసుల విలాసాల కులాసాలకు ఆలవాలంగా తయారవుతోంది. సమాజానికి మార్గదర్శనం చేయించాల్సిన మేధావుల కేంద్రం, భ్రష్ట రాజకీయాలు చోటు చేసుకోవడంతో దిక్కుతోచని దయనీయ పరిస్థితుల్లో చిక్కుకుంది.

చుట్టాలకేపట్టం!

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ శ్రీ టి.నవనీతరావు బాధ్యతలు చేపట్టే గత ఐదేళ్ళనుండి వర్సిటీలోని అతికార పదవులూ, కాంట్రాక్టులూ తన చుట్టపక్కాలకూ, ఆశ్రితులకే బహుకరిస్తూ వస్తున్నారనే విమర్శలు వున్నాయి. వీటిలో చాలా వాటికి ఖచ్చితమైన రుజువులుకూడా వున్నాయి.

కాంట్రాక్టులభాగోతం

25000 రూపాయలకు మించిన కాంట్రాక్టులను నామినేషన్ ప్రాతిపదికపై నిర్ణయించే అధికారం వైస్ ఛాన్సలర్‌కుగాని, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కుగానీ లేనప్పటికీ ఈ వర్సిటీ నిబంధనను త్రోసిరాజని శ్రీ టి.నవనీతరావు పేరుగా తన బంధువు శ్రీ పుండరీకాక్షరావుకు లక్షల రూపాయల కాంట్రాక్టులను అప్పజెప్పినట్లు రూఢీగా తెలుస్తోంది.

కామర్స్ కళాశాల భవన నిర్మాణానికి సంబంధించిన 60 లక్షల రూపాయల కాంట్రాక్టు మెసర్స్ ఎస్.ఎస్.ఆర్, మెసర్స్ ఎస్.బి.కన్‌స్ట్రక్షన్స్ సంస్థలు సమర్పించిన అతితక్కువ టెండర్లకంటే 20 శాతం ఎక్కువ మొత్తాన్ని 'కోట్' చేసినప్పటికీ శ్రీ పుండరీకాక్షరావుకే దక్కింది. ఈ అక్రమాన్ని ప్రశ్నించిన నేరానికి యూనివర్సిటీ ఇంజనీరు శ్రీ ప్రసాదరావు తన సొంత డిపార్టుమెంటుకు తిరిగి వెనక్కు పంపివేయబడ్డాడని తెలిసింది.

కామర్స్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో మొదటి అంతస్తు నిర్మాణానికీ, టీచింగ్ అడ్మినిస్ట్రేటివ్ విభాగాలను కలిపే కారిడార్ నిర్మాణానికీగాను ప్రకటించిన కాంట్రాక్టును 20-11-1986నాడు వైస్ ఛాన్సలర్ బంధువు శ్రీ పుండరీకాక్షరావుకే ధారాదత్తం చేశారు. ఈ కాంట్రాక్టుకు సంబంధించి ఎస్.ఎస్.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ శ్రీ పుండరీకాక్షరావుకంటే 20 శాతంవరకు తక్కువ మొత్తాన్ని 'కోట్' చేసినప్పటికీ ఈ లక్షల రూపాయల కాంట్రాక్టును ఆయనకే పట్టం గట్టినట్లు తెలుస్తోంది.

యూనివర్సిటీ ప్రాంగణంచుట్టూతా భూఆక్రమణలను నిరోధించడానికిగాను తలపెట్టిన 'కాంపౌండ్‌వాల్' నిర్మాణానికి సంబంధించిన ఒక కోటీ ఇరవైలక్షల రూపాయల భారీ కాంట్రాక్టును కూడా నిబంధనలను గాలికి వదిలేసి శ్రీ పుండరీకాక్షరావుకే అప్పజెప్పారు. ఏజెన్సీకి మొదట చీఫ్ ఇంజనీర్ పంపిన రెండు కాంట్రాక్టర్ల జాబితాల్లోనూ కనీసం శ్రీ పుండరీకాక్షయ్య పేరుకూడాలేదు. ఈ మొత్తం కాంట్రాక్టుల వ్యవహారంపై న్యాయవిచారణ జరిపిస్తే మరిన్ని 'నిజాలు' బయటపడొచ్చు!

విశ్వవిద్యాలయానికి సంబంధించిన అడ్మినిస్ట్రేటివ్ పోస్టుల్లోనూ, బోధనా విభాగంలో డీన్, హెడ్ డిపార్ట్‌మెంటు పదవుల్లోనూ వి.సి.గారు అస్మదీయులనే నియమించుకుంటూ ఆశ్రిత బంధు, మిత్ర జనరంజకంగా 'పాలన' సాగిస్తున్నారు.

1. ప్రొ. పి.నరసింహారెడ్డి వైస్ ఛాన్సలర్‌కు అత్యంత సన్నిహితులు. శ్రీ నవనీతరావు కుమారుడితో ఈయన కుమార్తెకు వివాహంకూడా జరిపించారు యు.జి.సి నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీ నరసింహారెడ్డిని 'మేథమెటిక్స్' ప్రొఫెసర్‌గా నియమించి వి.సి.గారు తమ స్వీయజనాపేక్షను చాటుకున్నారు. యు.జి.సి నిబంధనల ప్రకారం ఒక్క సంవత్సరంలోనే రెండోసారి ఇంటర్వ్యూకు అనుమతినివ్వడం కుదరదు. ఈ నిబంధనలను తుంగలోతొక్కి 1985 మార్చిలో ప్రొఫెసర్‌షిప్ నిరాకరించబడినా తిరిగి 1985 ఆగస్టులో ఇంటర్వ్యూ నిర్వహించి పట్టుదలగా శ్రీ నర్సింహారెడ్డిని ప్రొఫెసర్‌గా ప్రమోట్ చేయించడం జరిగింది. అంతటితో ఆగకుండా ఆయన ప్రొఫెసర్‌షిప్పు 'రెట్రోస్పెక్టివ్ ఎఫెక్ట్'తో 1-1-1985నుండే అంటే మొదటిసారి నిరాకరించిన తేదీకి కూడా మూడ్లేళ్లు ముందునుండే ఇవ్వడం జరిగినట్లు 'ఆర్డర్'లో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరపాల్సివుంది.

పైరవీకార్లజాగీర్ ఉస్మానియా-1

ఆ తరువాత ద్విగుణీకృత ఉత్సాహంతో సీనియర్ ప్రొఫెసర్‌కివ్వాల్సిన 'అకడమిక్ ఆడిట్‌సెల్' డైరెక్టర్ పదవని శ్రీ నర్సింహారెడ్డికే బహూకరించి పైగా ప్రత్యేక కార్యాలయం కారువంటి 'రాజభోగాలు' కల్పించారు.

2. జువాలజీ విభాగానికి చెందిన వి.సి. బంధువు ప్రొ. శ్రీ పి.రామచంద్రరావు పైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమితులయ్యారు. అంతేగాక 'ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్' సభ్యుడిగా కూడా ఆయనను నియమించడం జరిగింది.

3. పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌లో డాక్యుమెంటేషన్ ఆఫీసర్‌గా వుండిన శ్రీ భూపతిరావును లెక్చరర్‌గా నియమించడంతోపాటు యు.జి.సి. నిబంధనలను అతిక్రమించి రెండేళ్ళలోపలే రీడర్‌గా హోదా కల్పించారు. అంతేగాక సీనియర్ అధ్యాపకులకు ఇవ్వాల్సిన డిప్యూటీ చీఫ్ వార్డన్, ఎడిషనల్ చీఫ్ వార్డన్ పదవులను ఆయనకు అప్పగించడం జరిగింది.

4. సోషియాలజీ విభాగంలో 'పత్రికా ప్రకటన'తో నిమిత్తంలేకుండానే శ్రీ జయప్రకాశ్‌రావును రీడర్‌గా 'రెగ్యులర్ పేకేస్'లో నియమించారు. ఇది పూర్తిగా 'దొడ్డిదోవ'న జరిగిన నియామకం!

5. బేగంపేటలోని 'జెనెటిక్స్ ఇనిస్టిట్యూట్'లో కేవలం మెడికల్ గ్రాడ్యుయేట్ మాత్రం అయిన డా. జలపతిరావును పది ఎడ్వాన్స్ ఇంక్రిమెంటతో మెడికల్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీ జలపతిరావుతోపాటు నియమితులైన మరికొందరు ఉన్నత అర్హతలు కలిగిన అభ్యర్థులు వున్నప్పటికీ వారికెవరికీ ఎడ్వాన్స్ ఇంక్రిమెంట్లు ఇవ్వలేదు?

6. నెఫ్రాలజిస్ట్ కాదనే నెపంతో డా. రామేశ్వరరావు అనే అభ్యర్థిని ఈ పోస్టుకు ఎంపిక చేయలేదు. అయితే ఈ ఉద్యోగంలో భర్తీ అయిన శ్రీ జలపతిరావు కూడా 'నెఫ్రాలజిస్ట్' కాదుమరి!!

7. బోధనేతర సిబ్బందికి సంబంధించిన ఉద్యోగాలలోనూ శ్రీ నవనీతరావు తన బంధువులను దండిగానే నింపుకున్నట్లు కనిపిస్తోంది. కొత్తగూడెం, గోదావరిఖని, మిర్యాలపూర్ పి.జి.సెంటర్లలో వి.సి. బంధువులైన శ్రీయుతులు నరసింగరావు, సి.హెచ్.రామచంద్రరావు, తిరుపతిరావులు తగిన అర్హతలు లేకున్నా అశోసియేట్లుగా నియమితులయినట్లు తెలుస్తోంది.

8. ఒక జూనియర్ కళాశాలలో జువాలజీ డిపార్టుమెంటులో జూనియర్ లెక్చరర్‌గా ఉండిన డా. మనోహర్‌రావును మరెందరో సీనియర్ లెక్చరర్లను పక్కకునెట్టి 'జెనెటిక్స్'లో 'రీడర్'గా నియమించారు. కారణం ఈయన వి.సి.కి బంధువు కావడమేనని చెప్పుకుంటారు! ఈ నియామకానికి సంబంధించి యు.జి.సి. విధించిన 5 సంవత్సరాల బోధనానుభవం 'అర్హత'ను కనీసం ఖాతరు కూడా చేయలేదు.

9. 'జువాలజీ డిపార్టుమెంట్'లో శ్రీమతి రత్నమాలకు పోస్టు ఖాళీగా లేకున్నా ప్రొఫెసర్ స్థాయి కల్పించడం జరిగింది.

10. సైకాలజీ డిపార్టుమెంటులో శ్రీమతి ప్రేమకన్నా చాలా జూనియర్ అయిన డా. నారాయణరావుకు 'రీడర్' హోదా కల్పించి శ్రీమతి ప్రేమకు రీడర్‌షిప్‌ను ఇవ్వనిరాకరించారు.

11. భోపాల్‌లో 'ఎస్.ఎల్.ఎస్.ఎస్' ప్రైవేటు కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా ఉన్న శ్రీ కిషన్‌రావును ఎకడమిక్ ఆడిట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమించడం జరిగింది. యూనివర్సిటీ సీనియర్ అధ్యాపకులకు ఇవ్వవలసిన ఈ పోస్టును వి.సి.గారు అస్మదీయులకు అప్పజెప్పారు!

12. శ్రీ నవనీతరావు బంధువైన డా. భగవంతరావును టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్‌గా నియమించారు.

13. పైన్‌ఛాన్సలర్‌కు బంధువైన శ్రీ కె.రంగారావును 'ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్'గా నియమించడం జరిగింది. దాంతోపాటు టోర్నమెంట్లు నిర్వహించడానికిగాను ఈ డిపార్టుమెంటుకు వార్షికంగా 5 లక్షల రూపాయలు కేటాయించారు!

14. సికింద్రాబాదు పి.జి. కళాశాలలో నియమితులైన 'మెడికల్ ఆఫీసర్' అనేక సంవత్సరాలుగా విధి నిర్వహణకు బోడుకుకూడా నోచుకోకుండా నేతవాలు మాత్రం పొందుతున్నప్పటికీ అధికారులు కిమ్మనడంలేదు(?!)

గత కొద్దికాలం క్రితం జరిగిన నియామకాల్లోనూ వి.సి. బంధువులు, ఆశ్రితులు పెద్దసంఖ్యలో వర్సిటీ పదవుల్లో తొరబడినట్లు ఆరోపణలు వున్నాయి. వివరణ జరిపిస్తే తప్పు అవి బయటపడవు!

వడ్డించేవాడు.....

ఆశ్రితులపట్ల శ్రీ నవనీతరావుగారి మనసు నవనీతమనీ, అస్మదీయులను ఆయన ఎప్పుడూ అలక్ష్యం చేయరని దొడ్డమనసుతో దొడ్డిదారులు బార్లా తెరుస్తారని చెప్పుకుంటారు.

(మిగతా 8వ పేజీలో)

పారం-వర్జ్యం

ఆదివారం

శ్రీమన్మహామాన్య నం. భాద్రపద మాసం శు. పక్ష: రా. 9.34, స్థా: రా. 6.42, వర్జ్యం: రా. 12-57 మొదట 2-44 వరకు

ఒక్కక్షణం

సుభాష్ ఎన్‌కౌంటర్

సిరిసిల్ల, ఆగస్టు 25:

సిరిసిల్ల పట్టణం సమీపంలో జరిగిన పోలీస్ ఎన్‌కౌంటర్‌లో పరిగాగ్రూప్‌కి చెందిన నక్సలైట్ కట్కూరి రవి అలియాస్ సుభాష్ శుక్రవారం సాయంత్రం చొప్పదండి-కొలిమికుంట గ్రామంలో రవిని అరెస్టుచేసి [illegible] వరుల అచూకీకోసం సిరిసిల్ల తీసుకెళ్ళగా, టాయిలెట్‌కి వెళ్ళినప్పుడు తప్పించుకుపోవాలని ప్రయత్నించడంతో పోలీసులు చేసిన హెచ్చరికను శ్రీ సుభాష్ లెక్కచేయకుండా కాల్పులు జరుపుతుంటే పోలీసులు తిరిగి కాల్పులు జరిపారు. ఆ కాల్పులలో శ్రీ సుభాష్ మరణించాడని అయనకు పొడవు 1[illegible] [illegible]లో సంబంధం వుందని పోలీసువర్గాలు తెలిపాయి.

శుక్రవారం జంటనగరాల ముస్లిమ్‌లు అమెరికా అధ్యక్షుడు శ్రీ బుష్, బ్రిటిష్ ప్రధాని శ్రీ మార్గరేట్‌థాచర్ బొమ్మలను తగులబెట్టిన చిత్రం.

బందిపోట్ల స్వైరవిహారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, ఆగస్టు 25:- కృష్ణా జిల్లా కంకిపాడు ప్రాంతంలో బుధవారం రాత్రి బందిపోటుముఠాలు మరోసారి స్వైరవిహారం చేసాయి.

గన్నవరం, కంకిపాడు ప్రాంతాల్లో యిటీవల తరచుగా నేరాలు అధికంగా జరుగుతున్నాయి.

పోలీసు బందోబస్తు రాత్రివేళల్లో అధికంచేసినట్లు ఓవైపు అధికార్లు చెబుతున్నా, మరోనైపు ప్రజలంతా అప్రమత్తంగావుండి, అనుమానితులు తారసపడితే వెంటనే పోలీసులకి వివరాలు చెప్పాలింది "టముకు" వేస్తున్నా జరిగేవి జరుగుతున్నాయి. దీనితో ప్రజలు భయభ్రాంతులైపోతున్నారు.

వివరాలు పరిశీలనవాడలు సైతం బందిపోట్ల చెడద నుంచి తప్పించుకోలేక పోతున్నాయి.

దావాజీగూడెం, కంకిపాడు, పోరంకి, గన్నవరం మున్నగు ప్రాంతాల్లో ఈమధ్య దాడాలు ఎక్కడోఅక్కడ చిన్న పెద్ద దోపిడీలు జరుగుతున్నాయి.

బుధవారం రాత్రి 1.50 గంటలవేళ గొల్లగూడెంలో టి. చలమేశ్వరరావు ఇంటికివచ్చి తలుపులు బగలకొట్టి లోపల ప్రవేశించి, ఆతనిని, కుటుంబ సభ్యులను తీవ్రంగా గాయపరచారు. ఇంట్లో వీరువాలోవున్న చెవిపోగులు, కొంత నగదును దుండగులు తీసుకొనిపోయారు.

దావరి కృష్ణ అనే వ్యక్తి ఇంట్లోపడి, ప్రక్కన అద్దెకువుంటున్న నాగేశ్వరరావు అనే వ్యక్తిని కొట్టి, వాటి, ఇంకా కొన్ని వస్తువులు దోచుకొనిపోయారు.

అలాగే కంకిపాడు శివారులో టి. నాగమల్లేశ్వరరావు ఇంట్లోపడి వారిని కూడా గాయపరచి, అక్కడకూడా కొన్ని వస్తువులు దోచుకొన్నారు.

పోయిన ఆస్తి విలువతక్కువే అయినా, కంకిపాడు చుట్టుప్రక్కల మూడునేరాలు ఒకేరాత్రి జరగడం, నలుగురైదుగురు గాయపడటంతో జనం భీతావహులైనారు. అలికిడికి లేచిన జనం వెంటబడితే రాళ్ళు విసురుతూ తప్పించుకొని పారిపోయారు. రాళ్ళు దెబ్బలకుకూడా కొందరు గాయపడ్డారు.

విజయవాడ అర్బన్, కృష్ణాజిల్లా సహా నాలుగైదు కోస్తాజిల్లాల్లో దోపిడీలు, దొంగతనాలు, బస్సులు దోచుకోవడాలు అమధ్య బాగా పెరిగాయి.

దొంత విరామం అనంతరం యిప్పుడు మళ్ళీ విజృంభించారు.

విజయవాడ అర్బన్‌లో నిదానిలో వెయ్యికైగా ఆస్తికి సంబంధించిన నేరాలు జరుగుతున్నట్లు అంచనా.

గతంలో మామూలుగా అలవాటువడిన నేరస్తుల ముఠాలతోపాటు, ఉద్యోగం సద్యోగం దొరకని యువకులు వేరే వ్యాసకంలేక యివి గిట్టుబాటుగా వుండటంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు పోలీసువర్గాలు భావిస్తున్నాయి.

కొత్త కొత్తవారు రంగంలోనికి దిగడంతో పోలీసులకు నేరస్తులను పట్టుకొనడం కూడా అంత త్వరగా సాధ్యపడుతున్నట్లులేదు.

ఆస్తినేరాలకు సంబంధించి డివిజనల్ స్థాయి అధికారి ఎవరూలేరు, తగిన సిబ్బంది లేరు. ఇద్దరు క్రైమ్ ఇన్స్పెక్టర్లు, ఆయా స్టేషన్‌లో డిటెక్టివ్ సబ్‌ఇన్స్పెక్టర్లు, కొద్దిపాటి సిబ్బందిమాత్రం ఈ విభాగంక్రింద వుంటున్నారు. ఈ విభాగాన్ని పటిష్టపరచకపోతే నేరాలు అదుపుకావు.

అమ్మోనియా స్టేషన్‌వద్ద పోలీస్ మృతదేహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25:: ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీసు 4వ బెటాలియన్‌కు చెందిన మనోహర్ (30)అనే కానిస్టేబుల్ మృతదేహాన్ని బుధవారం రాత్రి సికింద్రాబాదు రైల్వే స్టేషన్ 'బి'కాబిన్ వద్ద పోలీసులు కనుగొన్నారు.

శ్రీ మనోహర్ కర్నూల్‌నగర్ నివాసి. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. సికింద్రాబాదు రైల్వే పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుని ఆత్మహత్య

రామచంద్రాపురం పోలీసుస్టేషన్ పరిధిలోగల శ్రీ నివాసనగరనివాసి శ్రీ కోటేశ్వరరావు (25) అనేవ్యక్తి నిద్రమాత్రలు తిని ఆత్మహత్యచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రిలో మార్చురీకి తరలించారు. రామచంద్రాపురం పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

బస్సుఢీకొని లూనావ్యక్తి మరణం

నగర శివారులోగల మిజాలాల్‌వద్ద లూనాపై వెళ్ళున్న శ్రీ మంగల్‌సింగ్ (40) అనేవ్యక్తిని గుర్తుతెలియని ఆర్టీసీ బస్సుఢీకొనడంతో మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. ఈ సంఘటన బుధవారం రాత్రి జరిగింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీఆసుపత్రి మార్చురీకి తరలించారు.

కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికులతో ఊడిగంచేయిస్తున్న మెటల్ ప్రింటర్స్ ఫ్యాక్టరీ

అలిఫ్స్,హైదరాబాద్, ఆగస్టు 25:

తమ న్యాయపరమైన కోర్కెలను తీర్చాలని నాలుగునెలల నుండి సమ్మె చేస్తున్న ఏసియన్ మెటల్‌ప్రింటర్స్ ఫ్యాక్టరీ కార్మికులపై కంపెనీ యాజమాన్యం సంఘ వ్యతిరేకశక్తులను, గూండాలను రెచ్చగొట్టి దౌర్జన్యం చేయిస్తున్నారని ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ ఎస్.గోపాల్‌రావు తీవ్రంగా ఆరోపించారు. రెండువందలమంది పనిచేసే ఏసియన్ మెటల్‌ప్రింటర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వ 8 శాఖలను ఖాతరుచేయకుండా నిర్రహి అదే [illegible] గోపాల్‌రావు ఆరోపించారు. అన్న కంపెనీ మాదిరిగా కార్మికులతో పనిమిదిగంటలు పని చేయించుకుంటూ అదనంగా పన్నెండు గంటలు పనిచేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. పని ఎక్కువ ప్రతిఫలం తక్కువ ముఖంగా కష్టజీవుల కష్టాలు వర్ణనాతీతం అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నగరానికి చెందినవారుకాకుండా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి బతుకుతెరువు కొరకై పొట్ట చేతపట్టుకొచ్చిన వారితో ఏసియన్ మెటల్ ప్రింటర్స్ ఫ్యాక్టరీ యాజమాన్యం వెట్టిచాకిరి చేయిస్తున్నదని తీవ్రంగా విమర్శించారు.

ప్రభుత్వం బియ్యం వ్యాపారికాదు, సబ్సిడీబియ్యం రద్దనడానికి

కర్నూలు, ఆగస్టు 25: రాష్ట్ర పౌరసరాల శాఖ మంత్రి శ్రీ ముహమ్మద్ జానీ ఇటీవల కర్నూలుజిల్లాలో పర్యటిస్తూ, సబ్సిడీబియ్యం రద్దుచేయాలని కోరడంపట్ల కర్నూలుజిల్లా 'దేశం' పార్టీ [illegible] శ్రీ రాజారత్నారావు దుయ్యబట్టారు. [illegible] కతగా వుండి ఇలాంటి ప్రకటన [illegible] చేయడం శోచనీయమని అన్నారు. [illegible]డీ బియ్యం రద్దువిషయంలో కాంగ్రెస్‌నాయకులు 'రండునోళ్ళాల వైఖరి అవలంభిస్తున్నారని ఎన్నికలకు ముందు [illegible] పథకం వుండుతారుని ఇప్పుడు ఖర్చు ఎక్కువ అవుతుంది అని రద్దుచేస్తారు నడం భావ్యంకాదని ఆయన విమర్శించారు. ఉద్యోగులకు తగ్గించేందుకు [illegible] కార్డుల పేరిట పేదల కార్డులు రద్దుచేయడం అమానుషమని పేద వర్గాల [illegible] సృష్టిలో వుంచుకోవాలిగాని, [illegible] ప్రజలతో వ్యాపార [illegible] అలవాటుపడకూడదని ఆయన వ్యాఖ్యానించారు. (కం)

ప్రకటన

ఆంధ్రపత్రిక ప్రచురణలు వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు యీ దిగువ కేంద్రములలో న్యూస్‌వెండర్లు కావలెను.

కర్నూలు జిల్లా

ఆళ్ళగడ్డ, ఆలూరు, ఆత్మకూరు, నందికొట్కూరు, కోస్గి, వెలుగోడు, కొడుమూరు.

సర్క్యులేషన్ ప్రమోషన్ మేనేజర్,
ఆంధ్రపత్రిక.

"స్కోర్" ఎన్నికలకు రంగం సిద్ధం

జోగిపేట, ఆగస్టు 25:(నవవార్త) పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల తరువాత రాష్ట్రంలోనే ప్రథమంగా జరుగుతున్న జోగిపేటలోగల సంఘమిత్ర గ్రామీణ విద్యుదీకరణ సంస్థకు నామినేషన్లు, ఉప సంహరణల ఘట్టం ఈనెల 17వ తేదీన ముగియడంతో రంగంలోవున్న అభ్యర్థులు ఈనెల 30 వ తేదీన జరుగనున్న ఎన్నికలకు అన్నివిధాలా సిద్ధం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున శ్రీ డి.జోగినాథ్, తెలుగుదేశం పార్టీ తరపున శ్రీ వర్సింహారెడ్డి, భారతీయ జనతాపార్టీ తరపున శ్రీ డి.వీరభద్రరావులు 'స్కోర్' చైర్మన్ కొరకు పోటీలో వున్నప్పటికీ కాంగ్రెస్-'దేశం' పార్టీల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుంది. సంజయ్ గ్రామీణ విద్యుదీకరణ సంస్థ దీర్ఘకాల 8 సంవత్సరాలు గడిచిన అనంతరం మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరుగుతున్నందున ఈ ఎన్నికలు కాంగ్రెస్(ఐ) పార్టీకి, తెలుగుదేశం పార్టీకి ప్రతిష్ఠాకరంగా ఉంటుంది. ఈ ఎన్నికలలో 'స్కోర్' పదవిని దక్కించుకోవడానికి అందోలు శాసనసభ్యులు శ్రీ సి.ఆర్.దామోదర్, మెదక్ శాసనసభ్యులు శ్రీ నారాయణరెడ్డి అధ్వర్యంలో జోగిపేట (శోర టెక్స్‌టైల్)లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అల్లాదుర్గం, రేగోడ్ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు శ్రీయుతులు ఇ.అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రాజేశ్వర్ తోషి, అందోలు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, జోగిపేట సర్పంచ్ శ్రీ పి.శివచందర్, డి.సి.సి. మాజీ అధ్యక్షులు శ్రీ డి.నాలయ్య, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు, కొందరు సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరైనారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఎ. శ్రీ దామోదర్ ప్రసంగిస్తూ పార్టీ తరపున నిలబెట్టిన అభ్యర్థికోసం రాత్రనక, పగలనక కృషిచేయాలని పార్టీ కార్యకర్తలకు ఉద్బోధించారు. అవినీతి, లంచగొండితనానికి పాల్పడి నేడు రంగంలోవున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి లీలలు ప్రజలకు తెలియజెప్పాలని శ్రీ దామోదర్ కార్యకర్తలను కోరారు. అభ్యర్థి శ్రీ డి.జోగినాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మెదక్ శాసనసభ్యుడు శ్రీ నారాయణరెడ్డి మాట్లాడుతూ, గతంలో (రైతులకు) వినియోగదారులకు విద్యుత్ ఎలా సరఫరా చేశారో, ఎలా డబ్బు వసూలుచేశారో ప్రజలకు గుర్తుచేసి ఓట్లు వేయించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

క్రైస్తవులను ఎస్.సి. జాబితాలో చేర్చాలి

ఆలేరు, ఆగస్టు 25:

దేశంలోనున్న క్రైస్తవులను ఎస్.సి. జాబితాలో చేర్చాలని ఆలేరు మండలంలోని క్రైస్తవులు పట్టణంలో ఊరేగింపు జరిపారు. ఈ ఊరేగింపులో సుమారు 200 మంది పాల్గొన్నారు. క్రైస్తవులు నివాదాలిస్తూ స్థానిక ఎం.ఆర్.ఓ. కార్యాలయానికి వెళ్ళి ఎం.ఆర్.ఓ. కు మెమోరాండం సమర్పించారు.

మెదక్ జిల్లాతెలుగుయువతకమిటీ

సంగారెడ్డి, ఆగస్టు 25:(నవవార్త) తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ దగ్గుపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర తెలుగు యువత అడ్‌హాక్ కమిటీ సమావేశంలో క్రిందివిధంగా మెదక్‌జిల్లా తెలుగు యువత అడ్‌హాక్‌కమిటీ నియామకం చేశారు.

కన్వీనర్‌గా శ్రీ విజయపాల్‌రెడ్డి (నారాయణ్‌ఖేడ్) ప్రచారకార్యదర్శిగా శ్రీ బాలముల్లు (సిద్దిపేట) నియమితులైనారు. శ్రీయుతులు సత్యవర్ (జోగిపేట), ఎం.రవికుమార్ (మెదక్) తాహార్‌అలీ (మెదక్) విష్ణువర్ధన్‌రెడ్డి (నర్సాపూర్) ఎస్.యాదగిరి (రామాయంపేట) ఆర్.శంకర్‌గౌడ్ (సంగారెడ్డి) గోపాల్‌రావు, గజ్వేల్) శ్రీనివాసరెడ్డి (సిద్దిపేట) అంజయ్య (అడ్వొకేట్-రాయికోడ్‌మండల్.)

బ్యాంక్ డిపాజిట్ సేకరణదారుల ప్రదర్శన

ఆదోని, ఆగస్టు 25:

అఖిల భారతబ్యాంకు డిపాజిట్ సేకరణదారుల పిలుపుమేరకు కర్నూలుజిల్లా బ్యాంక్ డిపాజిట్ల సేకరణదారులు సిండికేట్ బ్యాంక్ కార్యాలయం ముందు పెద్ద ప్రదర్శన జరిపారు. డిపాజిట్ కలెక్షన్లపై బ్యాంకుల యాజమాన్యం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. డిపాజిట్లు సేకరణదారులు దేశంలో 50వేల మంది వున్నారనీ, వారు దాదాపు 800 కోట్ల రూపాయలు సేకరించారనీ వారు తెలిపారు. భారత బ్యాంకు డిపాజిట్ కలెక్షనర్ల ఫెడరేషన్ అఖిల భారత బ్యాంకు ఉద్యోగులసంఘం వీరి సమస్యల పరిష్కారానికి 'పూర్తిగా కృషిచేస్తూ వుందని రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు శ్రీ మురళి సుబ్రహ్మణ్యం తెలిపారు.

జగిత్యాలలో కిరోసిన్ కొరత అక్రమ నిల్వలు

జగిత్యాల, ఆగస్టు 25:

జగిత్యాల, పరిసర ప్రాంతాలలో కొద్ది మాసాలుగా విపరీతమైన కిరోసిన్ కొరత కారణంగా వ్యాపారులు ఉన్న రేటుకు మరుగు రెట్ల అధికంతో అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని, వినియోగదారులు ఆరోపించారు. లైసెన్సు కలిగిన డీలర్లు సైతం వినియోగదారులకు ఇబ్బందులు పాలు చేస్తున్నారని, కిరోసిన్ పథకంలో నిర్ణీత వేళలు పాటించడంలేదని పలువురు ఆరోపించారు. లైసెన్సు కలిగిన డీలర్లు కిరోసిన్ అక్రమంగా నిల్వ వుంచి అధికారిక్కులకు అమ్ముకుంటున్నా అధికారులు వారిపై ఎలాంటి చర్య తీసుకోవడంలేదు. జగిత్యాలకు ఇచ్చే 165 కె.ఎల్.కిరోసిన్ కోటా విమాత్రం చాలడంలేదని వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ నిల్వలను అరికట్టి గ్రామ ప్రాంతాలలో కిరోసిన్ సజావుగా అందేలాచూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బాల్వాడీ టీచర్ల సమస్యలుపట్టని ప్రభుత్వం

అలిఫ్స్,(హైదరాబాద్), ఆగస్టు 25: బాల్వాడీ టీచర్లుగా పనిచేస్తున్నవారి పరిస్థితి వెట్టిచాకిరీ కన్నా హీనంగా తయారయిందని, చాలీచాలని జీతంతో, అది సక్రమంగా అందక అవస్థపడుతూ తమ విధులను నిర్వహిస్తున్నారని జంటనగరాల బాల్వాడీ టీచర్లు ఆందోళన వ్యక్తంచేశారు. జంటనగరాలలో 250 మంది వరకూ బాల్వాడీ టీచర్లు పనిచేస్తున్నారు. వీరికి జీతం 250 రూపాయలుగా నిర్ణయించి చాలీచాలని బతుకు స్థితిని ఇచ్చారని వారు వాపోయారు. వీరి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, కనీసజీతం నిర్ణయించాలని, తమ సమస్యలు పట్టించుకోకుంటే పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

రఘునాథపురంకు ఆలేరుబస్సువేయండి

ఆలేరు, ఆగస్టు 25:

యాదగిరిగుట్ట నుండి రఘునాథపురం మీదుగా ఆలేరుకు సాయంత్రం ఒక్క బస్సు కూడా లేకపోవడంతో ఆలేరు వెళ్ళవలసిన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో గుట్ట డిపో నుండి 4-30 బయలుదేరి 5-30 కి ఆలేరు చేరుకునేట్టు బస్సునడిపేదని, ఎందుచేతనో ఆర్.టి.సి. అధికారులు దాన్ని రద్దు చేశారని చల్లూరు, రఘునాథపురం, ఆలేరు ప్రజలు అంటున్నారు. సాయంత్రం ఆలేరుకు వెళ్ళేందుకు వీలుగా యాదగిరిగుట్ట డిపో అధికారులు వెంటనే బస్సును ప్రవేశపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గణేశ్ ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర క్రీడలశాఖ మంత్రి శ్రీ ఎ.హనుమంతరావు బేగంబజారులోని 'మెహందీ' గణపతి విగ్రహానికి పూజలు జరుపుతున్నప్పటి చిత్రం.

26నదళితమోర్చాసమావేశానికి భారీఏర్పాట్లు

నాగర్‌కర్నూల్,ఆగస్టు25:(నవవార్త) భారతీయ జనతాపార్టీ అనుబంధ సంస్థ జాతీయ దళితమోర్చా జాతీయ కార్యవర్గ సమావేశం ఈ నెల 26న హైదరాబాద్‌లోని రాజధాని హోటల్‌లో జరుగుతుందని కాచిగూడా కార్పొరేటర్ శ్రీ కె.లక్ష్మణ్ పత్రికావిలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అఖిలభారత దళిత మోర్చా అధ్యక్షులు శ్రీ బంగారులక్ష్మణ్ అధ్యక్షత వహిస్తారు. ముఖ్యఅతిథిగా భారతీయ జనతాపార్టీ వాయకుడు రాజ్యసభసభ్యుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పాయ్, దళితమోర్చా అఖిలభారత కార్యదర్శి పార్లమెంటు సభ్యులు శ్రీ కాకా దాస్, భారతీయ జనతాపార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి శ్రీ బుశభారానూ రేలు పాల్గొంటారని ఆయన చెప్పారు.

వీరితోపాటు 14 మంది పార్లమెంటు సభ్యులు, ఏడుగురు రాష్ట్ర మంత్రులు, 56 మంది ఎ.ఐ.సి. దళిత మోర్చా శాసనసభ్యులు అన్ని రాష్ట్రాలకు చెందిన ఆఫీసు బేరర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈసమావేశంలో ముఖ్యంగా హరిజనులపై జరుగుతున్న దాడులు అంటరానితనం, మొదలగు అంశాలపై చర్చించి భవిష్యత్తు కార్యక్రమాన్ని రూపొందించనున్నట్లు శ్రీ లక్ష్మణ్ తెలిపారు.

బోడుప్పల్‌లోఅభివృద్ధిపనులకువ్యయం

ఉప్పల్, ఆగస్టు 25: బోడుప్పల్ గ్రామ సర్పంచ్ శ్రీ టి. సాలయ్యయాదవ్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలోని ఆదాయ అంచనాలపై చర్చలు వాటిని 1990-91 మార్చి నెల వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ఉపయోగించడానికి తీర్మానించారని ఆయన తెలియజేశారు.

ప్రారంభశిల్ప 1 లక్ష 90 వేలు 378 రూపాయలున్నాయని, ఇంటిపన్నుల వసూలు చేయడానికి 1 లక్ష 20 వేలని,నీటి పన్నులు 34 వేల ఒక వంద లైసెన్సుపన్నులు 10 వేలు జర్మాదాల రూపేణా రెండువందలు, రాదారీపన్నులు రెండువందలు, [illegible] రు. 6 వేలు వివిధవస్తువులు, కంట్రీబ్యూషన్లు రు. 35 వేలు, టెలర్ మెంటు చార్జీలు రు. 60 వేలు గృహనిర్మాణములు రు. 50 వేలు రెండువందలు, స్టాంపుడ్యూటీపై వచ్చేది రు. 2 లక్షల 50 వేలు ఈ లెఖలు బోడుప్పల్ గ్రామపాలక సభ్యులకు వివరించానని శ్రీ సాలయ్యయాదవ్ చెప్పారు.

సమావేశంలో 7 లక్షల 57 వేల 64 రూపాయలను గ్రామ అభివృద్ధికి ఉపయోగించాలని సమావేశం ఏకగ్రీవంగా ఆమోదం తెల్పిందని వాటిని వివిధ కార్యక్రమాలకు ఉపయోగించడానికి స్థానికి రు. 10 వేలు ఖర్చుచేస్తున్నామని తెలిపారు.

కార్యాలయం మరమ్మత్తులకు రు. 5 వేలు, గ్రామంలోని విద్యుత్ స్తంభాలకు వీధిదీపాలకు అమర్చటానికి ఇతరములకు రు. 69 వేలు, రోడ్ల నిర్మాణానికు రు. 1 లక్ష 50 వేలు, నీటి సరఫరా నిర్మాణకు రు.1 లక్ష 50 వేలు, మురికికాల్వల నిర్మాణాలకు రు. 1 లక్ష 20 వేలు, క్లీనింగ్‌పౌడర్, మస్కుట్ ఆయిల్‌కు 10 వేలు, వివిధ బస్తీలలోని పాడాన్‌బండలు సరుదులకు రు. 76 వేలు, జాతీయ ఉత్సవాలు నిర్వహించుటకు 5 వేలు, రామాటి ఉద్యోగస్తులకు డ్రెస్సులు, ఇతరములకు 5 వేలు, మరుగుదొడ్ల నిర్మాణకు 84 వేలు, టి.ఎ.లు సైకిల్ రిపేర్లకు రెండువేలు, స్టాఫ్‌కీ రాలు, స్కావెంజర్లు, సెంట్రింగ్, పారిశుధ్యం, ఉద్యోగులకు రు. 70 వేలు 500 ఇతర ఖర్చులకు సుమారు పెయ్యి రుపాయలని బోడుప్పల్ గ్రామ సర్పంచ్ శ్రీ సాలయ్య తెలియజేశారు. ఉపసర్పంచ్‌గా శ్రీ వై. లాలరాజ్‌గౌడ్, వార్డు మెంబర్లుగా శ్రీ ఐ. బాల్‌నర్సింహ, శ్రీ పి. చంద్రయ్య, శ్రీమతి యం. మైసమ్మ, శ్రీ పి. వీరారెడ్డి, శ్రీ ఆర్. విద్యాసాగర్, శ్రీమతి పి. ముత్తమ్మ, శ్రీ ఆర్. రాములు, శ్రీ ఐ. లక్ష్మారెడ్డి, శ్రీ పి. శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారని ఆయన చెప్పారు.

ప్రభుత్వం బోడుప్పల్ గ్రామానికి ఎక్కువ నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ గ్రామం ఉప్పల్ మున్సిపాలిటీకి, [illegible] మున్సిపాలిటీకి దగ్గరలోవుండడం, [illegible] గా బోడుప్పల్ గ్రామాన్ని అభివృద్ధి చేయలేకపోతున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి ఈ గ్రామాన్ని సందర్శించాలని శ్రీ సాలయ్యయాదవ్ కోరారు.

"అందరికీ విద్య ఉపాధి" కోసం ఐక్యంగా ఉద్యమించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25: ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న మండల్ కమీషన్ వ్యతిరేకోద్యమం, వాస్తవంలో పూర్తిగా రిజర్వేషన్లకు వ్యతిరేకమని పి.డి.ఎస్.యు. (విజృంభణ) రాష్ట్ర కమిటీ ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నది.

బి.జె.పి.,సి.పి.యం. పార్టీలు ఆర్థికప్రాతిపదికపై రిజర్వేషన్లు కావాలని కోరడంవల్ల, ప్రస్తుతం కొనసాగుతున్న ఆందోళనకు పరోక్షంగా ఉతమిస్తున్నాయాని పి.డి.యస్.యు. నగర ఉపాధ్యక్షుడు శ్రీ నర్సారెడ్డి విమర్శించారు.

దేశంలోని కాయకష్టంజేసే శ్రమజీవుల్లు, ఒకవైపు ఆర్థికదోపిడికి, రెండోవైపు సాంఘిక అణచివేతకు గురవుతున్నారని, అందువల్ల ఈ సాంఘిక అణచివేత ప్రాతిపదికగా ఉన్న రిజర్వేషన్లు కొనసాగించాలని శ్రీ నర్సారెడ్డి అభిప్రాయపడ్డారు.

నిమ్నకులాల ప్రజల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసే రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమాన్ని విడనాడాలని విద్యార్థులకు యువకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పాలకవర్గం చేస్తున్న కుట్రలకు, కల్పిస్తున్న భ్రమలకు లోనుకాకుండా ఐక్యంగా అందరికీ విద్య ఉపాధి సాధనకు దీర్ఘకాలపోరాటానికి సిద్ధం కావాలని ఆయన విద్యార్థులను కోరారు.

6నెలల్లో 694 వరకట్న మరణాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 25: : ఈ ఏడాది మొదటి ఆరునెలల కాలంలో దేశంలో 694 వరకట్నం మరణాలు జరిగినట్లు హోంశాఖ మంత్రి శ్రీ ముఫ్తీ మహమ్మద్ సయీద్ రాజ్యసభలో తెలిపారు.

1987లో 1912, 1988లో 2209, 1989లో 4006 వరకట్నం మరణాలు సంభవించినట్లు [illegible] లక్షితపూర్వక సమాచారంలో [illegible]

కాశ్మీరు స్వేచ్ఛాపోరాటానికి విద్యార్థులమద్దతు

హైదరాబాద్, ఆగస్టు 25: కాశ్మీరు ప్రజలు స్వేచ్ఛా స్వాతంత్రాలకోసం పోరాటం చేస్తుంటే భారత ప్రభుత్వం సైనికబలగాలతో అణచివేయాలని చూస్తుందని ఇటీవల కాశ్మీర్‌పై జరిగిన ఒక సదస్సులో పలువురువక్తలు అభిప్రాయపడ్డారు.

మంగళవారం బోలక్‌పూర్ బాలికల వసతిగృహంలో పి.డి.ఎస్.యు. (విజృంభణ) ఆధ్వర్యంలో జరిగిన సెమినార్‌కు కుమారి రమాదేవి అధ్యక్షత వహించగా, సుమీత, పుష్పా ప్రసంగించారు.

కాశ్మీర్ ప్రజలు పాకిస్తాన్‌లోగాని, భారత్‌లోగాని భాగస్వాములు కారనీ స్వేచ్ఛకోసం వారు చేస్తున్న పోరాటానికి పిడిఎస్‌యు మద్దతు తెలియజేస్తుందని వారు తెలియజేశారు.

విద్యుద్ఘాతానికి యువకునిమృతి

ఆలేరు, ఆగస్టు 25: నల్లగొండజిల్లా రాజాపేట మండలం జనంతాపూరానికి చెందిన సురభియాదగిరి అనే యువకుడు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడని రాజాపేట ఎస్.ఐ. శ్రీ పాపామియా తెలిపారు. వ్యవసాయబావిలోని పూడికతీసే ప్రయత్నంలో ఆబావిలో పైపును యాదగిరి పట్టుకొని ఉండగా అతని తల్లి తెలియక స్విచ్ వేయడంతో పైపు ద్వారా విద్యుత్ ప్రసారమై వెంటనే అతడు నీళ్ళలోపడిపోయాడని కొన ఊపిరిలో ఉన్న అతడిని బయటికి తెచ్చిన కొద్దిసేపటికి మృతి చెందాడని ఆయన తెలిపారు.

హాస్పటల్‌లో వ్యభిచారం

(ఆంధ్రపత్రికప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: నల్లకుంట ప్రాంతంలోగల ఒక ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం రాత్రి ఐదుగురు వ్యక్తులు వ్యభిచారం చేస్తున్నందుకు పోలీసులు అరెస్టుచేశారు.

పోలీసులు, ఆసుపత్రివర్గాల కథనంప్రకారం నిందితులు ఆటోలో ఒక మహిళతో పాటు వచ్చి ఆసుపత్రిప్రాంగణంలో వ్యభిచారం చేశారు. ఆటోడ్రైవరుకు కిరాయి ఇవ్వకుండా అతనిపై నిందితులు దౌర్జన్యంచేయడంతో జరిగిన సంఘటన గురించి ఆటోడ్రైవర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

నల్లకుంట పోలీసులు కేసునమోదుచేసి నిందితులను అరెస్టుచేసినట్టు తెలిపారు.

దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో దారుణానికి పాల్పడినవారిని శిక్షించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25: ఇటీవల దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో ముగ్గురు యువతుల దారుణమానభంగం దేశంలోని మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు సరాకాష్టయని పి.డి.ఎస్.యు. (విజృంభణ) జంటనగరాలశాఖ విమర్శించింది.

పి.డి.ఎస్.యు.కు చెందిన పుష్పా, సునీత, వాణి సంయుక్తంగా ఒక ప్రకటన విడుదలచేస్తూ అత్యాచారం జరిగినా, నేరం తనదికాకపోయినా 'చెడి' పోయిన అడది అని నిందిస్తారనే భయంతో, అయువతులు తమకు జరిగిన అన్యాయాన్ని బయటపెట్టలేకపోయారని. ఇది పూర్తిగా భూస్వామ్య సంస్కృతి ప్రతిఫలమని వారు పేర్కొన్నారు.

సెక్స్‌పాఠ్యాంశం, బ్లూఫిలింలు, అశ్లీల పోస్టర్లు ఇలువంటి ఉన్మాదాన్ని రెచ్చగొడుతున్నాయని, వెంటనే అలువంటి వాటిని నిషేధించాలని వారు డిమాండ్ చేశారు.

స్త్రీలు, ముఖ్యంగా యువతులు తమకు జరిగిన అన్యాయాన్ని ప్రతిఘటించడానికి అవిశ్రాంతపోరాటం, అక్రమంగా అధిగమించి పోరాటానికి సిద్ధమయినప్పుడే ఇలువంటి దుర్మార్గాలను కొంతమేరకైనా అడ్డుకోగలుగుతామని వారు తెలిపారు.

దాదర్ ఎక్స్‌ప్రెస్‌లో నేరం యువతుల పై అత్యాచారం జరిపిన రోగులను వెంటనే పట్టుకొని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.

అనంతపురం పట్టణంలో యువజన కాంగ్రెస్ నాయకులు శ్ర

విశ్వదర్శనం

సూర్యుడిపై పరిశోధనలకు తొలి వ్యోమనౌక...'యులిసెస్'

వాషింగ్టన్, ఆగస్టు 25: ఇంతకాలం వివిధగ్రహాలు, నక్షత్రాల మీద పరిశోధనలు జరిగాయి. ఇక ఇప్పుడు సూర్యుడిపంతు వచ్చింది!

అమెరికా, యూరప్‌ల ఉమ్మడి వ్యోమనౌక 'యులిసెస్' వచ్చే అక్టోబరులో సూర్యుడి రహస్యాలను కనుగొనేందుకు అయిదేళ్ల కార్యక్రమంమీద బయల్దేరబోతోంది.

గ్రీకు పౌరాణిక నాయకుడైన 'యులిసెస్' పేరుగల ఈ వ్యోమనౌక ఇంతవరకు మనకు అసలేమాత్రం తెలియని ఒక 'అజ్ఞాత ప్రపంచానికి'... సూర్యుడి ధృవాలమీదికి తొలిసారిగా వెళ్తోంది.

అమెరికా, యూరప్‌కి చెందిన 40 శాస్త్రవిజ్ఞానసంస్థలు, 120 మంది ఎరి శోధకులు ఈ 'యులిసెస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వ్యోమనౌకకు సంబంధించిన ప్రయోగపూర్వ పరీక్షలన్నీ సాఫీగా జరిగిపోయినట్టు ఈ పరిశోధకులు తెలిపారు.

సౌరవాయువులు, సూర్యుడినిర్మాణం, 'హీలియోస్ఫియర్' అయస్కాంతక్షేత్రం, అంతర్‌గ్రహ అయస్కాంతక్షేత్రం, 'సోలార్ విండ్ ప్లాస్మా', 'సోలార్ గెలాక్టిక్' కాస్మిక్ కిరణాలు, కాస్మిక్ ధూళి మొదలైనవాటిని గురించి తెలుసుకోవడానికి 'యులిసెస్' కార్యక్రమంలో ప్రయోగాలు నిర్వహిస్తారు.

"భూమికి అతి సమీప నక్షత్రమైన సూర్యుడు భూమి వాతావరణాన్ని అదుపు చేస్తున్నందున...భూమి వాతావరణంపట్ల అవగాహన విస్తరించుకునేందుకు సూర్యుడి గురించి అవగాహన పెంచుకోవడం అవసరం" అని యూరప్ అంతరిక్ష పరిశోధనల సంస్థకు చెందిన 'యులిసెస్' ప్రాజెక్టు మేనేజర్ డెరెక్ ఈటన్ పేర్కొన్నారు.

కాగా, సౌర జ్వాలల వల్ల భూమిపైన కమ్యూనికేషన్లకు తీవ్రంగా అంతరాయం కలుగవచ్చునని అమెరికా తరఫున 'యులిసెస్' ప్రాజెక్టు మేనేజరుగా వ్యవహరిస్తున్న విల్లిస్‌మీక్స్ చెప్పారు.

1989 మార్చిలో పెద్ద పెద్ద సౌరజ్వాలలవల్ల భూమిపైన 'షార్ట్‌వేవ్' ప్రసారాలు 24 గంటలపాటు దెబ్బతినడంతో పాటు 'మారిటైమ్ శాటిలైట్ కమ్యూనికేషన్' వ్యవస్థలకు కూడా అంతరాయం కలిగిందని, కనుక సౌరజ్వాలల గురించి మరింతగా తెలుసుకోవడంవల్ల భూమిపైన కమ్యూనికేషన్ వ్యవస్థలు వాటి ప్రభావాలకు గురికాకుండా జాగ్రత్తపడవచ్చునని మీక్స్ వివరించారు.

ఇలావుండగా 'యులిసెస్' వ్యోమనౌక తొలిసారిగా సూర్యుడిని...ధృవాలతో సహా అన్ని రేఖాంశాలనుంచి చూడగోతున్నదని అమెరికా అంతరిక్ష పరిశోధనల సంస్థ 'నాసా' పేర్కొన్నది.

'యులిసెస్' ప్రయాణం సుదీర్ఘమైనదే కాక క్లిష్టమైనది కూడా అని ఈటన్ అన్నారు. ఈ వ్యోమనౌకను 'ఎక్లిప్టిక్' భూకక్ష్య నుంచి బయటకు పంపడానికి, తిరిగి దానిని సూర్యుడి చుట్టూ సౌరధృవాల మీదుగా పరిభ్రమింపజేయడానికి ఈ నౌకకు అపారమైన 'శక్తి', అద్భుతమైన వేగం అవసరమని ఈటన్ చెప్పారు. దీనికోసం 'యులిసెస్' తొలుత సౌరకుటుంబంలో కెల్లా అతిపెద్ద గ్రహమైన 'జూపిటర్'కి వెళ్లి ఆ గ్రహానికిగల మహాత్తర గురుత్వాకర్షణని వినియోగించుకుని.... అక్కడి నుంచి అద్భుతవేగాన్ని పొంది సూర్యుడి దక్షిణధృవానికి దూసుకుపోతుంది.

మొదట... జూపిటర్‌ని చేరుకునే టప్పుడు నౌకనుకు 126 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే 'యులిసెస్'... అంతరిక్షంలో అతివేగంగా ప్రయాణించే తొలి మానవ నిర్మిత వస్తువవుతుందని 'నాసా' వెల్లడించింది. 'యులిసెస్' జూపిటర్‌ని చేరుకోవడానికి 16నెలల పడుతుందని, ఆ తర్వాత రెండు వర్ష సంవత్సరాలకు అది సూర్యుడి దక్షిణధృవంమీదుగా చేరుతుందని, ఆ పిమ్మట ఒక సంవత్సరానికి 'యులిసెస్' సూర్యుడి ఉత్తరధృవ ప్రాంతాలకు చేరుకుంటుందని కూడా 'నాసా' వివరించింది.

'యులిసెస్'లోని రేడియో ఐసోటోప్ థర్మో ఎలక్ట్రిక్ జనరేటర్...ఆ వ్యోమనౌకలోని శాస్త్రవిజ్ఞాన పరిశోధకవ్యవస్థలు పనిచేయడానికి అవసరమైన 'శక్తి'ని సమకూర్చుతుంది.

గల్ఫ్‌లోప్రవేశిస్తున్న ఫ్రెంచికాల్బలం

పారిస్, ఆగస్టు 25 : సింధుశాఖ ప్రాంతానికి ఫ్రెంచి పదాతి దళాలను తరలించినట్లు ఫ్రాన్సు అధ్యక్షుడు ఫ్రాంకోయి మితరాండ్ ప్రకటించారు.

ఇరాక్‌పై ఐ.రా.సమితి విధించిన

వేడుకల్లో పొగత్రాగరాదు

సింగపూర్, ఆగస్టు 25: సింగపూర్‌లో ధూమపాన నిషేధ చట్టప్రకారం వేడుకలలో, పెళ్లిళ్లలో, పార్టీలలో సిగరెట్లు పంపిణీ చేయడం నేరంగా పరిగణిస్తారు.

వేడుకలలో ఉచితంగా సిగరెట్లు పంచుతూ, సిగరెట్ల అమ్మకాలకు దోహదపడవద్దని, సింగపూర్ ఆరోగ్య మంత్రి ప్రజలకు సూచించారు. ఈ నిషేధ చట్టాన్ని అతిక్రమించేవారికి 10 వేల సింగపూర్ డాలర్ల జరిమానా ఆరునెలలు జైలు విధిస్తారు. సింగపూర్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ఇప్పటికే టీ.వి. రేడియోలలో సిగరెట్ల ప్రకటనలను రద్దు చేసింది.

వాణిజ్య ఆంక్షల అమలును, సైనిక బలాన్ని వుపయోగించాలనే మాటను ఇప్పుడు తమ ప్రభుత్వం బలపరుస్తున్నదని ఆయన చెప్పారు.

"అమలుకు అధికార అనుమతి లేని ఆంక్షలు విష్ప్రయోజనం" అని ఫ్రాన్సు అధ్యక్షుడు, మంత్రివర్గ అత్యవసర సమావేశానంతరం చెప్పారు.

సింధుశాఖ ప్రాంతాలలో ఫ్రెంచి నౌకాదళాలు ఇరాక్‌పై ఆంక్షలు అమలు అయేటట్లుగా చేయగల "ఒత్తిడి చర్యలు" ఎట్లా వుండగలవో సూచిస్తూ, అనుమానం వున్న నౌకలోకి ఎక్కే అవసరం అయితే దాన్ని నిలువరించడం జరుగుతుందనీ, దానికి హైకమాండ్ ఒప్పుదల అవసరం అనీ, అయితే, "ఏదైనా ఒక నౌకపై కాల్పులు జరుపవలసిన సందర్భంలో" అధ్యక్షుని ఆమోదం అవసరం అనీ, ఆయన వివరించారు.

ఇదిగాక, ఐక్య అరబ్ ఎమిరేట్స్‌కు, ఫ్రాన్స్ ఒక రహస్య సమాచార సేకరణ దళాన్ని పంపుతుందనీ ఇది ఆగస్టు 2న కువాయిత్‌పై ఇరాక్ దురాక్రమణ తర్వాత, ఆ ప్రాంతంలో నియుక్తం అయే మొదటి ఫ్రెంచి పదాతి సైనిక దళం అవుతుందనీ, సాంకేతిక సలహాదారులకోసం సౌదీ అరేబియా అభ్యర్థనమీ కూడా పాటించి, నెరవేర్చడం జరుగగలదనీ, శ్రీ మితరాండ్ చెప్పారు.

లోగడ ఫ్రాన్సు, సింధుశాఖలో తన సైనిక ఉనికిని ఒక విమాన వాహక నౌకకు, దానికి మద్దతునిచ్చే పలు నౌకలకు పరిమితం చేసింది.

ఇరాక్ కువాయిట్‌లో, బలవంతంగా ఉంచబడిన ఫ్రెంచి జాతీయుల సమస్య గురించి ఓరిమి వహించాలని ఆయన విజ్ఞప్తి చేస్తూ వీరికి ఎట్టి ప్రమాదం వాటిల్లబోదనే ఆశాభావం వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వం చేయగల సహాయం అంతా, వారికి అందజేయగలదనీ అయితే, అక్కడ బలవంతంగా నిర్బంధించబడినవున్న వారికి విముక్తి కల్గించే వ్యవహారం చాలా కష్టం అయిన పని అనీ, శ్రీ మితరాండ్ విశదీకరించారు.

థాచర్ సూచన

సింధుశాఖ ప్రాంతంలో పాశ్చాత్య రాజ్యాలు తీసుకుంటున్న చర్యకు, వారికి ఇంకా సమితి అధికార అనుమతి తప్ప మరేదీ అవసరం అయిందేమీ కాదని, మంగళవారం లండన్‌లో, బ్రిటీష్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ థాచర్ పేర్కొన్నారు.

కువాయిట్‌లోకి, ఇరాకీ సేనలు తరలిన దరిమిలా సింధుశాఖవారి స్థితిపై చేసిన తమ తొలిబహిరంగ ప్రకటనలో శ్రీమతి థాచర్, భద్రతామండలి తీర్మానం ద్వారా లభించవలసిన అదనపు అధికార అనుమతి మాత్రం తమ పొందాలని బ్రిటన్ అభిలషిస్తున్నట్లు చెప్పారు.

వాణిజ్యవీధి

నిజాంషుగర్ రెట్టింపుఉత్పత్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, ఆగస్టు 25: గతమూడు సంవత్సరాలనుండి నిజాం చక్కరకర్మాగారంలో రెట్టింపు ఉత్పత్తులు జరిగినట్లు ఎన్.ఎస్.ఎఫ్ వైస్‌చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డా. శ్రీ ఎస్. చక్రవర్తి తెలిపారు. నేడిక్కడ ఏర్పాటుచేసిన ఒక పత్రికాప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

గత 50 సంవత్సరాల్లోనూ ఎన్నడూ లేనిదంగా 1989-90 సంవత్సరంలో ఎన్.ఎస్.ఎఫ్. ఉత్పత్తిరంగంలో రికార్డు నమోదయిందని ఈ ఒక్క సంవత్సరం లోనే గత పదేళ్ళలో మొదటిసారి కంపెనీ లాభాలు ఆర్జించిందని శ్రీ చక్రవర్తి వెల్లడించారు. రికవరీ శాతంలోనూ మంచి పెరుగుదల నమోదయిందని, 1987-88లో 9.26 నుండి 1988-89 శాతానికి పెరుగుదల సంభవించింది. అదే విధంగా 1988-89 సంవత్సరంలో ఈ పెరుగుదల శాతం 9.80కి పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఉపయోగాలు సామర్థ్యం కూడా 1989-90 సంవత్సరానికి వచ్చినప్పటికి శాతం నుండి 90శాతానికి పెరిగిందని శ్రీ చక్రవర్తి తెలిపారు. ఫ్యాక్టరీ ఆపరేషన్లు 1986-87లో 3937-33 గంటలు వుండగా 1989-90 సంవత్సరంలో అది 8617-58 గంటలకు పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఫ్యాక్టరీలో ప్రత్యక్షంగాను, పరోక్షంగాను మొత్తం 32000 మందికి ఉద్యోగాలు కల్పిస్తోందని, వార్షికంగా అయితే కోట్లు రూపాయలను ఫ్యాక్టరీ అభివృద్ధికై వెచ్చించడం జరుగుతుందని శ్రీ చక్రవర్తి వివరించారు.

1937 లో మొదటిసారిగా షుగర్ఫాక్టరీ (బోధన్)లో ప్రారంభించిన తర్వాత ఎన్.ఎస్.ఎఫ్. ఏరు కేంద్రాల్లో ఫ్యాక్టరీ అభివృద్ధి జహీరాబాద్, నిర్మాల్‌నగర్, హిందూపూర్, కరీంనగర్, విజయనగర్, మెదక్ ప్రాంతాల్లో ఫ్యాక్టరీశాఖలు పని చేస్తున్నాయని ఆయన తెలిపారు.

ఎన్.ఎస్.ఎఫ్ పరిధిలో వున్న ఎస్టేట్‌భూమిలో చెరుకుపండుటకుగాను భూగర్భజలాలకోసం బోర్‌వెల్స్‌ను ఏర్పాటు చేయడానికి ఒక పథకాన్ని రూపొందించడం జరిగిందని శ్రీ చక్రవర్తి తెలిపారు. 5000 ఎకరాలకు నీరందించేందుకుగాను 577 బోరులను ఏర్పాటు చేసేందుకు 320 లక్షలరూపాయలవ్యయంతో ప్రయత్నం జరుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఈ పథకం క్రింద 200 బోర్‌వెల్స్ ఏర్పాటు చేసినట్లు శ్రీ చక్రవర్తి వెల్లడించారు.

గత మూడు నాలుగు సీజన్ల నుండే పనిచేయకుండా వున్న హిందూపూర్, అమృత్‌నగర్ యూనిట్లు కూడా 1989-90 సంవత్సరంనుండి పనిచేయడం ఆరంభించనట్లు ఆయన చెప్పారు.హిందూపూర్‌జోన్‌లో నీటి పారుదల వ్యవస్థను అభివృద్ధిపరిచి చెరుకుపండించబడిన పెంచేందుకుగాను ప్రయత్నం చేస్తున్నట్లు శ్రీ చక్రవర్తి పేర్కొన్నారు.

1250 టి.సి.డి. సామర్థ్యంకలిగిన కొత్త చక్కెర కర్మాగారాన్ని మెదక్‌లో ప్రారంభించడం జరిగిందనీ, 10.38 శాతం రికవరీలో ఈ ఫ్యాక్టరీ మంచి ప్రగతిని సాధించిందని ఆయన వివరించారు. గత రెండుసంవత్సరాలనుండి చెరుకు పండించే రైతులకు ప్రోత్సాహకాలు యిస్తూ 'ప్రోత్సాహపడంజరుగుతుందని, 1987-89లో 397లక్షల రూపాయలమొత్తాన్ని 'ప్రోత్సాహకంగా' ఇవ్వడం జరిగినట్లు శ్రీ చక్రవర్తి తెలిపారు. చెరుకును ఫ్యాక్టరీకి చేరవేసేందుకు గాను రవాణావ్యవస్థను ఫ్యాక్టరీయే చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు శ్రీ చక్రవర్తి పేర్కొన్నారు.

58కోట్ల రక్షణ సామగ్రి ఎగుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 25: గత మూడు సంవత్సరాలుగా భారత్ రు. 58 కోట్లు విలువ చేసే రక్షణ సామగ్రి ఎగుమతి చేసిందని రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ రాజా రామన్న మంగళవారం రాజ్యసభకు తెలియజేశారు.

విధానాలను, పద్ధతులను సరళం చేయడం, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడం, విదేశీ ప్రదర్శనల్లో పాల్గొనడం, ఇతర దేశాలకు ప్రతినిధివర్గాలను పంపడం ద్వారా ప్రభుత్వం రక్షణ సామగ్రి ఎగుమతులను పెంచడంలో నిమగ్నమై వుందని ఆయన శ్రీ శాంతి త్యాగికి తెలియజేశారు.

సాయుధ దళాలలో కమాండర్ ఇన్ చీఫ్ పదవిని వ్యక్తీంచాలనే ప్రతిపాదన లేదని శ్రీ రాజా రామన్న మంగళవారం రాజ్యసభకు తెలియజేశారు. ప్రస్తుత సంస్థాగత ఏర్పాట్లు సక్రమంగానే వున్నాయని ఆయన తెలిపారు.

గత మూడు నెలలుగా పాకిస్తాన్ దళాలు అకారణంగా కాల్పులు జరపడం వల్ల భారతీయుల పక్షంలో కొందరు గాయపడ్డారని శ్రీ రామన్న రాజ్యసభకు తెలియజేశారు. భద్రతా ప్రమోజనాల దృష్ట్యా ఈ వివరాలను వెల్లడించలేనని ఆయన తెలిపారు.

నేలాది మంది సైనిక సిబ్బందిలో కేవలం ఇద్దరు జవాన్లు, సైన్యం నుంచి పారిపోయిన మరికొందరు తీవ్రవాదులలో కలిసిపోయారని రక్షణ శాఖ సహాయ మంత్రి తెలిపారు.

అమెరికా సైనికులకు టెక్సాస్‌నీళ్లు!

శాన్‌ఆంటోనియో, ఆగస్టు 25: గల్ఫ్‌లోని అమెరికన్ సైనికులకు టెక్సాస్ బాటిల్డ్ వాటర్ కంపెనీ నుంచి నీటిని పంపించాలని ఆ కంపెనీ అధ్యక్షుడు నిర్ణయించారు. అమెరికన్ సైనికులు ఫ్రెంచి నీళ్లను త్రాగడం తన కెంతో బాధ కలిగించిందని అందుకే వారికి 634,350 లీటర్ల నీరును అందించేందుకు నిర్ణయించానని ఆయన చెప్పారు.

అమెరికా ఖండన

వాషింగ్టన్, ఆగస్టు 25: కువాయిట్ హోటళ్లలోని 12 మంది అమెరికన్లను అక్కడి నుంచి తరలించి వారిని రహస్య ప్రాంతాలలో ఉంచడాన్ని కువాయిట్, ఇరాక్‌లలోని అమెరికా దౌత్యవేత్తలు ఖండించారు. ఇతర విదేశీయులనుకూడా హోటళ్ల నుంచి తరలించినట్లు ప్రతినిధి రిచర్డ్ బౌచర్ తెలియచేశారు. ఇరాక్ ఆక్రమించిన సమయానికి కువాయిట్‌లో 2,500 మంది అమెరికన్లు ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఇందిరస్టాంపులకు అమితగిరాకీ

సింగపూర్, ఆగస్టు 25: ఇక్కడ నిర్వహించిన అంతర్జాతీయ స్టాంపుల ప్రదర్శనలో అఖిలదేశాల ఉద్యమనాయకురాలు స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ స్టాంపులు బాగా అమ్ముడుపోయాయి. నాలుగురోజులపాటు జరిగిన స్టాంపుల ప్రదర్శనలో భారత మాజీప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్టాంపులు అత్యధికంగా అమ్ముడుపోయినట్లు ప్రదర్శనలో పాల్గొన్న భారత ప్రతినిధి తెలిపారు. అప్పట్లో ఢిల్లీలో నిర్వహించిన అలీనదేశాల సమావేశపూర్వకంగా శ్రీమతి ఇందిరాగాంధీ స్టాంపులు ముద్రించారు. స్టాంపుల ప్రదర్శనలో భారతదేశం తరఫున ఒక స్టాల్‌ను భారత ఉన్నతకమీషన్ వారు నిర్వహించారు. ఈ స్టాల్‌లో అనేకరకాల స్టాంపులను వుంచారు. ఎక్కువగా అమ్ముడయినవాటిలో జవహర్‌లాల్‌నెహ్రూ, ఆసియాడ్రీడలు, భారత నృత్యాలు, పక్షుల స్టాంపులు వున్నాయి.

పది కిలోల గంజాయి స్వాధీనం

మార్కాపురం, ఆగస్టు 25:(నవవార్త): మార్కాపురం ఎక్సయిజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. హెచ్. వెంకటేశ్వర్లు యర్రగొండపాలెం సబిన్స్పెక్టర్ శ్రీ షరీఫ్ సహాయంతో గత అదివారంనాడు యిక్కడ ఒరును నారాయణ, ఒరును విడుకొండలు అనే వ్యక్తుల ఇళ్ళపై దాడులు జరిపి వారిచద్దనుండి సుమారు 50వేలు విలువచేసే పదికిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సయిజ్ అధికారులను చూసినవెంటనే వేరుపుల్లిద్దరూ పరారు కావడానికి ప్రయత్నించగా వారిని వెంబడించి పట్టుకుని పోలీసులు మున్సిఫ్‌మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా వారికి రిమాండ్ విధించడం జరిగింది.

ఈ ప్రాంతంలో యింతపెద్దయెత్తున ఎక్సయిజుశాఖ దాడులు జరిపి భారీ మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకోవడం యిదే మొదటిసారి.

UPSC

Advt. No. 16

Applications on prescribed form are invited by the 13th September, 1990 (20th September, 1990 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh). Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Asstt Soil Conservation Offcr, Deptt of Agri & Coop. Rs.2200-4000 (T.E. Rs.3036). 35 yrs. EQ: Master's deg in Agronomy/Agril Chemistry/Agril Engg/Agril Economics/ Agril Extension/Botany/Soil Sc or eqv.

COMMERCE MINISTRY

2. Two Asstt Dirs (Physical) (Civil Engg & RPT), National Test House, Deptt of Supply. Rs. 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ: FOR CIVIL ENGG GROUP OF LABs (For one post) (Physical) (Civil): (i) Master's deg in Physics (Pure or Applied) or Chemistry (Pure or Applied or Industrial) or deg in Chemical Technology or deg in Civil Engg or eqv. (ii) 3 yrs exp in a recog testing Lab dealing with testing and evaluation of cement and allied products, timber or building & road materials or sanitary appliances or fire fighting appliances or refractory materials or heat insulating materials. FOR TEXTILE, RUBBER, PLASTICS GROUP OF LABs (For other post): (i) Master's deg in Physics (Pure or Applied) or Master's deg in Chemistry (Pure or Applied or Industrial) or deg in Textile Technology or deg in Rubber and Plastic Technology or deg in Chemical Technology or eqv. (ii) 3 yrs exp in testing of Textiles or Rubber or Plastics or Paper or Leather and their products.

DEFENCE MINISTRY

3. Four Lady Medical Offcrs (Family Welfare), Armed Forces, DGAFMS. *(2 posts each resvd for SC & ST).* Rs. 2200-4000 + NPA (T.E. Rs. 3036 plus NPA). 35 yrs. EQ: (i) A recog medical qual. (ii) Completion of compulsory rotating internship.

4. Three Asstt Technical Engr Offcrs (Radiology), Dte General, Armed Forces Medical Services. *(1 post each resvd for SC & ST).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs. EQ: (i) Deg in Electronics Engg or eqv. (ii) 3 yrs pract exp, incl one year in a supervisory capacity in the repair and servicing of X-Ray and Electromedical electronics equipment.

5. Eight Asstt Works Managers/Clothing Technologists (Jr Time Scale), Ordnance Factory Board. *(1 post each resvd for SC & ST).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 30 yrs. EQ: (I) Deg in Textile Technology or eqv. OR (II) (i) Bachelor's deg or eqv with Science subject at the Sec/Sr Sec/Intermediate level. (ii) 2 yrs exp in a respon capacity in an Industry connected with design, dev & manufacturing of garments on mass scale. SPECIAL CONCESSIONS: Generally Govt accommodation is provided in factories on payment of rent as per rules.

FINANCE MINISTRY

6. Fifteen Communication Offcrs, Communication Div, Dte of Preventive Operation (Customs), Deptt of Revenue. *(3 & 1 posts resvd for SC & ST respectively).* Rs. 2200-4000 plus Spl pay of Rs. 200/- p.m.) (T.E. Rs. 3036 plus Spl Pay). 35 yrs. EQ: (i) Deg in Electronics/Telecommunication Engg or eqv. OR Master's deg in Physics with Electronics as a spl subject or eqv. (ii) 3 yrs pract exp in Telecommunication Engg works.

7. Two Asstt Works Managers (Printing & Plate Making), Bank Note Press, Deptt of Economic Affairs. Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs. EQ: FOR ONE POST: (i) Dip in Printing and Allied Trades from a recog Instn or eqv. (ii) 3 yrs exp in supervisory capacity in an Offset/letter press printing in a Govt or Commercial Orgn of repute. FOR SECOND POST: (i) Deg in Mechanical or Electrical Engg or eqv. (ii) 3 yrs pract exp in a Mechanical or Electrical Engg workshop.

FOOD & CIVIL SUPPLIES MINISTRY

8. One Jr Technical Offcr (Sugar Technology)/ Manufacturing Chemist, National Sugar Instt, Deptt of Food. *(Resvd for ST).* Rs. 2000-3500 (T.E. Rs. 2760). 35 yrs. EQ: (i) Deg in Science with Post Grad dip in Sugar Technology of a recog Univ/Instt or eqv. (ii) 2 yrs exp in Sugar factory in a respons capacity or two yrs res exp in Sugar Chemistry/Sugar Technology in a respons capacity.

HUMAN RESOURCE DEV MINISTRY

9. One Dir, National Library, Deptt of Culture. Rs. 5900-7300 (T.E. Rs. 7552). Preferably below 58 yrs. EQ: (i) Master's deg in a major discipline or eqv in Humanities, Social Sciences, Natural Sciences or Library Sc. (ii) Must be a distinguished scholar with National recognition and high standard of published work to his credit.

10. One Librarian, Gr I (Hindi), Deptt of Culture. Rs. 2000-3500 (T.E. Rs. 2760). 30 yrs. EQ: (i) Master's deg in Hindi or eqv. (ii) Deg or eqv dip in Library Sc of a recog Univ or Instn. (iii) 3 yrs exp in a respons capacity in a library of standing.

HOME MINISTRY

11. Three Asstt Dirs (Hindi Typing/ Stenography), Central Hindi Trg Instt, Deptt of Official Language. *(1 post resvd for SC).* Rs. 2000-3500 (T.E. Rs. 2760). 30 yrs. EQ: (i) Intermediate of a recog Univ/ Board or eqv in Arts, Science or Commerce with Hindi as one of the compulsory subjects or with additional Hindi qual eqv to Prabhakar, Sahitya Ratna etc. (ii) Proficieny in Hindi Stenography with a speed of 100 words per minute in Hindi Shorthand and 40 words per minute in Hindi typewriting. (iii) 7 yrs exp as a Hindi Stenographer or Hindi Reporter or 5 yrs exp as Instructor in Hindi Shorthand and Typewriting. (iv) Successful completion of recog trg in Hindi typewriting and Hindi stenography (covering theory as well as pract display).

HEALTH & F.W. MINISTRY

12. Two Specialists, Gr I, Deptt of Health. *(1 post resvd for SC).* Rs. 4500-5700 plus NPA @ Rs. 950/-p.m. (T.E. Rs. 7201). 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad deg/dip in Public Health viz MD (S&PM), MD (Comm Medicine), Dr PH, DPH, DIH, MPH, DTM, DTM & H or other eqv deg recog by Medical Council of India. (iii) 12 yrs standing in the profession out of which atleast 8 yrs work shd be in a respons position connected with the Public Health. (iv) Extensive pract and admin exp.

13. One Prof of Microbiology, Deptt of Health. *(Resvd for SC).* Rs. 4500-5700 plus NPA @ Rs. 950/-p.m. (T.E. Rs. 7201). 55 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad deg quals in Microbiology. (iii) 12 yrs standing in the profession out of which atleast 4 yrs exp shd be in the speciality as Associate Prof in a Medical College/Teaching Instt after the requisite Post Grad deg quals. (iv) Extensive pract and admin exp. NOTE: Teaching exp in any other post like the post of GDMO/MO shall not be considered for eligibility purpose for rectt to teaching post.

14. One Asstt Dir (Microbiology), Deptt of Health. Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5180). 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad deg/dip in the speciality. (iii) 3/5 yrs work in a respons position connected with the speciality in case of post grad deg/dip holders respectively.

INFORMATION & BROADCASTING MINISTRY

15. Three Dy Dirs, Song & Drama Div. *(1 post resvd for ST).* Rs. 3000-4500 (T.E. Rs. 4140). 45 yrs. EQ: (i) Deg or eqv. (ii) 5 yrs exp of producing/directing stage plays, dance dramas, operas etc. OR 3 yrs exp in the above fields for candidates possessing a deg or dip in Theatre Acts of a recog Instt. (iii) Knowledge of modern theatre techniques stage craft and trends in contemporary theatre. (iv) Working knowledge of Hindi.

INDUSTRY MINISTRY

16. One Registrar of Companies/Additional Registrar, Company Prosecutor, Gr I, Official Liquidator (Gr III), Legal Branch, Deptt of Company Affairs. *(Resvd for ST).* Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ: (i) Attorney of Bombay/Calcutta High Court or deg in Law of a recog Univ. (ii) About 7 yrs exp as an Attorney/Legal Practitioner preferably in matters connected with Joint Stock Companies or with 7 yrs exp of administering Company Law Legislation in a Govt Deptt connected with the Admn of the Companies Act, 1956.

17. One Company Accountant/Registrar of Companies/ Additional Registrar of Companies/ Inspecting Offcr/ Asstt Official Liquidator (Accounts), Gr III (Accounts Branch), Deptt of Company Affairs. Rs. 3000-4500 (T.E. Rs. 4140). 35 yrs. EQ: A qual recog for enrolment in the Register of Members of the Instt of Chartered Accountants of India or of the Instt of Cost & Works Accountants of India or Membership of the Instt of Company Secretaries of India or eqv with 3 yrs exp. OR Master's deg in Commerce with Advanced Accountancy or Management Accountancy or Financial Accountancy or eqv with 5 yrs exp in a Commercial or Industrial Orgn or in a Govt Deptt connected with the Admn of the Companies Act, 1956.

LABOUR MINISTRY

18. Nine Trg Offcrs (Electronics-2; Dress Making-3; Embroidery-1; Principles of Teaching-2; Method & Dev Wing-1), Dte General of Employment & Trg *(2 & 1 posts resvd for SC & ST respectively).* Rs. 2000-3500 (T.E. Rs. 2760). 30 yrs. EQ : FOR ELECTRONICS: POSTS-2; ST-1: Deg in Electronics Engg/Technology or eqv. FOR DRESS MAKING: POSTS-3; SC-1: Dip in Dress Making of a recog Board of Technical Education or eqv. FOR EMBROIDERY: POST-1: Dip in Embroidery of a recog Board of Technical Education or eqv. OR Post Grad deg in Home Sc with Embroidery as a major subject of specialisation. FOR PRINCIPLES OF TEACHING: POSTS-2; SC-1 & METHOD OF DEV WING: POST-1: Deg in Engg/ Technology or eqv. OR Dip in Engg/ Technology of a recog Board of Technical Education or eqv in field/disciplines where deg quals are not awarded. OR Post Grad deg or Post Grad dip (where post grad deg is not awarded) in Commerce or Psychology (Educational/Industrial/Vocational Guidance) or Computer Sc or Business Admn/Management or Commercial Art or Home Sc.

PLANNING MINISTRY

19. One Asstt Dir in Computer Centre, Deptt of Statistics. Rs. 2200-4000 (T.E. Rs. 3036) 35 yrs. EQ : (i) Master's deg in Statistics or in Maths/ Operational Res/ Economics/ Commerce (with Statistics/ Trg in Statistics) or eqv. OR Deg of a recog Univ with Maths or Statistics or Economics as a subject plus a recog dip obtained after atleast 2 yrs post grad trg in Statistics. (ii) About 3 yrs exp of Statistics/ Data Processing work incl about 2 yrs exp in Programming System design on an electronic computer.

SURFACE TRANSPORT MINISTRY

20. One Technical Offcr (Transport Wing). *(Resvd for SC).* Rs. 2000-3500 (T.E. Rs. 2760). 35 yrs. EQ : (i) Deg or eqv. (ii) 3 yrs exp of Shipping or Chartering Work.

TEXTILES MINISTRY

21. One Dy Dir (Non Technical). Rs. 3000-4500 (T.E. Rs. 4140). 45 yrs. EQ : (i) Deg or eqv. (ii) About 10 yrs exp in a respons capacity of work connected with Handloom or Textile Industry or Commerce or Industry in general together with Secretariat/ Organisational/ Admin exp.

22. One Asstt Dir, Gr I (Costing), O/o The Textile Commissioner, Deptt of Textiles. *(Resvd for ST, failing for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ : (i) Associate of the Instt of Chartered Accountants of India or Instt of Cost & Works Accounts of India or eqv. (ii) Some exp of dealing with Costing and Financial problems.

WATER RESOURCES MINISTRY

23. Two Asstt Executive Engrs, Central Ground Water Board. *(1 post excl resvd for ST, 1 post resvd for ST, failing for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ : (i) Deg in Drilling/ Mining/ Mechanical/ Electrical/ Civil/ Agril Engg OR Deg in Petroleum Technology or eqv. (ii) 2 yrs exp in operation/ maintenance and repairs of different types of tubewell drilling rigs.

PLANNING COMMISSION

24. Two Res Offcrs (Sociology/ Social Planning). Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs. EQ : (i) Master's deg in Social Work/Sociology/ Social Anthropology/ Economics or eqv. (ii) 3 yrs exp of work on problems of Social Welfare, Welfare of Backward Classes or allied problems.

DEPTT OF CULTURE

25. One Asstt Dir of Archives (Records & Publication), National Archives of India. Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ. : (i) Atleast 2nd Cl Master's deg in History with an optional paper in Indian History of post-1600 period or eqv. (ii) Knowledge of Archival Sc and 5 yrs exp of res in Modern Indian History/ teaching of Modern Indian History of Univ Classes/ Work in a supervisory capacity in an Archival Office. (iii) Exp of editing historical documents.

26. One Asstt Librarian (Map), National Library. Rs. 2000-3500 (T.E. Rs. 2760). 35 yrs. EQ : (i) Master's deg or eqv Hons deg in Geography of

సైన్స్-సైన్స్



జనం! జనం! ఎక్కడ చూచినా జనం!!

జన సంఖ్య రోజు రోజుకూ విపరీతమైపోతోంది. ప్రపంచ జనాభా అంచనాలకు మించుతోంది. మరణాల సంఖ్య తక్కువై, జననాల సంఖ్య ఎక్కువ. కావడంలో ప్రకృతిలో కూడా ఒక రకమైన అవ్యవస్థ నిర్మాణమైంది. జీవజాతుల మధ్య సామరస్యపూర్వకంగా ఉండవలసిన సమతులనం పూర్తిగా దెబ్బతినిపోయింది.

ఒకవైపున జనాభా పెరుగుతూ ఉంటే మరో వైపున ఆహారోత్పత్తి పెద్ద సమస్యగా తయారవుతోంది. పంట భూముల శాతం రోజు రోజుకు తక్కువ కావడం, భూసామర్థ్యం కొరబడడం, పర్యావరణం కాలుష్యం పాలు కావడం, ప్రకృతి ఉత్పాతాలు ఇంకా చెలరేగుతూ ఉండడం నేడు ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. మనుషుల్లో పేరుకుపోయిన అవినీతి, ఆశ్రితపక్షపాతం, స్వార్థం, స్వప్రయోజనం ఈ సమస్యలకు ఇంధనాలుగా ఉంటున్నాయని చెప్పడానికి సందేహించనక్కరలేదు.

సమస్యలను అరికట్టడానికి...

నేడు ప్రపంచ మొత్తం ఎదుర్కొంటున్న జనాభా సమస్యను, ఆహార సమస్యను అరికట్టడానికి ఎన్నో రకాల చర్యలను తీసుకోవడం జరుగుతోంది. జనాభా నియంత్రణ ప్రధానమైనది. అదికాపోరోత్పత్తి అంతకుమించింది. కాంట్రాసెప్టివ్ టెక్నాలజీ జనాభా నియంత్రణలో ప్రముఖ పాత్రను నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇకపోతే అధికాపోత్పత్తి సాధనకు బయోటెక్నాలజీ ఎంతగా సేవ చేస్తోందో చాలా మందికి తెలుసు. సాంప్రదాయ ఆహారపదార్థాలే కాకుండా, సాంప్రదాయేతరమైన ఆహార పదార్థాలు పట్ల కూడా ఎక్కువ శ్రద్ధ చూపడం జరుగుతోంది. ఇది అవసరం కూడా. సమస్యనిష్పక్షంగా పరిశీలించి చెప్పనక్కరలేదు. క్వాంటిటీ మాత్రమే కాదు, క్వాలిటీ కూడా చాలా అవసరం.

సూక్ష్మజీవుల నుంచి ఆహారపదార్థాలు

అత్యావశ్యకమైన ఈ మాట ముమ్మాటికీ నిజం. సూక్ష్మజీవులను పెంచి పోషించి వాటిని కొన్ని చర్యలకు గురి చేసి వాటిలో నుంచి ప్రోటీన్‌లను వేరుచేసి వాటిని శుద్ధి చేసి విశిష్టమైన పోషకాహారంగా నేడు వాడుతున్నారు. ఈ మైక్రోబియల్ ప్రోటీన్‌ను ఎంత ఎక్కువగా వీలైతే అంత ఎక్కువగా రాబట్టేందుకు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. పశుగ్రాసం కొరతను తీర్చడంలో కూడా ఈ ప్రోటీన్ బాగానే ఉపయోగపడుతోంది.

ఒక్క సూక్ష్మజీవుల నుంచే కాదు రకరకాల కీటకాల నుంచి కూడా ఆహారపదార్థాలను సేకరించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మిడతలు, కప్ప తొడకండరాలు, కొన్ని రకాల చీమలు, పీతల కణజాలాలు బలవర్ధకమైన ఆహార పదార్థాలుగానే పరిగణించబడుతున్నాయి.

అన్ని విధాలా శాఖాహారమే ఉత్తమమైంది కాని అవసరమైనప్పుడు మాంసం భుజించక తప్పదు. క్రిమి కీటకాదులనూ సేవించక తప్పదు.

భూమ్యాకాశసాగర మథనం

[illegible] పదార్థాల కోసం, ఇంధన వనరుల కోసం నేడు మనిషి భూమ్యాకాశాలను మథించి వేస్తున్నాడు. భూగర్భపొరలను చీల్చి అన్వేషిస్తున్నాడు. సముద్రపు లోతు మీద నిలిచి సేద్యం చేస్తున్నాడు. తైలపు [illegible] తవ్వి తీసి నిండిస్తున్నాడు. అంతరిక్షంలో నియతం వ్యవసాయం [illegible]. సూర్యశక్తిని పూర్తిగా వినియోగించుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. ప్రకృతిలో లభ్యమయ్యే ప్రతి వస్తువు నుంచీ ఉపయోగకరమైన వన్నీ సంగ్రహించేందుకు అలాటనడుతున్నాడు.

ఫ్యామ్లీప్లానింగ్ అవసరం

అధికాపోరోత్పత్తి కోసం మనిషి పడుతున్న శ్రమ ఎంతగా ఫలాలను అందిస్తున్నా అధిక జనాభా సమస్య మితిమీరి తలకెక్కుతోంది. ఈ జనాభా పెరుగుదలను అరికట్టుకోలేకపోతే ఎంత శ్రమించి ఫలితం ఉండదు. ఫ్యామ్లీప్లానింగ్ చాలా అవసరం. కాంట్రాసెప్టివ్ టెక్నాలజీ పల్లెపల్లెకూ చేరాలి. ప్రతి మనిషికీ దీని విలువ తెలిసిరావాలి. లేకపోతే జనం జనం ప్రభంజనమై ఆదే ఒక విశ్వప్రళయమైపోతుంది. ఈ నిమిత్తం నుంచి మానవాళి బయటపడాలి.

-డాక్టర్ బాబు

రిజర్వేషన్లతో సమసమాజస్థాపనసాధ్యమా?

విద్యావిషయకంగా, సామాజికంగా వెనుకబడిన (ఓ.బి.సి) కులాలకు కేంద్ర ప్రభుత్వ, ప్రభుత్వరంగ ఉద్యోగాల్లో 27 శాతం కేటాయిస్తూ ప్రధాని విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ చేసిన ప్రకటన ఉత్తర భారతంలో సృష్టించిన కల్లోలం క్రమక్రమంగా దక్షిణాదికి కూడా వ్యాపిస్తున్నది. రిజర్వేషన్లను వ్యతిరేకించేవారు ఆందోళన ప్రారంభించటంతో రిజర్వేషన్లను సమర్థించేవారు కూడా గోదాలోకి దిగారు. రెండువర్గాల ఆందోళనలు ప్రస్తుతానికి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయటానికే పరిమితమైనా కులాల మధ్య సంకులసమరం ఏ క్షణాన అయినా ఆరంభం కావచ్చు. పంజాబ్, కాశ్మీర్, అస్సాంలలో వేర్పాటు ఉద్యమాలు మహోగ్రరూపం ధరించిన సమయంలో ఏమీ చేయజాలని ప్రధాని తన అనాలోచిత ప్రకటన ద్వారా యిప్పుడొక నరికొత్త సమస్యను సృష్టించుకున్నారు. ఇది కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది కాదు. దేశవ్యాప్తమైంది.

అన్ని రంగాల్లో వెనకపడి అన్నివిధాలా ఏకాకి అవుతున్న ప్రధాని తనకంటూ ఒక ఓటుబాంక్ సృష్టించుకోవటానికి ఈ ప్రకటన చేశారని ఆయనకు తెలుసు. అన్నిపార్టీలకూ తెలుసు. అయితే అన్ని పార్టీలకూ ఓటు దైవం. అందువల్ల ప్రధాని ఆకస్మిక నిర్ణయంలో ఎన్నిలోపాలున్నా అన్ని పార్టీలూ ఆ నిర్ణయాన్ని హర్షించాయి. అయితే ఆ తరువాత జనతాదళ్‌తోనే అన్ని పార్టీలూ పరిస్థితి చక్కదిద్దటం ఎలాగ అనే ఆలోచనలో పడ్డట్టు కనిపిస్తున్నది. మండల్ కమీషన్ నివేదికపై అఖిలపక్ష సమావేశం జరిపి తగు నిర్ణయాలు తీసుకోవాలని సి.పి.ఐ. చేసిన సూచన ఈ ఆలోచనా పరంపరలో ఒక భాగం. అయితే ప్రధాని యిందుకు అంగీకరిస్తారా అన్నది ప్రశ్న. అఖిలపక్ష సమావేశం నిర్ణయాలకు అనుగుణంగా మండల్ నివేదికపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ఆ మేనత అన్ని పార్టీలకూ లభిస్తుంది. ప్రధానికి ప్రత్యేకంగా నిర్మాడే ఓటుబాంక్ అంటూ ఏదీ వుండదు. అందువల్ల ఏదిఏమైనా సరే ప్రభుత్వ నిర్ణయంలో మార్పు వుండదని ప్రధాని సన్నిహితులు స్పష్టంగా చెబుతున్నారు. అయితే ప్రధాని నిర్ణయాన్ని వ్యతిరేకించే వారు జనతాదళ్‌లోనే తగినంత మంది వున్నారనీ, వారి సంఖ్య క్రమక్రమంగా పెరుగుతున్నదనీ అభిజ్ఞవర్గాల వారు అంటున్నారు. మండల కమీషన్ నివేదికను యథాతథంగా అమలు జరుపటాన్ని అటు బి.జె.పి, ఇటు వామపక్షాలూ యిది వరకే వ్యతిరేకించాయి. పది సంవత్సరాలపాటు నివేదిక తోలికి పోవటానికి సహకరించని కాంగ్రెస్ సంగతి సరేసరి. ఇప్పుడు జనతాదళ్‌లో సైతం ప్రభుత్వ నిర్ణయం పట్ల అసంతృప్తి అధికమౌతుండటంతో ప్రధాని కొంచెం ముందు వెనుకలుగా దిగినాక తప్పదని అభిజ్ఞులు భావిస్తున్నారు.

శతాబ్దాల తరబడి విద్యాగంధానికి నోచుకోక, సామాజికంగా వెనుకబడిన తరగతులకు సాంఘిక న్యాయం కల్పించటం సమతాసమాజ నిర్మాణానికి అవసరం అన్న విషయంలో ఎలాంటి అనుమానం లేదు. అయితే మండల్ కమీషన్ నివేదికను అమలుపరచటం ద్వారా అది సాధ్యపడుతుందా అన్నదే ప్రశ్న.

ఆర్థిక పరిస్థితి మెరుగుపడటంవల్ల ఒక కుటుంబపు సామాజిక పరిస్థితి మెరుగుపడుతుందన్నది నిజం. భారత్ వంటి పేదదేశంలో ఒక కుటుంబపు ఆర్థిక పరిస్థితి మెరుగుపడాలంటే నెలసరి డబ్బులు తెచ్చిపెట్టే ఉద్యోగం యివ్వటమే ప్రభుత్వం చేయగలదని. రిజర్వేషన్ మాత్రానికి ప్రాతిపదిక యిదే. ఇది నిజానికి సామాజిక సమస్య కాదు. ఆర్థిక సమస్య. అన్నార్తులు అదే పనిగా పెరిగిపోతున్న మనదేశంలో నిరుద్యోగులు అన్ని కులాలవారిలో వున్నారు. ఇక్కడ అగ్రవర్ణాలు, వెనుకబడిన కులాలు అన్న ప్రశ్నలేదు. ఇది కులానికి సంబంధించిన ప్రశ్నకాదు. కడుపుకు సంబంధించిన ప్రశ్న. ఈ విషయాన్ని మండల్ కమీషన్ పూర్తిగా విస్మరించింది. వెనుకబడిన తనాన్ని ఆర్థిక ప్రాతిపదికపై కాక కులప్రాతిపదికపై నిర్ణయించింది. ప్రస్తుతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనకు మూలకారణం యిది.

మండల్ కమీషన్ ఓ.బి.సి.లుగా గుర్తించిన కులాలలో యాదవ్‌లు, అహీర్లు మొదలైనవారు యిప్పుడు ఆర్థికంగా బలం వుండజూస్తున్నారు. జమీందారీల రద్దువల్ల అత్యధికంగా ప్రయోజనం పొందారు. సామాజికంగా, రాజకీయంగా ప్రాబల్యం సంపాయించారు. మంత్రులు, ముఖ్యమంత్రులు అయ్యారు. అయినా మండల్ కమీషన్ దృష్టిలో వారు వెనుకబడిన వారే. ఉద్యోగాల్లో వారికి ప్రాధాన్యత యివ్వాల్సిందే.

ఉద్యోగాల్లో ప్రాధాన్యత యిచ్చినంత మాత్రాన ఒకకులం సామాజిక పరిస్థితి బాగుపడుతుందా అన్న ప్రశ్న వుండనే వుంది. ఇన్ని సంవత్సరాలుగా ఎస్.సి, ఎస్.టి.లకు రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. అయితే వారి సామాజిక పరిస్థితి మెరుగుపడిందా! ఇప్పటికీ వారిపై అత్యాచారాలు జరుగటం పత్రికల్లో చదువని రోజులేదు. మరి రిజర్వేషన్లు ఏమైనట్లు దానివల్ల ఫలితంలేదా అంటే వుంది. ఆ ఫలితం ఆకుటుంబానికి మాత్రమే. కులానికి మాత్రం కాదు.

ఉదాహరణకు చెప్పాలంటే ఎస్.సి.ల విషయమే తీసుకుందాం. వీరిలో రెండు వర్గాలువున్నాయి. ఈ రెండువర్గాలలో మొదటివర్గంవారు తెలివైనవారు కావడంతో రిజర్వేషన్లలో అత్యధికశాతాన్ని వీరే దక్కించుకుంటున్నారు. రెండోవర్గంవారి పరిస్థితి యథాతథంగానే వుంది. ఇక మొదటివర్గంలో అందరూ పైకివచ్చారా అంటే అరిలేదు. కష్టపడి చదువుకొని కోటాలో ఉద్యోగం తెచ్చుకున్న కొద్దిపాటి కుటుంబాలే సామాజికంగా పైకివచ్చాయి. ఆ తరువాత ఎస్.సి.లకు సంబంధించిన రిజర్వేషన్లు అన్నీ ఈ కుటుంబాలపరం అయ్యాయి. అవుతున్నాయి. మిగిలిన ఎస్.సి.ల పరిస్థితి యథాతథంగానే వుంది. ఇక ఎస్.టి.ల విషయంలోనూ యిదే పరిస్థితి. ఎస్.టిలలో లంబాడీలు మిగిలిన వారికన్న తెలివైనవారు. ఎస్.టి. కోటాలో చాలా భాగం ఈతెగకు చెందిన కొన్ని కుటుంబాల గుత్తస్వామ్యం క్రిందికి వచ్చేసింది. మిగిలిన ఎస్.టి.ల పరిస్థితి యథాతథం.

యథార్థ పరిస్థితిని పరిశీలిస్తే రిజర్వేషన్లవల్ల సామాజిక న్యాయం, సమతా సమాజం సాధించకపోగా ప్రతికులంలోనూ ఒక అగ్రవర్ణం, ఒక అధమ వర్గం తయారైంది. తయారవుతున్నది. తయారౌతుందికూడ. కొన్ని సంవత్సరాలుపోతే ప్రతికులంలోనూ వెనుకబడిన వారికి సామాజిక న్యాయం కల్పించేందుకు రిజర్వేషన్లు చేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు. మండల్ కమీషన్ ఈ విషయాలేవీ ఆలోచించినట్లు కనపడదు.

రిజర్వేషన్లవల్ల ప్రయోజనంలేకపోతే సామాజిక న్యాయాన్ని సాధించేది ఎలా? శతాబ్దాలతరబడి వెనుకబడివున్న కులాలు అలా వుండిపోవలసిందేనా? ఈ ప్రశ్నకు చిన్నపరెడ్డి కమీషన్ నివేదికలో సమాధానం కనిపిస్తుంది.

కర్నాటకప్రభుత్వం శ్రీ చిన్నపరెడ్డి అధ్యక్షంలో నియమించిన వెనుకబడిన తరగతుల కమీషన్ గత పత్రికలో తన నివేదికను సమర్పించింది.

సామాజికంగా, విద్యారంగం వెనుకబడిన తరగతులను చిన్నపరెడ్డి కమీషన్ కూడా గుర్తించింది. అయితే ఒక అభ్యర్థి తల్లినాదీ, తండ్రినాదీ ఒకటే లేక రెండవతరగతి ప్రభుత్వోద్యోగి అయినట్లయితే అతడికి రిజర్వేషన్ వర్తించదు. తల్లిదండ్రులలో ఎవరో ఒకరు ఒకటవ, రెండవ తరగతి ప్రభుత్వ ఉద్యోగానికి సమానమైన ఉద్యోగంలోవున్నా, ఆ జీతానికి సమానమైన జీతం తీసుకుంటున్నవారి బిడ్డలకు కూడా రిజర్వేషన్ వర్తించకూడదని కమీషన్ సిఫార్సు చేసింది.

తల్లి లేక తండ్రి, డాక్టరు లేక లాయరు లేక చార్టర్డ్ అకౌంటెంటు, ఆదాయం పన్ను సంప్రతింపులదారు, ఆర్థికసలహాదారు, మేనేజ్‌మెంటుసలహాదారు, ఇంజనీరు, ఆర్కిటెక్ట్ మొదలైన వృత్తుల్లో వుంటే వారిబిడ్డలకు కూడ రిజర్వేషన్ వర్తించదు. తల్లితండ్రులు ఇద్దరూ పట్టభద్రులైతే వారికి కూడా రిజర్వేషన్ వర్తించదు. తల్లితండ్రులిద్దరిలో ఏ ఒక్కరూ ఆదాయం పన్ను, అమ్మకంపన్ను అసెస్సీలైనా వారికి కూడా రిజర్వేషన్ వర్తించదు.

తల్లికి లేక తండ్రికి లేక యిద్దరికీ లిఖిత పర్వాధారమైన భూమి 8 ఎకరాలకు పైబడినా, అందుతో సమానమైన ఆదాయం లభించే యితర భూమివున్నా, వారి బిడ్డలు కూడా రిజర్వేషన్ క్రింద ఉద్యోగాలు పొందటానికి అనర్హులు.

నిజమైన సామాజిక న్యాయం సాధించాలంటే చిన్నపరెడ్డి కమీషన్ చేసిన సూచనలను పరిశీలించటం ఎంతైనా అవసరం. రిజర్వేషన్‌ను ఏ ఒక్కకుటుంబానికీ రెండు తరాలకు మించి వర్తించరాదని శ్రీ మొహిత్‌సేన్ చేసిన సూచన కూడా పరిశీలించదగింది.

వెనుకబడిన కులాలకు ఈ పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించటంతోపాటు ఆర్థికంగా వెనుకబడినవారికైతం రిజర్వేషన్ కల్పిస్తే దేశం సమతా సమాజంవైపు పురోగమిస్తుందనటంలో సందేహంలేదు. (ఎడిటర్)

విశాలభారతం

భద్రతాదళసిబ్బంది 31మంది హతం

న్యూఢిల్లీ, ఆగస్టు 25:

గత మూడు నెలల్లో జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదులు 31మంది భద్రతాదళసిబ్బందిని చంపివేశారని హోంశాఖసహాయ మంత్రి శ్రీ .సుబోధ్‌కాంత్ సహాయ్ గురువారం లోక్‌సభలో చెప్పారు. ఈ ఏడాదిజూలై 31లోపుగానే ఉగ్రవాదులు 369 మందిని బలి తీసుకున్నారని ఆయన అన్నారు.

మే, జూలై మధ్యలో భద్రతాదళాలు పంజాబ్‌లో 506మంది ఉగ్రవాదులను, జమ్ముకాశ్మీర్‌లో 704 మంది ఉగ్రవాదులను నిర్బంధంలోకితీసుకున్నట్లు శ్రీ సుబోధ్ కాంత్ వివరించారు.

జనవరి, జూలై మధ్యకాలంలో పంజాబ్‌లో సంభవించిన బాంబుపేలుడు సంఘటనల్లో 62మంది చనిపోయారని, 297మంది గాయపడ్డారని ఆయన చెప్పారు.

కాశ్మీర్‌లో బాంబుప్రేలుళ్లు

శ్రీనగర్, ఆగస్టు 25:

కాశ్మీర్‌లోయలో గురువారం మూడు చోట్ల బాంబులు పేలాయి. తీవ్రవాదులు ఒకపాఠశాల భవనానికి నిప్పు పెట్టారు. ఈ సంఘటనలు తప్ప నగరమంతా ప్రశాంతంగా ఉంది. నగరపూట కర్ఫ్యును అధికారులు ఎత్తివేశారు.

జమ్ము-కాశ్మీర్ టూరిజమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన ఒక గుడిసెలో బాంబు ప్రేలుడు సంభవించింది. రాత్‌బాగ్ వద్ద జరిగిన మరో బాంబు ప్రేలుదులోకూడా పెద్దగా నష్టం వాటిల్లలేదు. అలోకాబాగమ వద్ద డ్రైనేజ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఒక భవంతిలో బాంబు ప్రేలింది. అయితే ఈ సంఘటనల్లో ఎవరూ గాయపడలేదు.

మహిళాకార్యకర్తలకు కాంగ్రెస్ జాతీయఅవార్డులు

భువనేశ్వర్, ఆగస్టు 25:

మహిళా కాంగ్రెస్ సంస్థను అభివృద్ధి చేయటానికి, నూతనంగా ఎక్కువమందిని చేర్చించినవారికి సంస్థ జాతీయ అవార్డులను ఇవ్వాలని అఖిల భారత మహిళా కాంగ్రెసు నిర్ణయించిందని అధ్యక్షులు శ్రీమతి కుముద్‌బెన్ జోషి తెలియజేశారు.

ఒరిస్సా ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ నిర్వహించిన "జాతీయసమగ్రత- మహిళలపై అత్యాచారాలు" అనే అంశంపై నిర్వహించిన రెండురోజుల సదస్సులో బుధవారం శ్రీమతి జోషి మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రకటించారు.

కువాయిట్‌ను విడిచివెళ్లిన మలేసియన్లు

కౌలాలంపూర్, ఆగస్టు 25:

కువాయిట్‌లోని మలేసియన్లు అందరూ ఆ ప్రాంతాన్ని విడిచివచ్చేశారు. అక్కడ ఉన్న రాయబారులు, దౌత్య కార్యాలయ సిబ్బందితో సహా అందరూ కువాయిట్ నుంచి వచ్చేశారని మలేసియా విదేశాంగశాఖ మంత్రివర్గం తెలిపింది.

కువాయిట్‌ను ఆక్రమించిన తరువాత ఇరాక్ అక్కడున్న దౌత్యకార్యాలయాలను ఆగస్టు 24వ తేదీలోపుగా మూసివేయాలని ఆజ్ఞాపించింది.

కష్టడీచావుతో పాటిల్ కుకష్టాలు



లాకప్ హత్యాదు నరసింహారాజు

మన దేశంలో లాకప్ మరణాలు సర్వసాధారణమైపోతున్నాయి. అయితే కర్నాటకలోని తుమ్కూరులో సంభవించిన యువకుని లాకప్ మరణం నెమ్మదిగా రాజకీయ వివాదంగా తయారవుతున్నది. వీరేంద్రపాటిల్ మంత్రివర్గానికి ఇదొక అగ్నిపరీక్షగా రూపుదిద్దుకొంటున్నది.

ఈ లాకప్ మరణం సంభవించి నెలరోజులు గడిచినప్పటికీ నిందితులైన ముగ్గురు పోలీసులను అరెస్టు చేయటం జిల్లా పోలీసు అధికారులు విఫలమయ్యారు. దానితో రాజకీయ కారణాల వల్లనే అరెస్టులు జరగలేదనే ఊహాగానాలు మొదలయ్యాయి.

కష్టడీలో నరసింహారాజు అనే యువకుడి మృతి కర్నాటక పోలీసులకు ఎదురుదెబ్బ అనటంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే రషీద్ హత్యకేసు అపఖ్యాతి నుండి బయటపడేందుకు కర్నాటక పోలీసులు ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ ఘటన జరిగింది. నిందితులను అరెస్టుచేసేందుకు డిటెక్టివ్ పోలీసులు రంగంలోకి దిగినప్పటికీ ఫలితం లభించలేదు.

తుమ్కూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ వి. శేఖర్, కానిస్టేబుల్‌లు భద్రయ్య, ప్రకాష్‌లపై ఈ కేసును పెట్టారు. నరసింహారాజును అక్రమంగా అరెస్టుచేసి, చిత్రహింసలకు గురిచేసి హత్యచేయటమే గాక సాక్ష్యాలను మాపీ చేసేందుకు ప్రయత్నించారనని వీరి ముగ్గురిపై నేరారోపణ జరిగింది. వీరు ముగ్గురినీ సస్పెండ్‌కూడా చేశారు. అయితే కేసు విచారణ ప్రారంభమైన వెంటనే వీరు ముగ్గురు అదృశ్యమయ్యారు. ఇప్పటివరకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతూనే ఉన్నారు.

అసలు నరసింహారాజు మరణం ఎలా సంభవించిందనే విషయాన్ని మొదట పరిశీలిద్దాం. జూలై 8 వ తేదిన ఇద్దరు పోలీసులు వచ్చి నరసింహారాజును తీసుకు వెళ్లారు. ఎందుకు తీసుకువెళ్తున్నారని చుట్టుపక్కలవారు ప్రశ్నించగా సంతకాలు తీసుకొని రాజును వదిలిపెడతామని పోలీసులు చెప్పారు. విల్లర దొంగతనాలతో రాజుకు అంతకు ముందు సంబంధాలు ఉన్నందున ఈ అరెస్టుపై అతని బంధువులు ఆందోళన చెందలేదు.

అయితే ఆరోజు సాయంత్రం వరకు రాజును పోలీసులు వదిలిపెట్టలేదు. అందుకని పొరుగింటి హనుమంతరామప్ప పోలీసు స్టేషన్‌కు భోజనం తీసుకు వెళ్లాడు. పోలీసులు హనుమంతప్పను రాజు దగ్గరకు వెళ్లనివ్వలేదు. ఇక అన్నం తీసుకురావద్దని కూడా హనుమంతప్పను పోలీసులు ఆదేశించారు. ఆ తర్వాత మూడు రోజులకు కూడా రాజు ఇంటికి తిరిగి రాకపోవటంతో బంధువులకు అనుమానం కలిగింది. విషయం తెలుసుకుందామని పోలీస్ స్టేషన్‌కు వెడితే అసలు రాజును తాము అరెస్టు చేయనేలేదని సబ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్ చెప్పటంతో అనుమానం మరింత బలపడింది.

స్కూటర్లు, ఇతర ద్విచక్ర వాహనాల చోరీతో రాజుకు సంబంధాలు వున్నాయి. ఈ చోరీలకు సంబంధించి ఐదు కేసులు కూడా పోలీసులు పెట్టారు. ఈ కేసులలో రాజుతో పాటు వినయ్ ఆనంద్, షబీర్‌అహ్మద్ అనే కుర్రవాళ్లు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులలో రాజును వదిలిపెట్టారు. అయితే తుమ్కూరులో కొద్దిగా పలుకుబడి గలవారి పిల్లలైన వినయ్, అహ్మద్‌లకు మాత్రం శిక్ష పడింది. బాలనేరస్థుల చట్టం ప్రకారం వారందరినీ వదిలిపెట్టారు. అయితే భవిష్యత్తులో నేరాలు చేసినట్లయితే కైలుశిక్ష తప్పదని చట్టం ప్రకారం వారిని హెచ్చరించారు.

మొత్తం నేరాలు రాజు చేసినట్లు ఒప్పించి మిగిలిన ఇద్దరి పేర్లు జాబితాలో లేకుండా చేసేందుకు పోలీసులపై గట్టి వత్తిడి వచ్చింది. షబీర్ అహ్మద్ తండ్రి డాక్టర్ బషీర్ అహ్మద్‌కు, వినయ్ ఆనంద్ తండ్రి శివానందస్వామిలకు స్థానిక కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యుడు షఫీ అహ్మద్‌తో మంచి సంబంధాలు ఉన్నాయి. అందువల్ల శాసనసభ్యుని ద్వారా పోలీసులపై వత్తిడి తీసుకువచ్చి ఉండవచ్చునని పోలీసులు అనుమానిస్తున్నారు.

రాజు అదృశ్యమైన నాలుగు రోజుల తర్వాత పోలీసులకు వ్యతిరేకంగా తుమ్కూరు జిల్లా కోర్టులో బందువులు కేసు పెట్టారు. చట్టవిరుద్ధంగా రాజును నిర్బంధించారని కేసు పెట్టగా, అసలు రాజు అనే వ్యక్తిని పోలీస్ స్టేషన్‌కే తీసుకురాలేదని తిలక్‌పార్క్ పోలీసులు వాదించారు. దీనితో దిక్కుతోచని రాజు బందువులు డిప్యూటీ పోలీస్ కమీషనర్‌కు, ఇంకా ఇతర పోలీస్ ఉన్నతాధికారులకు పిటిషన్‌లు పెట్టుకున్నారు. దానిపై సి. ఐ. డి. దర్యాప్తునకు పోలీసు అధికారులు ఆదేశించారు. ముగ్గురు పోలీసులను సస్పెండ్ చేసి, వారి అరెస్టుకు ప్రత్యేక బృందాన్ని పంపించారు.

కేసులు పెండింగ్‌లో లేనప్పటికీ అసలు రాజును పోలీసులు ఎందుకు తీసుకువెళ్లారనేది ఇప్పటికీ చిక్కు ప్రశ్నగానే ఉన్నది. అయితే మరో కేసులో నిందితుడైన మృత్యుంజయుడు అనే వ్యక్తి చెప్పిన విషయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. టౌన్ పోలీస్ స్టేషన్‌లో మృత్యుంజయుడు నిర్బంధంలో ఉన్నాడు. అతని కథనం ఇలా ఉంది. తిలక్‌పార్క్ స్టేషన్ నుండి టౌన్ పోలీస్ స్టేషన్‌కు జూన్ 11 న నరసింహారాజును తీసుకువచ్చారు. అక్కడ విపరీతంగా రాజును కొట్టారు. దెబ్బలకు తాళలేక ఆరోజు రాత్రంతా దాహం, దాహం అంటూ రాజు కేకలు వేస్తూనే వున్నాడు. అలా కేకలు వేస్తూనే మరుసటిరోజు ఉదయం రాజు చనిపోయాడు. చనిపోయిన రాజు శవాన్ని మృత్యుంజయుడు, మరో రలుగురు సహాయంతో వ్యాన్‌లోకి ఎక్కించి పోలీసులు తీసుకు వెళ్లారు. ఈ కేసుకు సహకారం ఆధారంగా వ్యాన్ డ్రైవర్ హాబీబుల్లా ఖాన్‌ను సి. ఐ. డి. పోలీసులు అరెస్టు చేశారు. మృత్యుంజయుడు చెప్పిన కథనాన్ని హాబీబుల్లాఖాన్ బృవీకరించాడు. పోలీసులు చిక్‌మగుళూరుకు తీసుకువెళ్లి రాజు శవాన్ని దాహించారు. శవంపై అనేక గాయాల గుర్తులు ఉన్నాయి.

త్రిపురలో మార్క్సిస్టుల అరాచకచర్యలు

అగర్తల, ఆగస్టు 25:

దక్షిణ త్రిపురజిల్లా గోండాచెర్రా సబ్‌డివిజన్‌లో సి.పి.ఎం. నాయకులు అలిందా త్రిపుర, త్రివాయన్ జమాతి యా నాయకత్వాన ఉగ్రవాదులమురా చురుకూగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు విద్యుచ్ఛక్తిశాఖ సహాయమంత్రి శ్రీ రబీంద్రదేవవర్మ చెప్పారు. ఆ ముఠా 71ఇండ్లు కూలగొట్టినట్లు తెలిపారు. ఆ ఇండ్లు లాంగ్లా సరిహద్దు బోల్‌ఖలీ ప్రాంతంలో వ్రత్యర్థివర్గానికి చెందినవి.

అమాకౌతల్ అనే పేరుతో వ్యవహరిస్తున్న ఆ ముఠా గ్రామస్థులను విద్వంసక్ష్యాంగా చికబాదారని, ముఖ్యంగా గిరిజనులను బెదరగొట్టడం వారి వుద్దేశ్యమని అన్నారు. ఈనెల 10న ఇదే ముఠా మారుమూల ప్రాంతంలోవున్న ఒకవంతెనను తగులబెట్టారు. ఇద్దరిని పోలీసులు అరెస్టుచేశారు. బి.ఎన్.ఎఫ్.కు హెచ్చరిక చేశామని, సీనియరు పోలీసు సివిల్ అధికారులు ఆ ప్రాంతంలో మకాం చేసి వున్నారని పోలీసులు చెప్పారు. శ్రీ దేవవర్మ ఆ ప్రాంతంలో పర్యటించారు. బాధిత కుటుంబాలకు శిబిరాలలో ఆశ్రయం కల్పించామని, వారి పునరావాసానికి ద్రవ్య సహాయం అందజేస్తామని చెప్పారు.

దేశరాజధానిలో రిజర్వేషన్ల వ్యతిరేకఆందోళన

న్యూఢిల్లీ, ఆగస్టు 25:

దేశరాజధానిలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆందోళన జరుపుతూ విద్యార్థులు రహదారులలో, ట్రాఫిక్‌ను నిలిపి వేయడంతో వేలాదిమంది దైనందిన జీవితానికి అంతరాయం కలిగింది. విద్యార్థులు డిల్లీట్రాన్స్‌పోర్ట్ బస్సులను హైజాక్ చేసి వాటిని రోడ్డుకు అడ్డంగా నిలిపి వేసి ట్రాఫిక్‌ను స్తంభింపచేశారు. విద్యార్థులు బస్సుల పైకప్పుపై ఎక్కి ప్రభుత్వానికి, మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్రభుత్వం రిజర్వేషన్లను ఉపసంహరించుకునేంతవరకూ తాము పోరాటాన్ని కొనసాగిస్తామని విద్యార్థులు అంటున్నారు.

కాశ్మీర్‌లో కల్లోలం పర్యాటకశాఖకు నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 25:

పర్యాటకశాఖ 1989 సంవత్సరానికి రు.2,456 కోట్ల విదేశీ వినిమయాన్ని ఆర్జించిందని పర్యాటకశాఖ సహాయమంత్రి శ్రీ సత్యపాల్ మాలిక్ గురువారం రాజ్యసభలో తెలిపారు.

కాశ్మీర్‌లో కల్లోల పరిస్థితి కారణంగా విదేశీ వినిమయంలో వచ్చిన నష్టాన్ని భర్తీచేయడం సాధ్యంకాదని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ మాలిక్ చెప్పారు. 1989 సంవత్సరంలో కాశ్మీర్‌లో 67,762 మంది విదేశీయులు పర్యటించగా, ఈ ఏడాది కాశ్మీర్‌ను సందర్శించిన విదేశీ పర్యాటకులు 1,896 మంది మాత్రమేనని ఆయన చెప్పారు.

దిగజారుతున్న లెఫ్ట్‌ఫ్రంట్ పలుకుబడి

గురువారం నాడు కలకత్తా బంద్ వ్యూహించని రీతిలో విజయవంతం కావటంతో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వం ప్రజాదరణను కోల్పోతున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనాలు చేస్తున్నారు. కొన్ని కీలక రంగాలలో లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభుత్వ వైఫల్యాలు సి.పి.ఎం. పనితీరు పట్ల ప్రజలు వ్యక్తం చేసిన అసమ్మతికి బంద్ విజయవంతం కావటం ఒక నిదర్శనమని చెబుతున్నారు. అంతేగాక ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలలో రిగ్గింగ్ జరిగిందనే కాంగ్రెస్ (ఐ) ఆరోపణ వాస్తవమని బంద్ రుజువు చేస్తున్నది.

వాస్తవానికి బంద్ విజయవంతం చ

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

భుక్తంకాని హక్కు

కృష్ణా మిగులు జలాల వివాదం ముదురుతున్నది. మరి పదేళ్లపాటు మిగులు జలాలపై మనకున్న ఎదురులేని హక్కును ఎగువ రాష్ట్రాలు రెండూ హరించజూస్తున్నాయనే అభిప్రాయం బలపడుతున్నది. వివాద పరిష్కారానికి మొన్నటి మైసూరు సమావేశం సూచించిన నాలుగు ప్రత్యామ్నాయ సూత్రాలూ బచావత్ ట్రిబ్యునల్ మిగులు జలాలపై మనకిచ్చిన గుత్తాధిపత్యాన్ని గుర్తించడమే లేదు. పదేళ్ల వరకు ఆగకుండా ఇప్పుడే జలాల పునః పంపిణీ జరగాలనడం మనకున్న హక్కును కాలరాయడమే తప్ప ఇంకొకటి కాదు. కాని, మిగులు జలాలపై మనకున్న హక్కు వాస్తవంలో భుక్తంకావడంలేదనే సంగతిని కూడా ఇక్కడ మరచిపోరాదు. మిగులు జలాలను బచావత్ మనకు ప్రసాదించి ఇప్పటికప్పుడే పదేళ్లుదాటి పోయింది. ఇంతవరకూ వాటిని మనం వినియోగించుకున్న పాపాన పోలేదు. వచ్చే పదేళ్లలో కూడా మిగులు జలధారా ప్రాజెక్టుల నిర్మాణాన్ని గట్టిగా మనం చేపట్టగలమన్న నమ్మకం లేదు. తీరా ప్రాజెక్టులు చేపట్టి పూర్తి చేసే సమయానికి వాటిపై మనకు హక్కు పునస్సమీక్షకు నిలబడవలసి వస్తుంది. అందుచేత మిగులు జలాలపై మన హక్కు అనేది శాశ్వతమయినది కాదు. అలాగని దానిని వదులు కోవడమో, లేక రాజీ పడడమో తగనిపని.

కృష్ణలో 300 టి.ఎం.సి.ల పైచిలుకు మిగులు జలాలుంటాయని బచావత్ అంచనగా కట్టారు. తెలుగుగంగ ద్వారా మన రాష్ట్రంలోని అనావృష్టి పీడిత భూములకు వాడదలచుకున్న మిగులు జలాలు కేవలం 14 టి.ఎం.సి. లే. ఈ 14 టి.ఎం.సి.లే ఆ ప్రాజెక్టును తీవ్రవివాదంలో పడవేశాయి. ఆపాటి మిగులు జలాల కారణంగానే ఆ ప్రాజెక్టు గత ఏడేళ్లుగా కేంద్రం అనుమతికి పాత్రంకావడం లేదు. బచావత్ ట్రిబ్యునల్ స్పష్టంగా మిగులు జలాలను మనకే దాఖలు పరచిందని ఎన్నిసార్లు ఎంతగా గొంతుచించుకున్నా కేంద్రం చొరవ తీసుకుని ప్రాజెక్టుకు ఆమోదముద్ర వేయడం లేదు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఒకానొక సందర్భంలో మనవాదనలో వసఉన్నదని అంగీకరించారు కూడా. అయినా తెలుగుగంగకు మోక్షం లభించలేదు. ఈలోగా దానివ్యయం రెట్టింపు అయిపోయింది. నిధుల కొరతలో ప్రాజెక్టుపనులు నత్తనడక నడుస్తున్నది. మిగులు జలాలపై ఏప్రాజెక్టును తలపెట్టినా దానికి ఇదే గతి పడుతుందనే సంగతి వాస్తవం.

రాజీవ్‌గాంధీ ప్రభుత్వం అప్పుడు మన రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశంపై దాని అధినేత ఎన్.టి. రామారావుపై కక్షతో తెలుగు గంగకు అనుమతి నిరాకరించిందనుకుందాము. ఇప్పుడు కేంద్రంలో ప్రభుత్వం మారింది. నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం స్వపర భేదం చూపకుండా వ్యవహరిస్తున్నదనే అభిప్రాయం కూడా ఏర్పడుతున్నది. మరి తెలుగు గంగ విషయంలో కూడా కేంద్రం చొరవ తీసుకుని బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు దానికి అనుమతిని జరూరుగా మంజూరు చేయవచ్చును కదా. ఆ మేరకు రాష్ట్రంలోని కాంగ్రెసేతర పక్షాలు దానిమీద ఒత్తిడి కలిగించవచ్చుకదా.

బచావత్ తీర్పుకు భిన్నంగా మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలు తెలుగుగంగను అడ్డుకుంటున్నాయనేది వాస్తవం. మిగులు జలాలపై మన హక్కును అవిశ్రాంతంగా నవాలు చేస్తున్నాయనేది కూడా నిజం. అయితే వాటి వైఖరిని ఖండించి బచావత్ ట్రిబ్యునల్ తీర్పు సక్రమంగా అమలు అయేటట్టు చూసేనాథుడే కరువయ్యాడు. ఈ పరిస్థితిలోనే ఎగువ రాష్ట్రాలతో చర్చల ద్వారా, సామరస్యంగా వివాదాన్ని పరిష్కరించుకుని, తెలుగు గంగకు అనుమతి పొందాలనే ఆరాటం డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వానికి కలిగింది.

అయితే ఈ చర్చలలో కూడా ఎగువ రాష్ట్రాలు రెండూ మిగులు జలాలలో తక్షణ వాటాకోసం తహ తహను వ్యక్తం చేశాయని రూఢి అవుతున్నది. మైసూరు సమావేశం విడుదల చేసిన నాలుగు సూత్రాలను తరచి చూస్తే అదే విషయం బోధపడుతుంది. ఒక్క తెలుగు గంగ కోసం మిగులు జలాలలో ఇప్పుడే వాటికి వాటా పంచి ఇవ్వకతప్పని వాతావరణం ఈ చర్చలలో గోచరించింది. మిగులు జలాలపై హక్కును వదులుకునేదిలేదని డాక్టర్ చెన్నారెడ్డి పదే పదే స్పష్టం చేసినప్పటికీ మైసూరు చతుస్సూత్ర సముచ్చయంలో అది ప్రతిఫలించలేదు. అందుచేత వ్యవహారం మనకు ప్రతికూలమయిన పంథాలోకి మళ్లుతున్నదనే భయం కొన్ని వర్గాలలో అంకురించడం సమంజసమే. అయితే అటు చర్చల ద్వారా ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో పరిష్కారం వెతకనూలేక, ఇటు కేంద్రం అండదండలు పొందనూ లేక తటస్థంగా ఊరుకుని కుంటుతూ కునుకుతూ తెలుగుగంగ పనులు కొనసాగిస్తే ఆ ప్రాజెక్టు ఎన్నిటికి పూర్తి అయ్యేను. అందుచేత ప్రభుత్వం, ప్రతిపక్షాలు కలిసి తెలుగు గంగకు కేంద్ర నుంచి సంపూర్ణమయిన అనుమతి పొందే విషయం పైన, మిగులు జలాలపై మన హక్కును వినియోగంలోకి తెచ్చుకునే విషయం పైన సత్వరమే ఒక వ్యూహాన్ని రూపొందించాలి. ఇదేదో కేవలం కాంగ్రెస్ ముఖ్యమంత్రుల మధ్య తేలవలసిన అంశంగానే పరిగణించి అటు కేంద్రాన్ని ఇటు రాష్ట్రంలోని కాంగ్రెసేతర పక్షాలను దూరంగా ఉంచడం వల్ల రాష్ట్ర ప్రజలకు కీడు కలిగే ప్రమాదం కనుపిస్తున్నది.

కొన్ని ప్రతిపక్షాలు కోరుతున్నట్టు ఈ సమస్యపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వ తక్షణ కర్తవ్యం.

మిగులు జలాలు మనవేనని పదేపదే ప్రకటించుకొన్నందువల్ల ఫలితం లేదు. బిడ్డనోటికందని మాతృస్తన్యం ఎంత మధురమయినదైతే ఏమి ఫలం? ట్రిబ్యునళ్ల తీర్పులు కూడా వివాదంలో పడిపోయి ప్రాజెక్టులకు గ్రహణం పడుతున్న పరిస్థితి అత్యంత శోచనీయం. ఎగువ రాష్ట్రాలు రెండూ మన తెలుగుగంగను సాకుగా తీసుకుని మిగులు జలాలలో వాటా ఇప్పుడే కొట్టేద్దామనుకుంటున్నాయనే అభిప్రాయం రాష్ట్ర ప్రజలలో బలపడుతున్నది. ఈ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం తన వ్యూహాన్ని సవరించుకోవలసి ఉంది.

ఆకస్మిక ఎన్నికలు నేడా - రేపా?

(గత సంచిక తరువాయి)

అయితే నేషనల్ ఫ్రంట్‌గాని, ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌గాని ఆకస్మిక ఎన్నికలను కోరుతున్నారా? అలా భావించేందుకు ఆధారాలున్నాయా?

నిజానికి రాజకీయ పరిణతి, పరిశీలన గలవారెవరూ దురాశతో అయితే తప్ప యిలాటి అభిప్రాయానికి రాలేరు. 'ఒకే పార్టీ ఒకే నాయకుడు' కాని ఏ రాజకీయ పార్టీ అసాధారణ పరిస్థితులలో తప్ప ఆకస్మిక ఎన్నికలను కోరదు. ముఖ్యంగా భాగస్వామ్య పక్షాలలో ప్రధానమయిన జనతాదళ్ అంతఃకలహాలతో నివురుగప్పిన నిప్పువలె రగులుతూ ఉండగా అది ఆత్మహత్యా సదృశమే అవుతుంది. ఇక వ్యక్తిగతంగా ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ఆకస్మిక ఎన్నికలను అనుసంధించి పార్టీలో, ప్రభుత్వంలో తన మార్గం నిష్కంటకం చేసుకోగోరుతున్నారా అంటే, అలాటి ఊహకయినా ఆస్కారంలేదు. ఆకస్మిక ఎన్నికలు జరిగి ఫలితాలు తేలేసరికి కాంగ్రెసు పార్టీమాట అలా ఉంచినా ఫ్రంట్‌లోని భాగస్వామ్య పార్టీలూ, దాని మిత్రపక్షాలూ ఎవరెన్ని స్థానాలు కైవశం చేసుకువస్తారో, ఎవరి బలాధిక్యత ఏమిటో ఇప్పుడు ఊహించడమే కష్టం. కాగా, జనతాదళ్ పైతం ఆకస్మిక ఎన్నికల సమరానికి మొహరించవలసివస్తే రెండు లేదా మూడు ప్రధాన వాహినులుగా ఒకటి వొకటి ఒరుసుకుని ఆ సమరం సాగించవలసి ఉంటుంది. అంతిమ ఫలితాలలో శ్రీ చంద్రశేఖర్, దేవీలాల్, ప్రధాని- ఇత్యాది ఎవరి పరిస్థితి, బలమూ ఏమిటో ఎవరూ చెప్పలేరు. ఎనిమిది మాసాల పాలనాక్రమంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వమూ, ప్రధాని శ్రీ వి.పి. సింగ్ సాధించిన విజయాలు, నిరూపించుకున్న చిత్తశుద్ధి నిజాయితీ ఎంతటిదయినప్పటికీ ప్రజలలో పెంచుకున్న ఆ ప్రతిష్ఠను దిగ్రమింగుతూ ధరలూ - ద్రవ్యోల్బణం, కాశ్మీర్ సమస్య, మరి రెండు మాసాలలో రగలనున్న రామజన్మభూమి రగడ వుండనే వున్నాయి. వీటికి తోడుగా దేవీ-చౌతాలా ఉదంతాలూ, రాజీనామా ప్రహసనాలతో నేటి నేషనల్ ఫ్రంట్‌ను సమర్థిస్తున్న వారు సైతం 'జనతా ప్రభుత్వంనాటి పరిస్థితి పునరావృతం కాకమానదా అన్న అనుమానాలకు బలంగా లొంగిపోవలసి వస్తున్నది. అవినీతి, అసమర్థ ప్రభుత్వాలనేకాదు అస్థిర ప్రభుత్వాన్ని కూడా మన వోటర్లు ఆమోదించలేరు. ఇవన్నీ కలిసి, తిరిగి నేషనల్ ఫ్రంట్ విజయాన్నీ, ఫ్రంట్ గెలుపొందినా ప్రధానిగా తిరిగి శ్రీ సింగ్ ఎన్నికను చాలా సందేహాస్పదంగానే మిగుల్చుతున్నాయి. కనుకనే ఆకస్మిక ఎన్నికల కొరివితో శ్రీ సింగ్‌గాని, ఆయన నాయకత్వం వహిస్తున్న ఫ్రంట్ ప్రభుత్వంగాని తల గోకుకోదల చడంలేదు.

నిజానికి శ్రీ వి.పి. సింగ్ ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకండా పరిస్థితులు ఆకస్మిక ఎన్నికలవేపే కనుక నెట్టుకవెళ్లేటయితే పరిస్థితి ఎలా వుంటుంది?

అంతః కలహాలతో, నాయకత్వం స్పర్థతో అతలాకుతల మవుతున్న జనతాదళ్ పార్టీ నేషనల్ ఫ్రంట్‌కు 'సారథ్యం' వహించవలసి వుంటుంది. రాజకీయ విషయజ్ఞుల లెక్కప్రకారం దేవీలాల్-చంద్రశేఖర్‌లు ఇప్పుడు లోక్‌సభలో జనతాదళ్‌కున్న స్థానాలలో కనీసం 40 స్థానాలలో ఓట్లు చీల్చి ఫలితాలను తారుమారు చేయగల్గుతారు.

గత నవంబరు ఎన్నికల్లో నేషనల్ ఫ్రంట్ భాగస్వామ్య పార్టీలు సాధించుకున్న స్థానాలలో అత్యధిక స్థానాలు కేవలం కాంగ్రెస్ 'వ్యతిరేక' ఓటువల్ల గెలుచుకున్నవే కాని, జనతాదళ్ లేదా దాని భాగస్వామ్య పార్టీలవల్ల ప్రజల గాఢాభిమానంతో గెలుచుకున్నవి కావన్నది ఆనాడే స్పష్టమయింది. ఐక్య సంఘటనగా ఐదేళ్ళూ అధికారాన్ని కొనసాగించలేక మధ్యంతర ఎన్నికలను ఆశ్రయించిన ఫ్రంట్‌వంటి అస్థిర రాజకీయ, సంఘటనవల్లగాని, నాయకత్వం స్పర్థలతో నిలువునా వెన్నుపోట్లు పొడుచుకుంటున్న దళ్‌మగాని ఓటర్లు విశ్వసించలేరు. దేశం నేడున్న పరిస్థితులలో అసలువారు మధ్యంతర ఎన్నికలనే కోరుకోడం లేదు. కాంగ్రెస్ (ఐ)కి ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ అధికారపడగ్గది కాదనే దీని అర్థం. కనుకనే అలాటి ఎన్నికలు నేషనల్ ఫ్రంట్ దాని భాగస్వామ్య పార్టీలకు భారీనష్టాలతోను కాంగ్రెస్ (ఐ)కి లాభదాయకంగానూ ముగుస్తాయి.

ఎన్నికలే జరగవలసివస్తే అది వచ్చే ఏడాది జనవరి-ఫిబ్రవరి మాసాలలోనే జరుగవలసి ఉంటుంది. ఫిబ్రవరినాటికి నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి వచ్చి 15 మాసాలు పూర్తి అవుతుంది. ఏ పార్టీకయినా తన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చడానికిగాని, ప్రజల ఆశలు ఏ కొంతయినా ఈడేర్చడానికిగాని యిది చాలిన సమయం కాని మాట నిజమే. అయితే ప్రజలు ఆశాభంగం చెందడానికి, అసంతృప్తి, వైరాగ్యం చెందడానికి ఈ సమయం ఎక్కువే, సరిగా అప్పటికి అదే ఒక రూపుదిద్దుకుంటుంది. మరో పక్కదేశంలో ప్రజల జీవన పరిస్థితులూ, శాంతి భద్రతలూ, కాశ్మీర్ సమస్య అప్పటికి మరింత ముదురవన్న సూచనలు ఏమాత్రం లేవు. కాగా అక్టోబరు 30 రామజన్మ భూమి వివాదం ఉభయ తారకంగా, ప్రజామోదకరంగా పరిష్కరించలేకపోతే పరిణతి చెందిన పరిపాలనా దక్షుడుగా, పాలనా విధానాలు, పార్లమెంటరీ పద్ధతులూ చిత్తశుద్ధితో నిష్పాక్షికంగా పాటిస్తున్న నాయకుడుగా ప్రధానికి లభిస్తున్న మధ్య తరగతి - మేధావర్గాల విశ్వాసం సైతం చెదరవచ్చు.

ఇవన్నీ ఇలా ఉంచితే ఆకస్మిక మధ్యంతర ఎన్నికలే తథ్యమయితే కాంగ్రెస్ (ఐ)కి మాత్రమేకాక భారతీయ జనతాపార్టీకి కూడా ఆశలు రేగడం సహజమే. గత నవంబరు ఎన్నికలలో సాధించిన విజయాలను స్థిరం చేసుకుని అది ముందుకు పోవడానికి తీవ్రమయిన కృషి జరుపుతూనే వుంది. మళ్ళీ ఎన్నికలు జరిగితే దాని ఆశలూ, అంచనాలూ ఇప్పటి దాని స్థితికి రెట్టింపులుగా వుండడం ఆశ్చర్యకరం కాదు దాని ఫలితంగా అనేకచోట్ల బిజెపి సొంత అభ్యర్థులను రంగంలో నిలపడం అనివార్యం. అంటే ముఖాముఖీ పోటీలు తగ్గి, ముక్కోణపు, బహుముఖ పోటీలు పెరుగుతాయి. విజానికి గత నవంబరు ఎన్నికలలో కాంగ్రెస్ (ఐ) పరాజయానికీ, ప్రతిపక్షాల విజయానికీ కారణమయినవి ముఖాముఖి పోటీలే. ఆ సమయం.

మొత్తం లోక్ సభ స్థానాలలో 65 శాతం స్థానాలలో ముఖాముఖి పోటీలే జరిగాయి. నేషనల్ ఫ్రంట్‌ను అధికారంలోకి తెచ్చినదీ, బి.జె.పి. తదితర పార్టీలకు లాభించినదీ ఈ పరిస్థితే. కాని మధ్యంతర ఎన్నికలే జరిగితే ఈ పరిస్థితి యిలా వుండదు. ఏతావాతా జరిగేది కాంగ్రెస్ (ఐ) అత్యధిక స్థానాలు, కానట్లయితే, ఇప్పటికన్నా అధికస్థానాలు సాధించడం ఖాయం.

కనుకనే ఇప్పుడున్న పరిస్థితులలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌గాని, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంగాని ఆకస్మిక ఎన్నికలు కోరడంలేదనే చెప్పాలి.

ఆకస్మిక ఎన్నికలు రావడమే జరిగితే అది ఉద్దేశపూర్వకంగా కాక, జనతాదళ్ అంతర్వైరుధ్యాలూ, వెన్నుపోటుల ఫలితంగానేనన్నది స్పష్టం.

-జి.వి.ఎల్. నరసింహారావు

శవంతో జవాబు

కువైట్‌ను అలహాకా పట్టి గొంతులో వేసుకు గుటుక్కున మింగేసిన ఇరాకీ అధినేత సద్దామ్ హుస్సేన్ క్రౌర్యానికి ఇది నిన్నటి జాబిలా.

గూఢచారి కార్యకలాపాల నేరం మోపి బ్రిటిష్ జర్నలిస్టును ఇరాక్ అధినేత అతి క్రూరంగా వధించి వేశాడు. అందుకు అసమ్మతి తెలిపిన బ్రిటిష్ ప్రభుత్వానికి జవాబుగా ఇదిగో.... ఈ పెట్టెలో అతని శవాన్ని రవాణా చేసాడు!?

పాత్ర ఒకటే నటులు మాత్రం 70 మంది

ప్రపంచ సినిమారంగంలో ఎక్కువ సినిమాలలో కనిపించిన పాత్రధారి జాక్ పాల్మర్. నర్ ఆర్థర్ కానన్ డైల్ సృష్టించిన ఈ పాత్రను డెబ్బయి మంది నటులు మాట పొంజి దీనిని తెరపై పోషించారు.

ఆనంద్ అమృత్‌రాజ్ విశిష్టత

టెన్నిస్‌లోని డేవిస్ కప్ పోటీలలో ఆనంద్ అమృత్‌రాజ్ భారత దేశానికి ఇరవై సంవత్సరాల పాటు ప్రాతినిధ్యం వహించి, రికార్డు సృష్టించారు. అలాగే మన దేశంలోని టెన్నిస్ క్రీడాకారులలో చిన్న వయసులోనే డేవిస్ కప్ పోటీలో ఆడిన మనిషి కూడా ఆనంద్‌కే చెందుతుంది. ఇతను తన పదహారవ ఏట డైరిస్ ముఖర్జీతో కలసి శ్రీలంకపై డబుల్స్ పోటీలో ఆడారు.

'బంధవిముక్తుడైన భారత ప్రధాని'

ప్రపంచంలో ప్రజాస్వామ్య విధానాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్న దేశాల్లో భారతదేశం అగ్రగామి అనే విషయంలో సందేహానికి తావులేదు. స్వాతంత్ర్యోద్యమ అనంతర నేపథ్యంలో భారత జాతీయ నాయకులు రాజ్యాంగ నిర్మాతలు భారతదేశానికి పార్లమెంటరీ ప్రభుత్వ విధానమే వరైనదని భావించి భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ విధానాన్ని అవలంబించే విషయంలో మనం బ్రిటిష్ వారసత్వ ప్రభావానికి గురయ్యాము.

పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో శాసనసభ, కార్యనిర్వాహకవర్గం, పటిష్టమైన ప్రతిపక్షం, సమర్థమైన నాయకత్వం, పార్లమెంటరీ విలువలు, సంప్రదాయాలవల్ల గౌరవం మొదలైనవి ఒక ఎత్తైతే, ప్రధానమంత్రి ప్రాముఖ్యం మరొక ఎత్తు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్లమెంటరీ ప్రభుత్వ జయాపజయాలు ప్రధానమంత్రి శక్తి యుక్తులపైన ఆధారపడి ఉంటాయని చెప్పడం అతిశయోక్తి కాదు,

ఈ ప్రభుత్వ విధానంలో ప్రధానమంత్రికి ఇతోధికమైన ప్రాముఖ్యం ఉంటుంది. ఆయన బహువిధాలైన విధులను నిర్వహిస్తుంటాడు. మంత్రివర్గ నిర్మాణం, శాఖల కేటాయింపు, శాఖల్లో మార్పులు చేయడంవంటి విషయాల్లో ప్రధానమంత్రి అధికారానికి తిరుగులేదు. ఆయన పార్లమెంటులో అధికార పార్టీ నాయకుడు, సభానాయకుడు, దేశాధినేత, దేశ ప్రజల ఆశలు ఆశయాలకు ప్రతీక, అంతర్జాతీయ రంగంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించే వ్యక్తి. సభా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని కార్యక్రమాల ప్రాముఖ్యాన్ని పెంచి సభా కార్యక్రమాలకు వన్నెతెచ్చే వ్యక్తి. పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో ప్రధాన మంత్రి మకుటంలేని రాజు. ఈ వ్యవస్థలో ఇతనికి మించిన ప్రాముఖ్యంగల పదవి మరొకటిలేదని నిర్వివాదాంశము.

స్వాతంత్ర్యానంతరం భారతదేశము ఇప్పటివరకు ఏడుగురు ప్రధాన మంత్రులచే పాలింపబడినది. గత 43 సంవత్సరములుగా భారత ప్రధానులుగా పనిచేసిన నాయకుల చేతుల్లో పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థలు, విలువల తీరు తెన్నులు వివిధమైన ఆదరణకు నోచుకున్నాయనే విషయాలను పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా వుంది.

వలస వ్యతిరేకోద్యమంలో ప్రధాన పాత్ర వహించిన జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర భారత ప్రథమ ప్రధాన మంత్రిగా బాధ్యతను స్వీకరించాడు. ఆకాలంలో ఆయన నాయకత్వానికి తిరుగులేదు. అయినప్పటికీ నెహ్రూ ప్రజాస్వామిక భావాలుకల వాడయినందువల్ల ప్రధానమంత్రి పదవి, హోదా, అంతస్తు, గౌరవం కాపాడటంతో పాటు పార్లమెంటరీ సంప్రదాయాలను కాపాడటానికి నిరంతరం కృషి చేశారు.

నెహ్రూ అనంతరం స్వల్పకాలమే దేశప్రధాని పదవిని నిర్వహించిన శాస్త్రికూడా ప్రజాస్వామ్యంలో నైతిక విలువలను కాపాడటంతోపాటు, ప్రధానమంత్రి పదవికి వన్నె తెచ్చే విధంగానే పరిపాలనా బాధ్యతలను నిర్వహించారు. పార్లమెంటరీ ప్రభుత్వంలో "సమానుల్లో ప్రథముడు" అనే అంశాన్ని పాటించాడు.

భారత ప్రధానుల్లో అత్యంత వివాదాస్పదమైన, అనూహ్యమైన విప్లవాత్మక నిర్ణయాలు గైకొన్న ఘనత శ్రీమతి ఇందిరాగాంధీకే దక్కుతుంది. ఆమె ప్రధానమంత్రిత్వ కాలంలో పార్లమెంటరీ వ్యవస్థ స్వరూప స్వభావాలు తీవ్ర ప్రమాదానికి గురి అయ్యాయి. ప్రధాన మంత్రి పదవి ఉచ్చస్థితిని అనుభవించిన దశగా ఆమె పాలనా కాలాన్ని వర్ణించవచ్చు. ఆమె తన పాలనలో భారత పార్లమెంటరీ ప్రభుత్వాన్ని "ప్రధాన మంత్రిత్వ ప్రభుత్వం"గా మార్చి వేసిందని చెప్పడంలో సందేహం లేదు. పార్లమెంట్, మంత్రి వండలి, ప్రతిపక్షం అనేక ఇతర వ్యవస్థలు ఆమె నిర్లక్ష్యానికి గురైనాయి. అనేక ముఖ్యమైన సమావేశాలకు హాజరు కావడంవల్ల ఆమె శ్రద్ధ చూపలేదు. విధాన నిర్ణయంలో మంత్రి మండలి,కనీసం కాబినెట్‌తో సంప్రదించే నియమాన్ని కూడా పాటించలేదు. ఆమె, ఆమె అత్యంత సన్నిహిత వర్గమే విధాన నిర్ణయం, పాలనలో ప్రముఖ పాత్ర వహించేవారు. ఆమె అభిప్రాయాన్ని వ్యతిరేకించడం అనేది అసాధారణ విషయంగా భావింపబడిన రోజులవి. ఈ ఏకచ్ఛత్రాధిపత్య పాలన పరిపూర్ణ ఫలితమే స్వాతంత్ర్యానంతరం రాజకీయాల్లో కాంగ్రెస్ పరాజయం. ఆ పరాజయ పునాదులపై నిర్మించబడిన భవనమే జనతా ప్రభుత్వం.

మొరార్జీదేశాయ్ ప్రధానమంత్రిత్వ కాలంలో ప్రజాస్వామ్య విధివిధాన అమలుపట్ల అత్యంత శ్రద్ధ చూపడం జరిగింది.

అంతః కలహాలవల్ల మూన్నాళ్ల ముచ్చటగా జనతాపాలన మారినప్పటికీ, పార్లమెంటరీ ప్రభుత్వ స్వభావం, ప్రధాని హోదా గౌరవాలకు ఎటువంటి హాని జరగలేదు. తదనంతరం రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రధాని పదవినలంకరించిన రాజీవ్‌గాంధీ తన తాత, తల్లి నిర్వహణాశైలిని తూ. చ. తప్పకుండా అనుసరించక తనదైన ప్రత్యేక శైలిలో పాలనా భారాన్ని నిర్వహించాడు. కావలసినంత మెజారిటీ ఉండటంవల్ల జాతీయ, అంతర్జాతీయ రంగాలకు సంబంధించిన అనేక ముఖ్యమైన నిర్ణయాలు గైకొన్నాడు. దేశ ప్రజలందరి ఆశయాలకు ప్రతీకగా భావింపబడినాడు. కాని పార్లమెంటరీ సాంప్రదాయాలు కొన్ని ఈయన పాలనలో కాలరాయబడినాయి. సమావేశాలకు హాజరుకావడంపట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించడంలో మాత్రం తల్లిని మించిన తనయుడనిపించుకున్నాడు. భారత రాజకీయాల్లో అత్యంత ఆసక్తికరమైన విషయంగా పరిణమించిన "బోఫోర్స్ కుంభకోణం" అనంతర రాజకీయ వాతావరణంలో కాంగ్రెసు (ఐ) పార్టీ నైతిక పునాదులు ప్రశ్నించబడటంతో తొమ్మిదవ సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ రాజీవ్ నాయకత్వంలో మరోసారి పరాజయాన్ని చవిచూడవలసి వచ్చింది.

తొమ్మిదవ సాధారణ ఎన్నికల తర్వాత వి. పి. సింగ్ నాయకత్వంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పాటైంది. ప్రజలు మార్పుకోసం వేసిన ఓటు ఫలితంగా లభించిన పదవితోపాటు నూతన ప్రభుత్వం అనేక సమస్యలను కూడా వారసత్వంగా పొందింది. అస్సాం, పంజాబ్, రామజన్మభూమి, బాబ్రిమసీద్ తదితర సమస్యలు పైకోవకు చెందినవి. ఇతర పార్టీల మద్దతుతో ప్రభుత్వం నడపవలసి రావడమేకాక దేశానికి ప్రతిపక్ష పార్టీలు కూడా స్థిరమైన ప్రభుత్వాన్ని అందించగలవని నిరూపించవలసిన గురుతర బాధ్యతను కూడా పైనవేసుకొనవలసి వచ్చింది. ప్రజలు ప్రతిపక్షాలకు మళి అవకాశం ఇచ్చినందువల్ల ఈసారికూడా తప్పిదం జరిగినట్లయితే, మళ్ళీ దేశంలో ప్రతిపక్ష పార్టీల భవితవ్యం ప్రశ్నార్థకమయ్యే ప్రమాదమున్నది. ఈ బాధ్యతలన్నీ సమర్థంగా నిర్వహించాలంటే ప్రధానమంత్రి వ్యవహార సరళిపై ఎటువంటి ప్రతిబంధకాలుండరాదు. ఆయనకు కార్యనిర్వహణ స్వేచ్ఛ అవసరం. స్థిరమైన ప్రభుత్వాన్ని ప్రజలకందించే ఉద్దేశంతో పార్టీలోని పెద్దలను కొంతమందిని తృప్తిపర్చేందుకుగాను రాజ్యాంగేతర వ్యవస్థ అయిన ఉప ప్రధాని పదవిని పార్టీ ప్రయోజనాల దృష్ట్యా రూపొందించడం జరిగింది. అపన్ని తృప్తి పర్చేందుకు ఇచ్చిన పదవితో తృప్తి చెందని ఉపప్రధాని, తన కుమారుడి పదవి విషయాన్ని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వ రాజకీయాలకు ముడిపెట్టడం చాలా శోచనీయయిన విషయం. ఇంతేకాక పార్లమెంటు ప్రభుత్వ ప్రాథమిక సూత్రాలైన సమిష్టి బాధ్యత సూత్రాన్ని విస్మరించిన ఉపప్రధాని ప్రవర్తనకూడా కొంతవరకు ప్రధానికి ఒక సమస్యగా పరిణమించినది. బర్తరఫ్ కంటే ముందు అనేక వివాదాస్పదమైన ప్రకటనలు ఉపప్రధానిచే చేయబడినాయనే విషయాన్ని గమనించాలి. వీటిలో అనేక ప్రకటనలు ప్రభుత్వ భవితవ్యాన్ని గురించి ప్రజల్లో అనుమానాన్ని రేకెత్తించేవిగా కూడా ఉన్నాయి. అయినప్పటికీ ప్రధాని దాదాపు మౌనంగానే ఉంటూ వీటన్నిటినీ గమనించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితిని ఇంతకుముందు ఏ ప్రధానికూడా ఎదుర్కోలేదు. కాని ఈ పరిస్థితి పార్లమెంటరీ ప్రభుత్వంలో ప్రధానమంత్రి హోదా, అంతస్తు తగ్గించేదిగావుంది. ఇటువంటి తరుణంలో నేషనల్ ఫ్రంట్‌లో ఏర్పడిన సంక్షోభం అనంతరం ప్రధానమంత్రి తీసుకున్న 'బర్తరఫ్' నిర్ణయంపట్ల అన్ని పార్టీల మద్దతుతోపాటు దేశంలోని ప్రజలందరికూడా ప్రధాని నిర్ణయాన్ని హర్షించారు. ప్రధాన మంత్రి తీసుకున్న చర్య అనివార్యం. ప్రధానిహోదా, అంతస్తును కాపాడడానికి లేక పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ స్వరూపాన్ని, సమతౌల్యాన్ని కాపాడడం కోసం కూడా ఇది తప్పనిసరి అయింది. భారత రాజకీయాల్లో ప్రతిపక్షపార్టీల భవితవ్యంకోసం ఎంత ఓరిమి వహించినప్పటికీ అది అవధులను దాటినప్పుడు మాత్రం చర్య కుపక్రమించడం అనివార్యమనే విషయాన్ని పై సంఘటన విశదపరుస్తున్నది.

ప్రస్తుతం వి. పి. సింగ్ భారత ప్రధాని పదవికి, పార్లమెంటరీ ప్రభుత్వంలో తనదైన స్థానాన్ని సముపార్జించటంలో కృతకృత్యులయ్యారని చెప్పవచ్చు. ఇకనైనా తన దృష్టిని పార్టీ అంతర్గత విషయాలనుంచి పరిపాలనవైపు మళ్ళించి దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే తద్వారా పార్లమెంటరీ ప్రభుత్వ విధానంలో మంత్రిని అంతర్గత కలహాలనే సంకెళ్ళతో బంధించడం సాధ్యంకాదని నిరూపించి ప్రధానమంత్రి ప్రాముఖ్యాన్ని పార్లమెంటరీ ప్రభుత్వ సాంప్రదాయ విలువలను మరింత ఇనుమడింపచేస్తారని

- యస్. బి.

సూర్యుడిపై పరిశోధనలకు శ్రీకారం

ఇంతకాలం వివిధ గ్రహాలు, నక్షత్రాలమీద పరిశోధనలు జరిగాయి. ఇకయిప్పుడు సూర్యుడి వంతు వచ్చింది. అమెరికా, యూరోపు ఉమ్మడి వ్యోమనౌక 'యులిసెస్' వచ్చే అక్టోబరులో సూర్యుడి రహస్యాలను కనుగొనడానికి అయిదేళ్ళ కార్యక్రమంమీద బయల్దేరబోతోంది. భూమికి అతి సమీప నక్షత్రమైన సూర్యుడు భూమి వాతావరణాన్ని ప్రభావితం చేస్తున్నందువ, భూమి వాతావరణంపట్ల అవగాహన ఏర్పరచుకొనడానికి సూర్యుడి గురించి అవగాహన పెంచుకోవడం తప్పనిసరి. ఆ ఉద్దేశ్యంతోనే ఈ ప్రయోగాన్ని నిర్వహించబోతున్నారు. ఈ వ్యోమనౌక యింతవరకు మనకు అవలు ఏమాత్రం తెలియని ఒక అజ్ఞాత ప్రపంచానికి.....సూర్యుడి ధ్రువాలమీ

అత్త వేధింపులకు యువతి ఆత్మహత్య

జమ్మలమడుగు, ఆగస్టు 25: తల్లిదండ్రులు చెప్పిన హితవు త్రోసి పుచ్చి జులాయిగా తిరుగుతున్న యువకుని కపట ప్రేమలోపడి అతనిని పెళ్లాడి ఆ యువకుని తల్లిచే అవమానింపబడి, ఆత్మ హత్య చేసుకున్న ఒక యువతి సంఘటన జమ్మలమడుగు పట్టణంలో ఇటీవల జరిగింది.

జమ్మలమడుగు పట్టణంలో బి.ఎ. చదువుకుంటున్న తయారమ్మ(21) కిషోర్‌కుమార్ అనే యువకుని ప్రేమలోపడి అతనినే వివాహం చేసుకుంటానని పట్టు పట్టింది. పోస్ట్‌మ్యాన్‌గా పనిచేస్తున్న తయారమ్మ తండ్రి ఎ.ఏసన్న కుమార్తెకు హితవుచెప్పి ఒక జులాయిని చేసుకుంటే నీ సంసారం నష్టమంగా వుండదని చెప్పాడు.

చివరికి తల్లిదండ్రులకు తెలియకుండా తయారమ్మ, ప్రేమికుడు కిషోర్‌తో తిరుపతిలో వివాహం చేసుకునవచ్చి అత్తగారింటికి వెళ్లగా కిషోర్ తల్లి తయారమ్మని కట్నకానుకలు తీసుకురమ్మని వానామాటలు అంది. తయారమ్మ తండ్రి దగ్గరికివచ్చి కట్నం అడగ్గా ఆమె తండ్రి నిరాకరించాడు. జరిగిన గొడవలో తయారమ్మ తండ్రి, కిషోర్ తల్లి రాణీసుశీలమ్మలు ఒకరినొకరు తిట్టుకున్నారు. తయారమ్మని కాపురానికి తీసుకుపోయి అక్కడ ఆమెను సాధింపుకు గురిచేయగా తయారమ్మ విసుగుచెంది ఈనెల 12న కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకుందని పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతోంది.

సమస్యలసాధనకు కార్మికులుసంఘటితం కావాలి

కర్నూలు, ఆగస్టు 25: ఆర్.టి.సి.లో బానిస రైగ్యులేషన్‌లు కొనసాగడం, ఉద్యోగ భద్రత లేకపోవడం లాంటి సమస్యలు కార్మిక సంఘాలు ప్రాధ్యమనే అభిప్రాయాన్ని కార్మికులు విడనాడి, కార్మిక సమస్యల సాధనకు ఏకత్రాటిపై నడవాలని ఆర్.టి.సి. ఉద్యోగులు, కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.చిన్నప్పరెడ్డి కార్మికులకు ఉద్బోధించారు. కర్నూలులో జరిగిన డివిజన్ ద్వితీయ మహాసభలలో ఆయన ప్రసంగించారు. కార్మికులు సంఘటితంగా లేనప్పుడే యాజమాన్యం నిరంకుశంగా ఉంటుందని, డ్రైవర్, కండక్టర్లకు ఉద్యోగభద్రతలోపించింది, ఖాళీలు భర్తీ చేయకపోవడంతో వున్న కార్మికులకు పనిభారం ఎక్కువైందని ఆయన వివరించారు.

సభలో డివిజన్ అధ్యక్షుడు శ్రీ రాఘవయ్య, సి.ఐ.టి.యు జిల్లా నాయకులు శ్రీ టి.షడ్రక్, శ్రీ కె.ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఎన్నికలలో డివిజన్ కమిటీ సభ్యులుగా శ్రీ ఎం.ఎ.మల్లయ్య అధ్యక్షునిగా, ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు నజీర్ అహమ్మద్, వెంగళరెడ్డి, బి.వెంకటస్వామి, కార్యదర్శిగా శ్రీ జి.అహమ్మద్, సహాయ కార్యదర్శులుగా శ్రీయుతులు కె. మధుకుమార్, ఎస్.ఎ.భాష, వి.ఎ.రాజు, కోశాధికారిగా శ్రీ జి.దివాకర్ ఎన్నికయ్యారు.

గల్ఫ్‌నుంచి వస్తున్న భారతీయులకు ఎస్.బి.హెచ్. సహాయం

హైదరాబాదు, ఆగస్టు 25: బొంబాయి, హైదరాబాదులలో స్టేట్ బాంక్ ఆఫ్ హైదరాబాదు కువైట్, ఇరాక్‌ల నుంచి వస్తున్న ప్రవాస భారతీయుల అవసరాలకు విడిగా విభాగాలు ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతోను, ఆర్థిక అధికారులతోను సన్నిహిత సంబంధాలను ఈ విభాగాలు కలిగివుంటాయి. వారికి సహాయం అందజేస్తాయి.

దక్షిణ మధ్య రైల్వే

డి.ఎం.ఎం.&పి.ఎ.కె.సెక్షన్‌పైన

విషయం: ముదిగుబ్బ మరియు కాలనముద్రం మధ్య మల్కాచేముల ట్రయిన్ హాల్ట్ మరియు 2) ముల్కాలచెరువు మరియు కుమ్మనంగుంటల మధ్య హాల్ట్ ఏజెంట్లు నిర్మాయించడానికి కంట్రాక్టుల అప్పగింత.

* * *

డిఎంఎం-పిఎకె సెక్షన్‌పైన ముదిగుబ్బ మరియు కాలనముద్రం మరియు ముల్కాచెరువు మరియు కుమ్మనంగుంటల మధ్య బత్తలపురం ట్రయిన్ హాల్టుల మధ్య వెలకొనియున్న మల్కాచేముల ట్రయిన్ హాల్ట్‌ను నిర్వహించుటకు కమిషన్ పద్ధతిపై ట్రయిన్ హాల్ట్ కరెంట్ల నియామకంపై దరఖాస్తులు సెప్టెంబర్ 7, 1990 వారకు కోరబడుచున్నవి.

సంబంధిత హాల్ట్ వద్ద అతనినే అమ్మబడిన టిక్కెట్ల విలువపై ఆధారపడి కమీషన్ 200/-కి తగ్గకుండా ఈ క్రింది కమిషన్‌లు హాల్ట్ ఏజెంట్లకు చెల్లింపబడతాయి.

1) మల్కాచేముల ట్రయిన్ హాల్ట్ 15%
2) బత్తలపురం ట్రయిన్‌హాల్టు 12%

ఇతర వివరాలకై డివిజనల్ రైల్వే మేనేజర్ (కమర్షియల్) గుంతకల్‌వారిని సంప్రదించి తెలుసుకొనవచ్చును.

(సం) డివిజనల్ రైల్వే మేనేజర్.

PUB 336/90-91.

దక్షిణ మధ్య రైల్వే

టెండరునోటీసు

నెం.13 డిఆర్ఎంవర్క్స్ ఎంజి హైదరాబాద్ అఫ్ 10-8-90

ఈ క్రింది పనుల కొరకు రేట్/పర్సెంటేజి పద్ధతిపై సీలువేసిన టెండర్లు ఈ క్రింది సంతకందారుని కార్యాలయంనకు 13-9-90 నాడు 3 గంటల వాటికి చేరునట్లు కోరబడుచున్నవి.

వ. నం.	పనిపేరు	అంచనా విలువ	ధరావత్తుసొమ్ము బయానా
1.	Augmentation of water supply to Staff Qrs by replacing correded M.S. Tanks in HdQrs area-18 Tanks at North Lallaguda Type I & Type III (D/S)Qrs.	1.84 lakhs	4,600/-
2.	Augmentation of water supply to Staff Qrs by replacing correded M.S. Tanks in HdQrs area-18 Tanks atMettuguda Colony and IRISET Quarters.	1.84 lakhs	4,600/-
3.	Repairs to Side drains in PWI/Medchal Jurisdiction bet Kms. 531 to 617 at various locations on Secundera bad Manmad Section.	4.70 lakhs	11,800/-
4.	Proposed Construction of boundary wall near Sub.Divisional Hospital at purna to prevent trespassers.	0.75 lakhs	1,900/-
5.	Supplying and stacking of 50mm ballast 2" gauge hard stone alongside the track from kms. 341 to 357 bet. Limbagaon and Pathroad Halt stations.	4.08 lakhs	10,200/-
	Suplying and stacking of 50mm gauge hard stone ballast from kms. 48 to 57 bet Jalgaon and Himayatnagar stations on Mudkhed-Adilabad Section.	5.20 lakhs	13,000/-
	Supplying and stacking of 10mm [illegible]uge ballast (Depot Collection) at [illegible]okar station and loading the same [illegible]IBT for spreading form kms. [illegible]15.00 on MUE-ADB section.	4.83 lakhs	12,100/-
	[illegible]ive works to embankment [illegible]gwith masonry Sidedrain and [illegible]viding bank slopes bet Kms. [illegible]8/8-9 TPS, for approaches of Bridge No.188 on MUE-ADB section.	1.58 lakhs	4,000/-

గమనిక:

1. ప్రతిటెండరు దేనికదే విడి టెండరు
2. ఐటం నం. 5, 6, 7 లకు మూడు రాతికంకర నమూనాలను మెటల్ సరఫరాచేసిన క్వారీపేరు మరియు టెండరులో చేరిన సుమారు లెడ్ వివరాలను తెలుపుతూ టెండరుతో దాఖలు చేయవలెను.

టెండరు రు.106.05 (ఒకవందా ఆరు రూపాయల ఐదుపైసలు మాత్రం) లను దక్షిణమధ్యరైల్వేపైగల ఏ రైల్వేస్టేషన్ వద్దనైనా లేదా చీఫ్ డివిజనల్ క్యాషియర్(పే), సికింద్రాబాద్ వారికిగాని చెల్లించి పొందిన నగదురసీదును దాఖలు పర్చి ఈ క్రింది సంతకందారుని కార్యాలయంనుండి పొందిన నిర్ణీత ఫారములందే వుండవలెను. టెండరుఫారములు పోస్టుద్వారా పొందగోరిన పక్షంలో అదనంగా రూ.25/- (ఇరవై అయిదు) చెల్లించవలసి ఉండును. టెండరు షెడ్యూలు దరితైన నగదురసీదుతోపాటు ఒక అభ్యర్థన ఉత్తరం జతచేయవలెను.

రు.106-05 పైన నగదు రసీదుతో స్వయంగా దరఖాస్తుచేయుటకు ఆఖరుతేదీ: 0-9-1990

రు.130-05 పైనల నగదు రసీదుతో టెండరుషెడ్యూలును పోస్టుద్వారా పొందుటకు ఆఖరుతేదీ:31-8-90

టెండరుఫారంలు బదిలీచేయబడవు. ఈ కార్యాలయంలో నగదు చెల్లింపులు అంగీకరించబడవు. అవసరమైన ధరావత్తుసొమ్ము జతచేయని టెండర్లు (శాశ్వత ధరావత్తు సొమ్ము జతచేయనివారి విషయంలో శాశ్వత ధరావత్తుసొమ్ము విలువ వివరాలను ఒక అటెస్టుచేసిన జిరాక్స్‌కాపీ జతచేసి తెలుపవలెను) మరియు సాల్వెన్సీ/బదిలీ/అనుభవం సర్టిఫికేట్, జతచేయని టెండర్లు పూర్తిగా తిరస్కరించబడును. ఐటంలు 5 మండి 7 దాకా శ్యాంపిల్స్ అత్యవసరం మరియు శాంపిల్స్‌జతచేయని టెండర్లు తిరస్కరించబడును.

టెండరుబాక్సును 13-9-90 నాడు మ.3.30గంటలకు సరిగా సీలువేసి ఈ క్రింది సంతకందారుని కార్యాలయంలో 13-9-1990 3గంటలకు తెరువబడును. మరియు ముగింపు/తెరుచు సమయంలో హాజరుకాగోరు టెండరుదారులు హాజరు కావచ్చును.

(సం)
డివిజనల్ రైల్వే మేనేజర్.
హైదరాబాద్ ఎంజి డివిజన్,
సికింద్రాబాద్.

PUB 337/90-91.

భారతప్రభుత్వము

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్
శ్రీహరికోట-524124

టెండరునోటీసు

నం.CED/CNE/90L37019-91
తేది:26-7-90

ఈ క్రింది పనులకొరకు సీలువేసిన టెండర్లు సి.పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్, రైల్వేలు మరియు రాష్ట్ర పి.డబ్ల్యు.డి.ల యొక్క తగిన తరగతి కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి.

అంచనావిలువ:రూ.7 లక్షలు.
W.C.NO.119230601039
పనిపూర్తికాలం:6నెలలు
పనిపేరు:Measures to Combat forest fire SPROB SHAR Construction of wells 3 Nos. and laying gravel roads

నిబంధనలు మరియు టెండరు డాక్యుమెంట్లకు 111/- + 4.5శాతం అమ్మకంపన్ను చెల్లించి తగిన తరగతి కాంట్రాక్టరుగా నమోదైనట్లు నిదర్శనం. దాఖలు పర్చి 27-8-90 వరకు ఏ పనిరోజునైనా ఉ.10 గంటల నుండి మ.2 గంటల మధ్య కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట-524124 వారి నుండి పొందవచ్చును. పోస్టుద్వారా పంపవలసినదిగా కోరే అభ్యర్థనతోపాటు అకౌంట్సు ఆఫీసర్II CED/DOS శ్రీహరికోట వారి పేర్న మనియార్డరు/డిమాండ్ డ్రాఫ్టును పంపవలెను. తపాలా బట్వాడాలో అందకపోయిన/ఆలస్యంగా అందినను ఈ డిపార్ట్‌మెంట్ బాధ్యత వహించదు. టెండరు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట వారికే 3-9-90వాడు మ.3 గంటల వరకు అందుకోబడి అదే రోజు మ.3.00గం. తర్వాత హాజరైన టెండరుదారులు లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ధరావత్తుసొమ్ము 17,500/-లను టెండరు డాక్యుమెంట్లలోని వాటిని మార్పులు చేర్పులు చేయదలచిన పక్షంలో ఇటువంటి మార్పులు/కమర్షియల్ నిబంధనలు విడిగా సీలువేసిన కవరులో వుంచి దానిమీద పార్ట్I(టెక్నికల్/కమర్షియల్ నిబంధనలు) అని స్పష్టంగా టెండరుదారు వ్రాసి వానిని తమ సైడ్‌బిడ్ (Prize Bid)తోపాటు సీలువేసిన కవరులో టెండర్లు దాఖలుచేయు నిర్ణీత తేదీ మరియు సమయంనకు ముందు దాఖలుపర్చవలెను. ఇటువంటి సందర్భాలలో టెండరు ఆఫరునకు సంబంధించిన పార్ట్Iపైన చెప్పిన గడువుతేదీ మరియు సమయంలో తెరువబడును. డిపార్ట్‌మెంట్‌చే టెండర్లు పార్ట్I తెరుచు సమయంలో టెండరుదార్లు లేదా వారి అధికారప్రతినిధులు హాజరుకావచ్చును.

davp 643(196)90.

నిధులవ్యయంలో మజ్లిస్‌కే మొగ్గు

నగర మున్సిపల్ కార్పొరేషన్ నిధులను మజ్లిస్ ప్రాబల్యంగల ప్రాంతాలలోనే ఖర్చు చేస్తున్నారని కార్వాన్ నియోజకవర్గంనుంచి బి.జె.పి అభ్యర్థిగా రెండవసారి ఎన్నికైన శ్రీ బద్దం బాల్‌రెడ్డి చెప్పారు. మురికివాడల స్థితిగతులను మెరుగుపరిచేందుకు బ్రిటన్ నుంచి లభిస్తున్న నిధులను కేవలం మజ్లిస్‌కు చలుకుబడిగల మురికివాడల్లోనే ఖర్చు చేస్తున్నారని ఆయన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. దళితులు నివసించే బస్తీలను కూడా నిర్లక్ష్యంచేస్తున్నారని ఆయన చెప్పారు. బ్రిటన్ నుంచి లభించే ఈ నిధులతో మురికివాడల్లో డ్రైనేజి సౌకర్యం, నీటి సౌకర్యం, వీధి దీపాలు, కమ్యూనిటీహాళ్లు, రోడ్లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. ఈ పథకం మూడవదశలో మొదటి సంవత్సరం నాలుగు, రెండవ సంవత్సరంలో 20 మురికివాడలను తీసుకున్నారని ఆయన తెలిపారు.

హాకింపేట, ఇబ్రహీంబాగ్, ఇమాంపూరా, భాదర్‌బాగ్, హైరుపాబూబ్ కాలనీలలో పథకాన్ని అమలు చేస్తున్నారని కాళిదాసుపురా, హరిదాసుపురా మురికివాడల్లోకూడా అమలు చేయాలని కోరితే పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఇదేవిధంగా పుకట్‌నగర్, జియాగూడ, పాతమల్లేపల్లి, గంగానగర్ బస్తీలనుకూడా తీసుకోలేదని ఆయన అన్నారు. ఈవిషయమై ప్రభుత్వానికి పలుమార్లు విజ్ఞాపనలు సమర్పించుకున్నప్పటికీ ఫలితంలేదని చెప్పారు. ప్రత్యేక కాంపోనెంట్ కింద జిల్లా కలెక్టర్ నీధి దీపాలకోసం బాపూనగర్‌కు నిధులను కేటాయిస్తే మజ్లిస్‌వారు ఇతర ప్రాంతాలలో ఖర్చు చేయాలని ఆయన తెలిపారు.

తన నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో డ్రైనేజి, పైపులైన్ల గురించి ది మోడలింగ్ అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించామని ఈ పథకానికి 2 కోట్ల రూపాయలు వ్యయమవుతాయని ఆయన వివరించారు. డ్రైనేజి సౌకర్యాలు అభివృద్ధి అంశం పర్యవేక్షణ మొదటి కార్పొరేషన్ కింద ఉన్నప్పుడు అయా పథకాల అమలు గురించి పట్టించుకోలేదని ఇప్పుడు మెట్రో వాటర్ బోర్డుకు బదిలీ చేసిన తరువాతకూడా అదే పరిస్థితి కొనసాగుతున్నదని ఆయన తెలిపారు. ఇబ్రహీంబాగ్, అక్బర్‌పురాలలో నాలుగేళ్లకింద చేపట్టిన కమ్యూనిటీహాళ్ల నిర్మాణం ఇప్పటికీ పూర్తి చేయడంలేదని అన్నారు. దత్తాత్రేయనగర్‌లో 10 నిల్లక్రింద చేపట్టిన వాటర్ హెడ్ టాంక్ నిర్మాణం కూడా కుంటుతున్నదని, రాంసింగ్‌పురా కార్వాన్‌లో కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసి ఐదేళ్లు గడిచినా దాని నిర్మాణం పని ఇంకు ప్రారంభం కాలేదని ఆయన తెలిపారు. దాని స్థలం విషయంలో వచ్చిన వివాదాన్ని పరిష్కరించేందుకు చొరవ తీసుకోవడంలేదని, ఈ సబ్‌స్టేషన్ అందుబాటులోకి రాకపోవడంవల్ల ఇప్పుడున్న ట్రాన్స్‌ఫార్మర్లకు లోడ్ ఎక్కువై కాలిపోతున్నాయని ఆయన చెప్పారు. చీఫ్ ఇంజనీర్‌కు విద్యుత్‌బోర్డు అధ్యక్షుడికి చెప్పిన పట్టించుకోలేదని ఆయన తెలిపారు. నుమూరు 30 బస్తీలలో ఇప్పటికీ వీధి దీపాలులేవని ఈ విషయంలో ఎంత మొరపెట్టుకున్నా అంతే సంగతులని, ఫలితంగా ఈ బస్తీలలో దొంగతనాలు జరుగుతున్నాయని పాములభయంతో కూడా ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారని ఆయన తెలిపారు.

కూలనున్న పాఠశాల

తన నియోజకవర్గంలో 12 పాఠశాలలకు సంబంధించిన ప్రైవేటు భవనాలు కూలిపోయే స్థితిలో ఉన్నాయని వీటి కోసం తక్షణం భవనాలు నిర్మించాలని ఆయన కోరారు. గోషాకుల్, కుల్సుంపురా, రహీంపురా, ముస్తయిల్‌పురా, న్యూగల్లీ, నర్దార్‌పటేల్ న్యూగల్ భవనం కూలిపోయే స్థితిలో ఉన్న విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినట్లు ఆయన తెలిపారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భవనాలను కోల్పోయిన అంబేద్కర్‌నగర్, లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్లకు కొత్త భవనాలను నిర్మించాలని ఆయన చెప్పారు. ఇక రోడ్ల విషయానికి వస్తే వెడల్పుచేసే కార్యక్రమం బాగా కుంటుపడిపోయిందని, మెహిదీపట్నం కార్వాన్ రోడ్డును 60 అడుగులు వెడల్పు చేసే కార్యక్రమం పదేళ్లనుంచి పెండింగ్‌లో ఉందని ఆయన తెలిపారు. ఆసిఫ్‌నగర్-టప్పామాత్ర రోడ్డును కూడా వెడల్పు చేయాలని ఆయన కోరారు. పురానాపూల్-టప్పాచబుత్రా, టప్పాచబుత్రా-కార్వాన్ రోడ్లు పూర్తి అధ్వాన్నస్థితిలో వున్నాయని, గతుకుల గుంటలతో నిండిపోయి ప్రయాణానికి పూర్తిగా పనికిరాకుండా ఉన్న ఈ రోడ్డును సిమెంట్ రోడ్డుగా మారిస్తే తప్ప గత్యంతరంలేదని ఆయన అన్నారు. పురానాపూల్-ఖూల్ పేట, ఆగాపూరా-పాతమల్లేపల్లి, పాతమల్లేపల్లి-మెహిదీపట్నం రోడ్లను కూడా వెడల్పు చేయాలని, లంగర్‌హౌస్, గోల్కొండలో డ్రైనేజి లైన్లు వేయాలని, కార్వాన్‌లో మరొక విద్యుత్ సబ్‌స్టేషన్‌ను నిర్మించాలని ఆయన అన్నారు.

ఒక్కటైనజూనియర్ కళాశాల పెట్టాలి

కార్వాన్ నియోజకవర్గంలో కనీసం ఒక జూనియర్ కళాశాలను నెలకొల్పాలని ఆయన చెప్పారు. అదే విధంగా కళ్యాణమంటపాలుకూడాలేవని రంగనాథస్వామి దేవాలయం తుర్కాజఖానా దేవాలయంవద్ద ఉన్న ప్రభుత్వస్థలాలను తీసుకొని మంటపాలను నిర్మించాలని ఆయన అన్నారు. ప్రధానాపూల్‌వద్ద నిర్మిస్తున్న సమాంతర బ్రిడ్జి నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని, డ్రైనేజి, వాటర్‌వర్క్స్ కార్యక్రమాలకోసం ప్రపంచబ్యాంకు నుంచి అందుతున్న 250 కోట్ల నిధులను త్వరితగతిన ఖర్చు పెట్టేలా చూడాలని, మెట్రోవాటర్ బోర్డు నిర్వహిస్తున్న తరువాతకూడా పనులు శీఘ్రంగా జరగడంలేదని ఆయన తెలిపారు. ప్రస్తుతం డ్రైనేజికి, వాటర్ వర్క్స్‌కు కలిపి ఒక చీఫ్ ఇంజనీర్ ఉన్నారని ఇలాకాకుండా రెండింటికి విడివిడిగా చీఫ్ ఇంజనీర్లను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. నగరంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు గత ప్రభుత్వంలో మాదిరిగా మంత్రి అధ్యక్షతలో ఎం.ఎల్.ఎలతో జిల్లా ప్రణాళికా బోర్డును నెలకొల్పడం ఎంతైనా అవసరమని ఆయన సూచించారు.

తిలక్‌నగర్‌లో అభివృద్ధిపనులకు రు.33లక్షలు వ్యయం

ఉప్పల్, ఆగస్టు 25: హైదరాబాద్ నగరపాలకసంస్థ 1986లో నిర్వహించిన మునిసిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన బి.జె.పి. కార్పొరేటర్ శ్రీ నందరాజ్ గౌడ్ తిలక్‌నగర మునిసిపల్ డివిజన్‌లోని పలుబస్తీలలో నివసిస్తున్న ప్రజల ముఖ్య అవసరాలకు సుమారు రు.33 లక్షల 73వేల వ్యయంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను శ్రీ ఎ. నరేంద్ర సహకారంతో చేపట్టినట్లు తెలిపారు.

భాగ్యనగర్ (గోల్కొండ) ప్రాంతంలో 53వేలతో కంకరరోడ్డు, తారురోడ్డు, సంజీవయ్యనగర్ (గోల్కొండ) బస్తీలో 28వేలతో డ్రైనేజీపనులు, షాబాద్‌బండలు పరుచుటకు, 25వేలతో కంకర రోడ్డు వేయించినట్లు శ్రీ ఎం.నందరాజ్‌గౌడ్ తెలిపారు.

"దోబీగల్లి, అంబర్‌పేట ప్రాంతంలో 23వేలతో మ్యాన్‌హోల్ కవర్స్ వేయించడం, మట్టితో పూడిపోయిన రోడ్డును బాగుచేయించడం జరిగింది.ఇందిరానగర్ (గోల్కొండ)లో రు.75వేలతో తారురోడ్డు,ఇందిరానగర్ (తిలక్‌నగర్)లో రు.75వేలతోఎన్.డబ్ల్యు డ్రైన్స్, రు.ఒక లక్షా 50వేలతో రోడ్లను పూర్తి చేయించాను అని ఆయన తెలిపారు.

రైల్వేబ్రిడ్జి (నల్లకుంట)లో రు. 74వేలతో కంకరరోడ్డు, రు.1లక్షా50 వేలతో నల్లకుంట రైల్వేబ్రిడ్జి నుండి తిలక్‌నగర్ రైల్వేబ్రిడ్జి వరకు తారురోడ్డు మంజూరు చేయించడం, న్యూరామాలయం (నల్లకుంట) 95వేలతో స్లేగ్రాండ్‌కు ప్రహరీగోడ, పార్కు అభివృద్ధి చేయించడం జరిగిందని, ఈ ప్రాంతంలో మరో రు.3 లక్షలతో అధ్వాన్నమైన రోడ్లకు మరమ్మతులు చేయించడానికి అనుమతి లభించిందని ఆయన చెప్పారు. వరదనీటి డ్రెయిన్స్‌కు రు.75వేలు, కంకరరోడ్లకు 30వేలు, బతుకమ్మకుంట ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటుండడానికి డ్రైనేజీలపై మ్యాన్‌హోల్స్ వేయించినట్లు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో క్రొత్త స్లేగ్రౌండు కాంపౌండ్‌వాల్, రూం, స్పోర్ట్స్ పరికరాలు, గోల్కొండ నుండి అంబర్‌పేట శివం వరకు తారురోడ్డులకు రు.1లక్షా 50వేలు కేటాయించినట్లు ఆయన తెలిపారు.

న్యూనల్లకుంటలోని నర్సింహబస్తీలో 1 లక్షా 20వేలతో గ్రంథాలయం నిర్మాణం, 2 లక్షల 50వేలతో వరదనీటి డ్రెయిన్స్, 20వేలతో షాబాద్‌బండలు పరుచుట, ఉపయోగంలేని పబ్లిక్ లెట్రిన్స్ తీసివేయించి స్త్రీలకు టైలరింగ్ సెంటర్ నిర్మాణానికి 75 వేలు కేటాయించడం, అంబేద్కర్‌నగర్‌లో రోడ్డుపనులు, డ్రైనేజీపనులు, మంచినీటినల్లా, వీధిదీపాలు వేయించడం జరిగిందని శ్రీ గౌడ్ చెప్పారు.శివంరోడ్డులో 2 లక్షల 50వేలతో మెర్క్యురీలాంప్స్, నీటికి విద్యుత్ సరఫరా సరిగ్గా జరిగేందుకు ఒక నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను, 1లక్షా 20వేలతో గంగబౌలి ప్రాంతంలో తారురోడ్డు, కంకరరోడ్డు, ఫిరోజ్‌గాంధీనగర్‌లో కంకరరోడ్డు, తారురోడ్డుకు 90వేలు, తాడికాంపొండు నుండి సంజీవయ్యనగర్ వరకు వరదనీటి ఎన్.డబ్ల్యు. డ్రైన్స్‌కు 70వేలతో పూర్తిచేయించానని శ్రీ గౌడ్ తెలిపారు.



జంటనగరాల యువమోర్చా అధ్యక్షులు, తిలక్‌నగర్ మునిసిపల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ ఎం.నందరాజ్‌గౌడ్.

తిలక్‌నగర్ రీడింగ్‌రూమ్‌కు 2లక్షలు, బాలాజీనగర్‌లో వరదనీటిడ్రెయిన్స్‌కు 40వేలు, 1 లక్షా 20వేలతో న్యూనల్లకుంటలోని హ్యాపీహోమ్స్ అపార్ట్‌మెంట్స్ వరకు వరదనీటిడ్రెన్స్ మంజూరు చేయించడం జరిగిందని, శ్రీనివాసనగర్ కాలనీలో ఎన్. డబ్ల్యు.డ్రైన్స్‌కు 1లక్షా 75వేలు, రోడ్లు వేయుటకు 2లక్షలు సాంక్షన్ అయ్యిందని శ్రీ నందరాజ్‌గౌడ్ తెలియజేశారు.

ఈ పై ప్రాంతాలలో బోరింగులు ఎనిమిది, పబ్లిక్‌నల్లాలు పది, మంచినీటి పైపులైనులు నాలుగు వేయించడంతో పాటు, వీధిదీపాలు, నూతన ట్రాన్స్‌ఫార్మర్స్ తొమ్మిది వేయించానని ఆయన చెప్పారు.

పోచమ్మబస్తీ, శారదానగర్, న్యూనల్లకుంట, బతుకమ్మకుంట, బ్యాంకుకాలనీ, శ్రీనివాసనగర్ కాలనీ, తాడికాంపొండ్, ముంతాజ్‌స్కూల్‌లలో కంకరరోడ్లు పూర్తి చేయించినట్లు చాకలిబస్తీ, కుమ్మరిబస్తీలలో షాబాద్‌బండలు పరిపించినట్లు, సుమారు ఒక లక్షరూపాయలతో ఇతరపనులు కూడా ఈ బస్తీలలో చేయించినట్లు ఆయన చెప్పారు.

సంజీవయ్యనగర్, గోల్కొండ, వెంకటేశ్వర్‌నగర్, పిండికేట్‌బ్యాంకు, నర్సింహ్మబస్తీ వరకు 8 "26" డ్రైనేజీలైన్‌లు సుమారు 2 లక్షలతో పూర్తిచేయించడం, న్యూఇందిరానగర్, గోల్కొండ, దోబీగల్లిలలో తారురోడ్లు కోసం 2లక్షల వ్యయం చేసినట్లు ఆయన వివరించారు.

మంచినీటికి తిలక్‌నగర్‌యందు కొత్త పైప్‌లైన్ వేయించడం పూర్తయింది. అయ్యప్పగుడి, అంబేద్కర్‌నగర్, భాగ్యనగర్, స్వామి దయానందన్‌నూల్ వద్ద సిమెంట్‌నీటిట్యాంకర్‌లకు ఏర్పాట్లు పూర్తిఅయిందని తిలక్‌నగర్ మునిసిపల్ డివిజన్‌లోని 24 బస్తీలలో వాటర్‌ట్యాంకర్ల ద్వారా మంచినీరు సరఫరా చేయించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఎలక్ట్రికల్‌వర్క్స్

డివిజన్‌లోని పలుబస్తీలలో క్రొత్త విద్యుత్ స్తంభాలు, వీధిదీపాలు, లోవోల్టేజ్ సమస్యను తొలగించడానికి నూతన ట్రాన్స్‌ఫార్మర్స్‌ను వేయించానని ఆయన చెప్పారు.

క్రీడారంగం

మహంకాళి యంగ్‌మెన్స్ అసోసియేషన్, ఆజాద్ చంద్రశేఖర్ యంగ్‌మెన్స్ అసోసియేషన్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అసోసియేషన్‌వారికి వ్యాయామాలకు క్రీడావస్తువులు నగరపాలకసంస్థ నుండి ఇప్పించడం జరిగిందని, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలోని చిన్నపిల్లలకు శిక్షణాకేంద్రం ఏర్పాటు చేయించానని ఆయన తెలిపారు.

వ్యాపారస్తులకు ఋణసహాయం

కూరగాయల వర్తకులకు, సైకిల్‌టాక్సీలవారికి, బట్టల వర్తకులకు, రిక్షా కార్మికులకు బ్యాంకుల నుండి తక్కువ వడ్డీతో ఋణసహాయం బ్యాంకు అధికారులను ఒప్పించి ఇప్పించడమైనదని, తిలక్‌నగర్ మునిసిపల్ డివిజన్‌లోని వితంతువులకు పింఛను సకాలంలో అందునట్లు రెవెన్యూ అధికారులను ఒప్పించి ఇప్పిస్తున్నామని, ప్రభుత్వముచే పేదవారికి పట్టాలు మంజూరు చేయించి శ్రీ ఎ.నరేంద్ర ద్వారా ఇప్పించామని, స్లమ్ ఏరియాలలో ప్రభుత్వంచే ఉచిత వైద్య శిబిరముల ఏర్పాట్లు చేయించడం జరిగిందని శ్రీ గౌడ్ వివరించారు.

అమోదంపొందిన పనులు

భాగ్యనగర్‌లో డబ్ల్యు.బి.ఎం. తారురోడ్డు వేయుటకు 53వేలు, సంజీవయ్యనగర్‌లో డ్రైనేజీలైనుకు 28వేలు, గాంధీనైట్‌స్కూల్, ఇందిరానగర్‌లలో డ్రైనేజీ మెయిన్‌లైన్ కవర్స్ వేయించుటకు 67వేల 500 రూపాయలు, ఇందిరానగర్, తిలక్‌నగర్‌లలో బి.టి.రోడ్డు రిపేరింగ్‌లకు 1లక్షా 75వేలు, దోబీగల్లిలో డ్రైనేజీ మిస్సింగ్‌కవర్స్‌కు 28వేలు, రైల్వేబ్రిడ్జి, నల్లకుంటలలో రోడ్డులకు 74వేలు, న్యూరామాలయంలో తారురోడ్డుకు 75వేలు, భాగ్యనగర్‌లో మరో తారురోడ్డుకు 52వేలు, నగరపాలకసంస్థ మంజూరుచేసిందని, కార్పొరేటర్ల విధులు పీలైనంతత్వరలో విడుదల చేయాలని ఈ పైపనులు పూర్తి చేయించడానికి కృషి చేయగలనని ఆయన చెప్పారు".

హిందీప్రచారసభ విద్యార్థుల ఆందోళన

హైదరాబాదు, ఆగస్టు 25: హిందీ ప్రచారసభ పి.జి. కాంప్లెక్స్ అధికారులు, రిజిస్ట్రారు శ్రీ వేమూరి ఆంజనేయశర్మ కేంద్రప్రభుత్వ నిధులు రు.3 కోట్లు, విద్యార్థులే రునుం రు.2.50 వేలు దుర్వినియోగం చేస్తున్

సింగూరువరదనీరు, గ్రామాల్లో తాండవం

సంగారెడ్డి, ఆగస్టు 25:(నవవార్త)

సింగూరుప్రాజెక్టువద్ద నీటిమట్టం పెరిగి పొర్లడం, గేట్లు తెరవడం ద్వారా పొన్నపేట ప్రాంతాలలో వరదనీరు ఉరవళ్ళు తొక్కుతూ ఉరకులు వేస్తున్నది. అల్లాదుర్గ్, మెదక్, టేక్మాల్, అందోల్ మండలాలకు పొపన్నపేట నుండి రహదారులు బంద్ అయ్యాయి. పొపన్నపేట, మిన్‌పూర్, రామతీర్థ్, ముల్కపేట, కందిపల్లి గ్రామాల పొలాలన్నీ నీటిమునిగివున్నాయి. ఎల్లాపూర్ ప్రాంతంలో వంతెనపై వరదనీరు ప్రవహించడంవల్ల రహదారులు బంద్ అవడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల రెవెన్యూ అధికారి శ్రీ ఈశ్వరయ్య ప్రజలను హెచ్చరించారు. ముద్దాపూర్, ఎన్కేపల్లి, ఇంద్రియాల్, హత్నూర్ గ్రామాలలోనికి వరదనీరు ప్రవేశించింది. ఖాదిరాబాద్, నిర్జవల్లి గ్రామాల దగ్గరకు చేరింది.

న్యాల్‌కల్ మండలంలోని హాల్కి, ముర్తుజాపూర్ కాకిజనవాడ, నీకుర్తి, సైదాపూర్ గ్రామాలలో వరదనీరు జోరుగా ప్రవహిస్తున్నది. అవుదలపూర్, తోర్నాల, శేవూర్‌లలో ఇళ్ళు మునిగిపోయాయి. కొండాపూర్ ప్రాంతాలలో రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. మనూర్ మండలంలోని వరదకు గురైన గ్రామాలను జాయింట్ కలెక్టర్ శ్రీ కె.సి.శర్మ సందర్శించారు. గవుడ్ గ్రామాన్నిచేరడానికి దారిలేకపోవడంతో దాదాపు 5 కి.మీ దూరం మోకాటిలోతు నీటిలోకలెక్టర్ నడచివెళ్లి బాధితులను పరామర్శించారు. కొంతదూరం కలెక్టర్ పడవలో ప్రయాణంచేసి ఆ తరువాత మరికొంత దూరం కాలినడకన వరదనీటిలో నడిచి అతమ్యాల్ చేరి ప్రజలను ఆయన పరామర్శించి కావలసిన సౌకర్యాలను సమకూర్చారు.

గిరిజనతాండాలలో వరదనీరు

కొండాపూర్ మండలంలోని గిరిజన తాండాలు వరదనీటితో నిండిపోయాయి. పంటలు చేతికొచ్చే సమయంలో ఈ వరద తమను సర్వనాశనం చేసిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరద మూలంగా మూడుపశువులు మృతి చెందాయని జాయింట్ కలెక్టర్‌కు బాధితులు తెలిపారు. ఇదివరలో ఇంత అవస్థలకు గురికాలేదని, ప్రమత్తం ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. అతిమ్యాల్ బాధితులకు భోజన ఏర్పాట్లు సక్రమంగా లేవని కూడా తెలిసింది.

మల్కాజ్‌గిరి అభివృద్ధికి ముమ్మరంగా కృషి: ఛైర్మన్

మల్కాజిగిరి, ఆగస్టు 25:

మల్కాజ్‌గిరి మునిసిపాలిటీలోని మారుమూలప్రాంతాలను సైతం అభివృద్ధిపరచటానికి వివిధపార్టీలు, కౌన్సిలర్లతోపాటు సమిష్టిగా ముమ్మరంగా కృషిచేస్తున్నామని ఛైర్మన్ శ్రీ జి.సూర్యనారాయణరెడ్డి తెలియజేశారు. మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అనేక అభివృద్ధి పథకాలకు చెందిన విషయాలను వివరించారు.

మునిసిపల్ పరిధిలో నివసించే ప్రజలకు చేయవలసినవిన్నో పనులు ఉండగా ఆదాయం నామమాత్రంగా ఉండటంతో చేసిన అభివృద్ధి కనిపించక అంతంతమాత్రంగానే ఉంటున్నదని ఆయన అన్నారు. మునిసిపాలిటీలో 32వార్డులతో 175 కాలనీలు కలిగిన సువిశాలపరిధిలో ఎన్ని అభివృద్ధి పథకాలు తీసుకుని అమలుపరచినా అవి కనిపించటంలేదన్నారు.

మునిసిపాలిటీలో 1989 మార్చినాటికి 32 వార్డులలో సాధ్యమైనంతమేరకు మురికి కాల్వలు, బి.టి.రోడ్ల నిర్మాణం చేపట్టటం జరిగిందన్నారు. జూలైనెల 1981లో 3వ గ్రేడుగానున్న ఈ మునిసిపాలిటీ మార్చి 1987 నాటికి రెండో గ్రేడుకు చేరుకుందని ఆయన చెప్పారు.

అయితే సువిశాలపరిధిలో అత్యధికజనాభాతో అనివృద్ధిచెందిన ఈ మునిసిపాలిటీ మార్చి 1989లో మొదటిగ్రేడు మునిసిపాలిటీగా మార్చాలని సంబంధిత శాఖను కోరటం జరిగిందనీ దానికి సంబంధించిన అంశాలను అధికారులు పరిశీలిస్తున్నారని శ్రీ రెడ్డి చెప్పారు.

ప్రస్తుతం మునిసిపాలిటీకి సాలీనా కోటి రూపాయలఆదాయం లభిస్తున్నా దానిలో దాదాపు సగంవరకూ సిబ్బంది జీతాలకు, యంత్రాంగ నిర్వహణకు ఖర్చుకాగా మిగిలిన నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని ఆయన చెప్పారు.

మునిసిపాలిటీలోని మురికివాడలను అభివృద్ధిపరచటానికి రాష్ట్రప్రభుత్వం ఇస్తున్న ఇ.ఐ.ఎస్.స్కీములో కాస్మోపాలిటన్‌ల నిధులు ఆయా ప్రాంతాలను అభివృద్ధిపరచటానికి ఏమాత్రం చాలటంలేదని ఛైర్మన్ తెలిపారు.

ఆర్.టి.సి. బస్సులు అధికంగా తిరిగే ప్రధానరహదారులు, మురికికాల్వల నిర్మాణంబాధ్యత రాష్ట్రప్రభుత్వం చేపడితే మునిసిపాలిటీలకు కొంత ఆర్థిక భారతం తగ్గి ఊరట కలుగుతుందని చెప్పారు.

3 సంవత్సరాల క్రితం ఎన్నికైన మునిసిపల్‌కౌన్సిల్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి వివిధ వార్డులలో రు.40లక్షల ఖర్చుతో 80కి.మీ పొడవుగల మురికి కాల్వలు, 37కి.మీ. బి.టి.రోడ్లు, 40 కి.మీ కంకరరోడ్లు, 68కి.మీ మట్టిరోడ్లు, 13.మీ సిమెంటురోడ్లు వేయటం జరిగిందని ఛైర్మన్ తెలియజేశారు.

కొన్నివార్డులలో పవర్‌బోరింగ్‌లు, కమ్యూనిటీహాళ్ళు, రు.3లక్షల వ్యయంతో గౌతమ్‌నగర్‌లో నీళ్ళుట్యాంకులు, గాయత్రినగర్‌లో మరో ట్యాంక్ నిర్మించినట్లు తెలిపారు. మునిసిపాలిటీల కౌన్సిల్ ఆమోదించిన దాదాపు రు. 1కోటి 50లక్షలు ఖర్చు కాగల పథకాలను అమలుపరచవలసి వున్నదని ఆర్థిక ఇబ్బందులవల్ల పథకాల అమలులో జాప్యం జరుగుచున్నదని ఆయన అన్నారు.

మునిసిపల్ పరిధిలో వివిధప్రాంతాలకు చెందిన గ్రామపరిధిలోని రహదారుల విస్తరణకు విస్తృతచర్యలు తీసుకుంటున్నామని శ్రీ రెడ్డి వివరించారు. కార్యాలయంలో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొనకుండా బయట ఒక "రిసెప్షనిస్టు"ని ఏర్పాటు చేశామన్నారు. మునిసిపల్ పరిధిలో జరిగే ప్రతి ప్రజాసంక్షేమపథకం నిర్వహణలో ప్రజలే ప్రత్యక్ష పరిశీలకులుగా ఉంటూ పనులను పర్యవేక్షించాలని కాంట్రాక్టర్లు, సిబ్బంది అవినీతికి పాల్పడకుండా చూడాలని ఆయన కోరారు.

ప్రజలు తమ సమస్యలను నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటానని శ్రీ సూర్యనారాయణరెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. (కం)

పరిసరాలరక్షణకు పచ్చనిచెట్లే మార్గం

మెట్టుగూడ, ఆగస్టు 25:

నగరశివారు ప్రాంతాలలోని పారిశ్రామికవాడల వలన కలిగే కాలుష్యంబారినుండి నగరప్రజలు తప్పించుకోవటానికి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నా ఆయా ప్రాంతాలలో పచ్చనిచెట్లను పెంచటమొక్కటే మార్గమని రాష్ట్ర సాంఘికసంక్షేమశాఖ మంత్రి డాక్టర్ గీతారెడ్డి అన్నారు.

తార్నాకా హౌస్తా నుండి మెట్టుగూడ వరకుగల ప్రధానరహదారి కిరువైపులా చెట్లను నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని పైవిధంగా అన్నారు.

భారత మాజీ ప్రధాని అలిండియా కాంగ్రెస్(ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా స్థానిక కాంగ్రెస్(ఐ) నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున ఏర్పాటుచేసిన ఈ చెట్లు నాటే కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

వర్షం పడుతున్నా లెక్కచేయకుండా కార్యకర్తలు ఉత్సాహంతో నినాదాలు చేస్తుండగా, సికింద్రాబాద్ శాసనసభ్యురాలు శ్రీమతి మేరీరవీంద్రనాథ్, ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ కోదండరెడ్డి, పి.సి.సి. సంయుక్తకార్యదర్శి శ్రీ మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ పి.సి.సి. కార్యవర్గసభ్యులు, ప్రముఖ స్థానిక కాంగ్రెస్ నాయకులు శ్రీ ఎం.బాల్‌రాం చెట్లను నాటారు.

శ్రీ రాజీవ్‌గాంధీ 46వ జన్మదిన సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంతో పాల్గొన్నందుకు ఆమె కార్యకర్తలను అభినందించారు. కాంగ్రెస్‌పార్టీకి కార్యకర్తలెప్పుడూ అండగా నిలబడుతూ పార్టీ విజయానికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని శ్రీ బాల్‌రాం ప్రశంసించారు.

రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ అర్బన్‌జైలింగ్ సెక్రటరీ శ్రీ పి.లక్ష్మణ్, మాజీ శాసన సభ్యులు శ్రీ కొండా లక్ష్మారెడ్డి, ఇతర పార్టీనాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారిలో ఉన్నారు. (కం)

అడిక్‌మెట్ రైల్వేక్రాసింగ్ దగ్గర ఓవర్‌బ్రిడ్జి నిర్మించాలి-నగర కార్పొరేటర్

అడిక్‌మెట్, ఆగస్టు 25:

తార్నాకా నుండి జామైఉస్మానియాయూనివర్శిటీ దగ్గర విద్యానగర్ చేరే ప్రధాన రహదారిమీద అడిక్‌మెట్ దగ్గరున్న జామైఉస్మానియా రైల్వేక్రాసింగ్ దగ్గర ఓవర్‌బ్రిడ్జిని వెంటనే నిర్మించి ప్రజానష్టమును నివారించాలని నగర కార్పొరేషన్‌లోని దాదానగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీ వెంకటేశ్వరరావు రైల్వే అధికారులను కోరారు.

నగరంనుండి, తార్నాకా ఆవై ఇతర రజిల్లాలకు వెళ్ళే ప్రభుత్వ, ప్రైవేటు భారీ వాహనాలను యూనివర్శిటీ రోడ్డులో అనుమతించకపోవటంతో ఈ రోడ్డు అత్యంతరద్దీగా మారి, జామైఉస్మానియా క్రాసింగ్ దగ్గర గంటలతరబడి ప్రజలు నిలబడి ఇబ్బందుల నెదుర్కొనవలసి వస్తున్నదనీ, ఈ ప్రాంతంలో నిర్మించతలపెట్టిన బ్రిడ్జిని వీలైనంత త్వరగా నిర్మించాలని ఆయన కోరారు.

నగరంలోని వివిధ ప్రాంతాల నుండి యూనివర్శిటీకి వచ్చిన ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణీకులు ఈ ప్రాంతంలో పడేపడే గేటుపడటంతో తీవ్రమైన ఇబ్బందుల నెదుర్కొంటున్నారని ఆయన వివరించారు.

గత ప్రభుత్వం ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కేంద్రప్రభుత్వం, రైల్వేశాఖవారికి చేసిన ప్రతిపాదనను దృష్టిలో ఉంచుకుని రైల్వేశాఖవారు 1990-91 సంవత్సరానికి మంజూరుచేసిన రైల్వేబడ్జెట్‌లో జామైఉస్మానియా బ్రిడ్జి నిర్మించటానికి 1,15,32,000 రూపాయలు కేటాయించిందని వారు తెలిపారు. అదేవిధంగా నగర కార్పొరేషన్ వారూ రెండ 2,07,62,000 కేటాయించటం జరిగిందన్నారు. అయినా ఇంతవరకు అధికారులు నిర్మాణ కార్యక్రమం చేపట్టలేదని ఆయన అన్నారు. (కం)

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నగరంలో ఊరేగింపుగా వెడుతున్న స్టాన్లీ కళాశాల విద్యార్థినులు

బంగారంకోసం ఆయుధాలు అమ్ముతున్న భారతవ్యాపారి

జోహాన్స్‌బర్గ్, ఆగస్టు 25:

భారతవ్యాపారస్తుని నాయకత్వంలో ఆయుధాలకోసం దొంగబంగారం మారకం జరుగుతున్న ఉదంతంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు ప్రముఖ వార్తా పత్రిక తెలియజేసింది.

అంగ్లో అమెరికాసంస్థకు చెందిన అధికారప్రతినిధిని ఉటంకిస్తూ, దేశంలో అత్యధిక గనులున్న ప్రాంతమైన జోహన్స్‌బర్గ్‌లోని ఏదో ఒక కంపెనీ ఇందులో భాగస్వామ్యమయినట్టు తెలియజేసింది. లక్షలాది డాలర్లమారకం జరుగుతున్నట్లు అపత్రిక పేర్కొన్నది.

సోవియట్ యూనియన్ రూపొందించిన ఎ.కె. 47 తుపాకులు, మఖరోవ్ పిస్టల్స్, ప్లాస్టిక్ మందుగుండు సామగ్రిని బంగారంతో మార్చుకుంటున్నట్టు ఆరోపణలున్నట్టు పత్రిక తెలియజేసింది.

ఇప్పటికే రవాణాచేసినవి 400 లక్షల డాలర్ల విలువకలిగినవని పత్రిక పేర్కొన్నది.

గని కార్మికులు దొంగతనంగా సేకరించిన బంగారాన్ని బోట్స్‌వానా ద్వారా విదేశీ వ్యాపారులకు ఆయుధాలకోసం రవాణా చేసినట్టు అపత్రిక తెలియజేసింది.

భారతవ్యాపారి కొనసాగిస్తున్న ఈ వ్యాపారం మామూలు దుకాణాల ద్వారా కూడా జరగుతున్నట్టు పోలీసుతెలిపారు.

ఈ విషయాన్ని బయట పెట్టడం ద్వారా, పోలీసుకు ప్రాణభయం ఏర్పడిందని, ఇంటినుండి వెళ్ళిపోయి అజ్ఞాతంగా ఉంటున్నారని అపత్రిక పేర్కొన్నది.

ఈకేసు విషయంలో పరిశోధన జరుగుతున్నట్టు పోలీసులు ధృవీకరించారు.

నకిలీచౌకడీపో సంఘంపై చర్యతీసుకోవాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25:

జంటనగరాల చౌకధరల దుకాణాల సంక్షేమ సంఘం పేరిట "హైదరాబాద్ ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్ అసోసియేషన్" అనే మరో సంఘం వారు, అక్రమంగా దుకాణదారుల నుండి వరద బాధితుల సహాయనిధి వేలాదిరూపాయిలు వసూలు చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినా చర్యలేమీ తీసుకోలేదని ట్విన్‌సిటీ ఫెయిర్ ప్రైజ్‌షాప్ డీలర్స్ వెల్‌ఫేరో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నర్సింగదాస్‌శర్మ ఇక్కడ అన్నారు.

తమ సంస్థ "ది ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్" రిజిస్టర్ అయి గుర్తింపబడినసంస్థ అనీ తమకు రిజిస్ట్రేషన్ 309/83 ఉందనీ శ్రీ శర్మ చెపుతూ పేరులో కొద్దిమార్పు చేసి మరో సంస్థ విరాళాలు అక్రమంగా వసూలుచేస్తున్నారని ఆరోపించారు.

అయితే పోటీసంస్థలవారు దసీదులను మాత్రం "ది ఫెయిర్‌ప్రైస్ షాప్ డీలర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్" పేరుతో ఇచ్చినా వారి రిజిస్ట్రేషన్ నంబరు, చిరునామాలు లేవని ఈ విషయం తెలియని దుకాణదారుడే మోసపోతున్నారని శ్రీ శర్మ అన్నారు.

ఈ విషయంపై రాష్ట్ర హోంశాఖను చూస్తున్న శ్రీ డి.కె.సమరసింహారెడ్డికి చెరొక మెమొరాండం ఇచ్చామనీ, దానిపై చర్యలు తీసుకుంటున్నట్లు కనబడటంలేదని ఆయన అన్నారు.

బాలలసదస్సుకు జతోయదూరం

ఐక్యరాజ్యసమితి, ఆగస్టు 25:

బాలల సమస్యలపై జరగనున్న అంతర్జాతీయ శిఖరాగ్రసమావేశానికి పాకిస్తాన్ తాత్కాలిక ప్రధాని గులామ్‌ముస్తాఫా జతోయి సహాధ్యక్షత వహించే అవకాశాలు లేవని నిర్వాహకులు తెలిపారు.

ఆయనకు బదులు మారి అధ్యక్షుడు మౌసాతరోర్‌ను ఎంపికచేయాలని వారు ప్రపంచవ్యాప్తంగా బాలల కష్టనష్టాలపై అంతర్జాతీయస్థాయిలో చర్చించడానికి సెప్టెంబర్ 29,30 తేదీలలో నదస్సు జరగవలసివుంది. దీనిలో 58దేశాల అధినేతలు పాల్గొంటారు. ముస్లిం దేశానికి ఎన్నికైన తొలి మహిళా ప్రధానిగానే కాక ఈ సదస్సుకు పిలుపు యిచ్చిన వ్యక్తిగా కూడా శ్రీమతి బెనజీర్‌కు ప్రాముఖ్యతవుంది. ఈ సదస్సు నిర్వహణకు శ్రీమతి బెనజీర్‌తోపాటు కెనడానేత బ్రెయిన్‌ముల్రోని, స్వీడన్ నేత ఇన్‌గ్వార్‌కార్ల్‌సన్, ఈజిప్టు అధ్యక్షుడు హోస్నీ ముబారక్ మెక్సికో నేత కార్లోస్ సలినస్, మాలి అధ్యక్షుడు తరోర్ కూడా పిలుపు యిచ్చారు. ఈ సదస్సుకు శ్రీమతి బెనజీర్, ముల్రోని సంయుక్తంగా అధ్యక్షత వహించవలసి వుంది.

ఇప్పుడు శ్రీమతి బెనజీర్ స్థానంలో అమెరికాలో పుట్టిన సలినస్‌ను కానీ, పారిశ్రామిక దేశానికి ప్రాతినిధ్యంవహిస్తున్న కార్ల్‌సన్‌ను కానీ, గల్ఫ్ సంక్షోభంతో తీరికలేని ముబారక్‌ను కానీ ఎంపికచేయడం నిర్వాహకులకు యిష్టంలేదు. ముల్రోనితో పాటు అధ్యక్షత వహించేవ్యక్తిని పైపారం జెనీవాలో ప్రకటిస్తారు. సదస్సుకు సహాధ్యక్షత వహించడానికి నిరాకరించిన జతోయి సదస్సులో పాల్గొనడానికి మాత్రం నిర్ణయించుకున్నారు.

నాచారం-అబ్సిగూడ ప్రయాణీకులకు అదనంగా బస్‌సౌకర్యం

కుషాయిగూడ, ఆగస్టు 25:

కుషాయిగూడా, మట్టుప్రక్కల ప్రాంతాలలో పనిచేసే కార్మికులు నాచారం, అబ్సిగూడ ప్రాంతాలకు వెళ్ళాలంటే రెండుబస్సులు మారవలసివస్తున్నదని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కుషాయిగూడా డిపోకు అదనంగా ఇచ్చిన 5 కొత్త బస్సులలో కొన్నింటిని వారి సౌకర్యానికి నడుపుతున్నామని డిపో మేనేజరు శ్రీ ఎస్.రవీంద్రబాబు తెలియజేశారు.

ఈ ప్రాంతంలో అత్యంతరద్దీ పెరిగినందున ప్రయాణీకులకు సమస్యలను తీర్చటానికి అదనంగావేసిన బస్సులు సరిపోగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. డిపోలో మొత్తం 98 బస్సులు నడుస్తున్నాయని ఆయన అన్నారు.

ప్రస్తుతం కొన్ని బస్సులను ఇ.సి.ఐ.ఎల్., అశోక్‌నగర్, నాచారం, అబ్సిగూడాలమీదుగా పికింద్రాబాద్‌కి నడిపితే ఆ ప్రాంతంలోని ప్రయాణీకులకు అధిక సౌకర్యం కలుగుతుందని ఆయన తెలిపారు (కం).

వ్యవసాయవర్సిటీలోఅన్నీఅక్రమాలే!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరుగుతోన్న అక్రమాలపై అవకతవకలపై విచారణ జరిపించి దోషులను శిక్షించాలని శ్రీ జల్లి సిద్దయ్య (జనతాదళ్), శ్రీ ఎం.ఓంకార్ (ఎం.సి.పి.ఐ.), శ్రీ యాదగిరిరెడ్డి (సి.పి.ఐ.), డా.పి. శంకర్‌రావు (కాంగ్రెస్.ఐ) తదితర విభిన్నపక్షాలకు చెందిన నాయకులు నేడిక్కడ సంయుక్తంగా విర్చాటుచేసిన ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో డిమాండ్ చేశారు.

యూనివర్శిటీ అధికారులు అధ్యాపకులకు సంబంధించిన మెరిట్ ప్రమోషన్ పథకాలలో అవకతవకలకు పాల్పడ్డారని, ఐ.సి.ఎ.ఆర్. నిబంధనలకు విరుద్ధంగా ఈ స్కీము సూత్రాలను పలుసార్లు మార్చడం జరిగిందని వారు ఆరోపించారు. దీనివల్ల పదేసి సంవత్సరాల సర్వీసువున్న అధ్యాపకులు మెరిట్ ప్రమోషన్ స్కీముకు అర్హులు కాకుండా పోయారని దాంతో వర్శిటీ అధ్యాపకుల్లో నిరాశ,నిస్పృహలు చోటుచేసుకున్నాయని వారు వివరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకాల్లో రిజర్వేషన్ నిబంధనలు పాటించలేదని వారు ఆరోపించారు. మొదట చెసుకబడిన తరగతులకోసం 13 పోస్టులను ప్రకటించారని, ఈ పోస్టులకుగాను అనేకమంది బి.సి. అభ్యర్థులు అప్లికేషన్లు పంపుకోవడం జరిగిందని అయితే ఈ కేటగిరిలో 12మంది అర్హులైన బి.సి. అభ్యర్థులను ఇంటర్వ్యూచేసి కేవలం ఇద్దర్ని మాత్రమే భర్తీచేసి మిగతా 11 పోస్టుల్లో బి.సి.లు కానివారిని నియమించారని శ్రీ సిద్దయ్య పేర్కొన్నారు.

'ఎగ్రోనామి' డిపార్టుమెంటులో ఎనిమిది పోస్టులను ప్రకటించి తొమ్మిదిమందిని నియమించడం జరిగిందని, ఎడ్వర్టైజ్‌మెంటుకు విరుద్ధంగా ఒక పోస్టును అదికంగా సృష్టించి భర్తీ చేశారని అభిలక్షనాయకులు చిమర్శించారు.

హోమ్‌సైన్స్ కళాశాలలో నిబంధనలకు విరుద్ధంగా నియోగం జరిగిందనీ, ఈ వ్యవహారంపై నియమించిన దర్యాప్తు కమిషనింపం ఈ అంశాన్ని పునరావృతంకాకుండా వారు వివరించారు. ఈ వ్యవహారంలో భాగంవున్న అరుగురు ఉన్నతాధికారులను బోర్డు మేనేజిమెంట్ సస్పెండ్ చేయడం జరిగిందని, అయితే ఆఫీసర్ లందరికీ ఆ తర్వాత విశ్వవిద్యాలయంలో ఉన్నతపదవులను బహూకరించారని ఆరోపించారు. వర్శిటీ కార్యాలయాలను ఆడిట్ చేసిన సి.ఎ.జి. యూనివర్శిటీ వ్యవహారాలను తప్పుపట్టిన సంగతిని వారు గుర్తుచేశారు.

అక్రమాలు, అవకతవకలు యూనివర్శిటీ అధికారులకు మామూలైపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అవకతవకలపై విచారణ జరిపి ఇలాంటి పునరావృతం కానివ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

మిగులుజలాలపై వివాదంవ్యర్థం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

ప్రస్తుతం కృష్ణానది మిగులు జలాలను గురించి ప్రస్తావించడం అవసరమని రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో వుంచుకుని ఈ విషయాన్ని వివాదంగా చేయకూడదని ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, మాజీ మంత్రి శ్రీ పి. గోవర్ధన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. 2000 సంవత్సరంవరకు కృష్ణాజలాలను ఎలాగూ వినియోగించుకుంటాం కాబట్టి ప్రస్తుతం ఆ అంశంపై చర్చించడం అర్థరహితమని ఆయన అన్నారు. నేడిక్కడ ఏర్పాటు చేసిన ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన ప్రసంగించారు.

ఇటీవల మైసూరులో ముగ్గురు ముఖ్యమంత్రుల సమావేశంలో ప్రతిపాదించిన నాలుగు సూత్రాలను అసెంబ్లీముందు, ప్రతిపక్షనాయకుల ముందు, పార్లమెంటుల ముందు చర్చకు పెట్టడంపై హర్షం వ్యక్తం చేసేదిపోయి శ్రీ ఎన్టీఆర్, ఆయన పార్టీ వారు సి.హెచ్. విద్యాసాగరరావు తదితరులు విమర్శించడానికి పూనుకోవడం దురదృష్టకరమని శ్రీ గోవర్ధన్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

శ్రీ ఎన్టీఆర్ తమ మెండైనఖరితో గతంలో కేంద్రంలో వున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై నోరుపారేసుకున్నారని, అయితే దానివల్ల ఆయన సాధించిందేమీలేదని ఇలాంటివమలతోటే ఏడేళ్ళ సమయం వృధాగా గడిచిపోయిందని శ్రీ గోవర్ధన్ రెడ్డి మాటుగా విమర్శించారు.

శ్రీశైలం ఎడమకాలువ విషయాన్ని ఎన్టీఆర్ రాజకీయలబ్ధికోసమే వాడుకున్నారని, గత ఏడు సంవత్సరాల పాలన కాలంలో కనీసం తెలుగుదేశం ప్రభుత్వం టన్నల్ సర్వేకూడా జరిపించలేకపోయిందని మొత్తం 350 కోట్లు కేటాయించినా అందులో వారు కేవలం 35 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని, ఈ ముప్పై అయిదుకోట్లతో పనులకు గాను 11 కోట్లు మాత్రమే వ్యయం చేశారని ఆయన వివరించారు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం టన్నల్ సర్వే జరుపుతున్నదని చెబుతూ ఈయేడాది చివరకల్లా ఇన్‌వెస్టిగేషన్ నివేదికను, ప్రతిపాదనలను కేంద్రానికి పంపుతామని శ్రీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు.

ఆ తర్వాత 'రిజర్వేషన్ల' గురించి మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలవారికి రిజర్వేషన్ వుండాలని అయితే అవి ఆర్థిక ప్రాతిపదికపైవుంటే ప్రయోజనకరమని శ్రీ గోవర్ధన్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. ఒకసారి రిజర్వేషన్ ఆ సౌకర్యం...అనుభవించిన వారికి తిరిగి ఆసౌకర్యాన్ని కల్పించకూడదని ఆయన సూచించారు.

జహీరాబాద్ పశువధశాల ఆపకపోతే ప్రత్యక్ష చర్య

సంగారెడ్డి, ఆగస్టు 25:(నవవార్త)

మెదక్‌జిల్లా జహీరాబాద్ సమీపంలోత్రిగారియో, కన్‌సర్వ్ అల్లానా పశువధశాల నిర్మాణాన్ని ఆపడం, ఆ ఫ్యాక్టరీలైసెన్స్ లన్నింటిని వారంరోజులలోగా రద్దు చేయకపోతే, తాము ప్రత్యక్ష చర్యకు పూనుకుంటామని, గత మంగళవారం సాయంత్రం జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో జహీరాబాద్ యాంత్రిక ప్రతినిధుల సమావేశంలో జహీరాబాద్ యాంత్రికశాఖ తలేజాసవరోధ్ సమితి నాయకులు డాక్టర్ ఎ.కిషన్‌రావు శ్రీ పవ్వాల ప్రభాకర్ హెచ్చరించారు.

పరిశ్రమల స్థాపనకు ఆగ్రామ పంచాయతి లేక మున్సిపాల్ అనుమతిస్తామని, పశువధశాలకు జహీరాబాద్ మండల ప్రజాపరిషత్ అనుమతివ్వడం ఒక విడ్డూరంగా ఉన్నదని ఈ నాయకులు విమర్శించారు. ఆ అనుమతి పొందాక, ఫ్యాక్టరీ నిర్మాణానికి 111 ఎకరాల భూమిని తీసుకొని, దానిలో 25 ఎకరాలలో నిర్మాణాన్ని ప్రారంభించారని, సన్నకారు, చిన్నకారు రైతులకిచ్చిన భూమిని తిరిగి ప్రభుత్వం తీసుకొని ఈ ఫ్యాక్టరీకి ఇవ్వడం మరింత విడ్డూరమని డాక్టర్ కిషన్‌రావు దుయ్యబట్టారు.

ఈ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతున్నా స్థలం కేవలం పశువులు మేమడానికి వచ్చి కబుయలుగా ఉండగా, ఆదేస్థలం పశువులను వధించడానికి అనుమతించడం శోచనీయమని ఆయన ఆరోపించారు. అంతేగాక ఎత్తైన ప్రదేశంలో ఈ పరిశ్రమ నిర్మాణం ఆరంభించారని, 1.40 లక్షల లీటర్ల నీటిని వాడుతూ దానిముండి 40,000 లీటర్ల నీటిని బయటకు వదలాలని, మరి ఆ నీరు పల్లానికి పోవడం తప్పదని తద్వారా కాలుష్య ప్రమాదం తధ్యమని డాక్టర్ కిషన్‌రావు హెచ్చరించారు. విమానాశ్రయానికి 25 కి.మీ పరిధిలోగా పరిశ్రమలు నెలకొల్పరాదని ప్రభుత్వ నిబంధన ఉండగా, బీదర్ విమానాశ్రయానికి 12 కి.మీ పరిధిలోనే ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి అనుమతి ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.

రుద్రారం వద్ద నిర్మాణంలో ఉన్న అలోకబీర్ ఫ్యాక్టరీలైన్స్ రద్దుతో ఒకవైపు జహీరాబాద్‌వద్ద మరో పశువధశాల నిర్మాణానికి నాను అనుమతివ్వడం గురించి ప్రభుత్వాన్ని శ్రీ పవ్వాల ప్రభాకర్ నిశితంగా విమర్శించారు. రోజుకు 50 టన్నుల పశుమాంసాన్ని ఎగుమతి చేయడానికి రు.30 కోట్లు అని చెపుతుండగా, రోజుకు 80 టన్నుల పశుమాంసం ఎగుమతి చేసే ప్రిగారియోకన్సర్వ్‌అల్లానా ఫ్యాక్టరీ నిర్మాణానికి కేవలం రు.2 కోట్లు మాత్రమే రిపోర్టులో చూపడంలో అంతరాన్ని అర్థంచేసుకోవచ్చునని డాక్టర్ కిషన్‌రావు విమర్శించారు.

రోజుకు 50 టన్నుల ఎముకలు, 10 టన్నుల కొవ్వు ఈ ఫ్యాక్టరీలో మిగులుతాయని వీటి ద్వారా కాలుష్యం తధ్యమని నాయకులు విమర్శించారు. వీరు గైకొనవలసే ప్రత్యక్ష చర్య విధానాలను తెల్పడానికి తిరస్కరించారు.

కిరాణాదుకాణంలో సారాపాకెట్ల విక్రేత సత్తెమ్మ అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

కిరాణా దుకాణంలో సారాయిపాకెట్లు విక్రయిస్తున్న శ్రీమతి సత్తెమ్మను నల్లకుంట పోలీసులు బుధవారం అరెస్టు చేశారు.

నల్లకుంట పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసరాజు కథనం ప్రకారం శ్రీమతి సత్తెమ్మ దుకాణంలో ప్రభుత్వ సారాయి పాకెట్లను విక్రయిస్తున్నట్టు పిర్యాదు అందడంతో వెంటనే వెళ్లి దుకాణంపై దాడి చేసి 60 సారాయి పాకెట్లను 12

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నగరంలోని పలుచోట్ల క్రియాశీల విద్యార్థుల 'కార్యాచరణ'

సినిమా ముచ్చట్లు

మగాడు

రొటీన్‌గా వచ్చే హీరో ఓరియెంటెడ్ యాక్షన్ చిత్రాలలో కథ, పాత్రలు, కథనం తీరు ఒకేవిధంగా వుండి విసుగు కలిగించడం ప్రేక్షకుల అనుభవం. కాని 'మగాడు' చిత్రం కొంచెం వైరైటీగా వుందని చెప్పవచ్చు. మామూలుగానే విలన్ ముఠా స్మగ్లింగు, కిడ్నాప్, హీరో విక్రం రంగప్రవేశం ఒంటరిపోరాటం మొదలయినవి వున్నాయి. డ్యూయట్లు, కథకు అవసరమున్నంతేనే వుంటాయి. కనుక కొంతవరకు రిలీఫ్.

'జాన్' అనే స్మగ్లరు తన ముఠా బలంతో బ్రాన్‌సుగర్ దొంగ రవాణా చేయిస్తూ వుంటాడు. అతనికి ఒక పోలీసు ఎస్.ఐ. కనపడంగా వుంటాడు, డి.ఐ.జి. ఎలాగైనా ఆ ముఠాను పట్టివేయాలని నిశ్చయించారు. పైగా కేంద్ర హోం మంత్రిని ఆ ముఠా కిడ్నాప్ చేసారు.100 కోట్లు కావాలని, పారిపోవడానికి ఒక విమానం సిద్ధం చేయాలని ఆదేశించింది. హీరో విక్రం ఒకనాటి పోలీసు అధికారి. సహచరుల ధోరణికి విసిగి వొకాదశంలో చేరాడు. అతన్ని మళ్లీ రప్పించి మంత్రి అతని పరివారం రక్షణ బాధ్యత వప్పగించారు. విక్రం ఎలా ఆపని సాధించాడు?

కథనంలో నస్పెన్సు నిలపడం విశేషం. ఇతివృత్తం ముఖ్యపాత్రధారుల చుట్టూ తిరుగుతుంది. కెమెరా వర్కు మెచ్చదగినది.

రాజశేఖర్, వంకాయల, లిజి, జీవిత తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు కె.మధు. సమర్పణ జీవిత. ఈ చిత్రం జంటనగరాలలో సంధ్య, మనోహర్, మేనక, మీరా, మరేష్ తదితర థియేటర్లలో విడుదలయింది. పంపిణీ శ్రీ వెంకటరమణ పిక్చర్స్. (డి.కె.ఎం.)

'మగాడు' యూనిట్‌తో గోష్ఠి

భాస్కర్ ప్యాలెస్‌లో 21 సాయంత్రం 'మగాడు' చిత్రం ప్రదర్శనానంతరం యూనిట్‌తో పత్రికాగోష్ఠి జరిగింది. దాసరి నారాయణరావు మాట్లాడుతూ చిత్రం హీరో రాజశేఖర్ ఒక 'డైనమైట్' అని తాము వంశీ ఆర్ట్సు అవార్డుల సభలోనే చెప్పామని అన్నారు. రాజశేఖర్ మిత్రులు, యువకులు ధైర్యంగా ముందుకొచ్చి ఈచిత్రాన్ని భారీ మొత్తానికి నైజాం ప్రాంతానికి కొనుగోలు చేశారని తెలిపారు. ఇది 'మరో అంకుశం' అన్నారు. దర్శకుడు, డైనమైట్ డిక్టేటరు(జీవిత) కృషి ఫలితమే ఈ చిత్రం అని వివరించారు. చిత్రాన్ని నాచెల్లిగా తీయాలని జీవిత భావించిందని, కనుక ఇది కమర్షియల్ సక్సెస్ అని చెప్పారు.

మురళీమోహన్ మాట్లాడుతూ ఈ చిత్రానికి మాతృక మలయాళ చిత్రమన్నారు. వ్యయం చాలా ఎక్కువేనని, రాజశేఖర్ నటన చూడగా ఇతరులు అలాటి పాత్రలకు సరిపోరని తమ ఉద్దేశమనీ అన్నారు.

దర్శకుడు మధు, బాబుమోహన్ గోష్ఠికి హాజరయ్యారు. చిత్ర నిర్మాణంలో ఎదురయిన ఇబ్బందులను జీవిత ప్రస్తావించారు. మలయాళ చిత్రం చూసి ఆంగ్ల చిత్రంవలే వుందని ఫీలయామని రాజశేఖర్ అన్నారు. మధు దర్శకత్వంలో తీయాలన్న కోరిక వెలిబుచ్చిందన్నారు. శ్రీ వెంకటరమణ పిక్చర్స్ ప్రతినిధి ధన్యవాదాలర్పించారు.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా సచివాలయం వద్ద రాస్తారోకో

హమాలీలుగామారిన ఆల్విన్ అప్రెంటిస్‌లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 25:

నగరంలోని ఆల్విన్ కంపెనీలో పని చేస్తున్న 'అప్రెంటిస్' ఉద్యోగులను నియమాలకు విరుద్ధంగా ఉత్పత్తి పనులు చేయిస్తున్నారనీ, హమాలీలుగా కూడా పనిచేయిస్తున్నారనీ పేర్కొంటూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్మికవిభాగం అధ్యక్షుడు శ్రీ కె. జగన్ మోహన్‌రావు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ చిత్తరంజన్‌దాస్‌కి ఒక విజ్ఞాపనపత్రం సమర్పించారు. రాత్రి పదిగంటలు దాటిన తర్వాత అప్రెంటిస్ వారితో పనిచేయించరాదని నియమం ఉన్నా పదకొండు గంటల రాత్రి దాటినా పనిచేయిస్తూ, ప్రమాదాలకు గురిచేస్తున్నారని ఆయన మంత్రికి తెలిపారు. పనిలో అప్రెంటిస్ కార్మికులకు ఎలాంటి ప్రమాదం జరిగినా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఆయన వివరించారు.

బస్సుకిందపడి బాలిక మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 25:

నగరశివారులోగల ఉప్పల్ రహదారిపై రోడ్డుదాటుతున్న జయమ్మ (7) అనే బాలికను ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే ఆమె మృతిచెందినట్టు పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామచంద్రాపురం పోలీసుస్టేషన్ పరిధిలో బి.హెచ్.ఇ.ఎల్ వద్ద జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో శ్రీ పి.సమన్‌కుమార్ అనే వ్యక్తి మరణించినట్టు పోలీసులు తెలిపారు. శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. రామచంద్రాపురం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒళ్లుకాలి ఇద్దరుయువకులుమృతి

బాలానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో వుంటున్న శ్రీ నరసింహ అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ఒళ్లుకాలి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు.

పోలీసుల కథనం ప్రకారం శ్రీ నర్సింహ నిద్రపోతున్న సమయంలో తల దగ్గర వున్న చిమ్మి ప్రమాదవశాత్తు క్రిందపడి నిప్పంటుకున్నట్టు తెలిపారు. తీవ్రంగా ఒళ్లుకాలిన ఆతన్ని చికిత్సకోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా శుక్రవారం రాత్రి మరణించినట్టు పోలీసులు తెలిపారు.

బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'నవనీత' చోరుడు-

(1వ పేజీ తరువాయి)

కుంటారు. ఇందుకోసం నిబంధనలను కూడా ఖాతరు చేయరని అర్హులను సైతం అణగదొక్కుతారని/అనేక సందర్భాల్లో ఆయనే రుజువు చేసుకున్నారుకూడా!

1. బాటనీ (వృక్షశాస్త్రం) డిపార్టుమెంట్‌లో సీనియర్లుగా వుండి చక్కని అకడమిక్ రికార్డు వున్న డా. శ్రీమతి భల్లా తదితర రీడర్లను పక్కకుపెట్టి డా. రాజ్‌గోపాల్‌కు ప్రొఫెసర్‌షిప్‌ను బహుకరించారు. ఈయన గతంలో ఎగ్జామినేషన్స్ కంట్రోలర్‌గా కూడా పనిచేశారు.

2. జువాలజీ డిపార్టుమెంటులో డా.వసంతాలాలికి 'కాన్సిక్వెంటల్ వేకన్సీ' క్రింద ఖాళీలేకపోయినా ప్రొఫెసర్‌గా ప్రమోషన్ ఇవ్వడం జరిగింది.

3. రసాయనశాస్త్ర విభాగంలో జూనియర్ టీచర్‌గా వున్న శ్రీ పి.ఎస్.ఎన్.రెడ్డి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌గాను, ఆతరువాత ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. వీరు వైస్ ఛాన్సలర్‌కు అంతరంగిక సన్నిహిత మిత్రులుగా మెలుగుతుంటారు. ఆకారణంచేత ప్రస్తుతం శ్రీ రెడ్డిగారు వి.సి.గారి ప్రత్యేక విధినిర్వహణాధికారిగా వ్యవహరిస్తున్నారుకూడా!

4. జువాలజీ డిపార్టుమెంట్‌లో జూనియర్‌గా వున్న డా. శంకరయ్యను రీడర్‌గా నియమించి రెండేళ్ళుకాకముందే నలుగురు సీనియర్ రీడర్లను పక్కకుపెట్టి ఆయనకు ప్రొఫెసర్‌షిప్పును ప్రసాదించారు.

5. హిందీ డిపార్టుమెంట్‌లో రెండేళ్ళు పనిచేసిన డా. మోహన్‌సింగ్‌ను రీడర్‌గా ప్రమోట్ చేసి వెనువెంటనే స్టూడెంట్ అఫైర్స్ డిపార్టుమెంటుకు అధినేతని చేసి ఆతరువాత అదే డిపార్టుమెంట్‌కు 'డీన్'గా నియమించారు.

6. రీడర్‌గా వున్న శ్రీ రాజిరెడ్డిని 'కరస్పాండెన్స్ కోర్సుల విభాగానికి డైరెక్టర్‌గా నియమించారు. ఈ నియామకానికి అర్హులైన అనేకమంది సీనియర్ ప్రొఫెసర్లను పూర్తిగా అలక్ష్యంచేసి అన్యదీయుడైన శ్రీ రెడ్డిని ఈపదవిలో కూర్చోపెట్టారు.

7. 'కెమిస్ట్రీ' డిపార్టుమెంటు'లో కేవలం లెక్చరర్‌గా మాత్రం వున్న డా. భరత్‌కుమార్‌ను నిజాంకళాశాలవంటి ప్రతిష్ఠాత్మకకాలేజీకి వైస్ ప్రిన్సిపాల్‌గా నియమించి ఆ తరువాత అదే కాలేజీకి ప్రిన్సిపాల్‌గా నేశారు. ప్రస్తుతం ఈయన సైఫాబాద్ (పి.జి) సైన్సు కళాశాల ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు.

8. పబ్లిక్ అడ్మినిస్ట్రేటివ్ డిపార్టుమెంటులో కేవలం రీడర్‌గా వున్న శ్రీ ఎ.వి.సత్యనారాయణరావుకు ప్రొఫెసర్‌గా హోదా కల్పించి బిజినెస్ మేనేజిమెంట్ విభాగంలో నియమించారు. ఈ డిపార్టుమెంట్లో ఎందరో సీనియర్ రీడర్లు వున్నప్పటికీ వారెవరికీ రాని ప్రొఫెసర్‌షిప్ ఈయనను వరించింది. శ్రీ సత్యనారాయణగతంలో చీఫ్‌వార్డెన్‌గా కూడా పనిచేశారు.

పైకేటలు, అర్హతలక్షణాలు, బంధుప్రీతి వలాంతాట్టకు చేందంతో ఉస్మానియాలో నేడు ఒకకొత్తరకపో 'భజనపరుల సంస్కృతి' అవతరించింది. దేశంలో పేరెన్నికగన్న అత్యుత్తమ విద్యాకేంద్రంగా విలసిల్లిన ఉస్మానియా ఈస్థితికి దిగజారడం దురదృష్టకరం!

మూడవ టెస్టులో భారత్ భారీస్కోరు

ఓవల్, ఆగస్టు 25:

ఇక్కడ జరుగుతున్న భారత-ఇంగ్లాండ్ మూడవ క్రికెట్ టెస్టులో భారతజట్టు తమ మొదటి ఇనింగ్స్‌లో ఈ సీరీస్‌లో మొట్టమొదటిసారిగా భారీస్కోరు సాధించింది. నిన్న సెంచరీ చేసిన భారతవైస్‌కెప్టెన్ రవిశాస్త్రి మరింత చక్కగా బ్యాటింగ్‌చేసి 187 పరుగులు సాధించడం, కపిల్‌దేవ్ విశ్వరూపం ప్రదర్శించి వేగంగా సెంచరీసాధించడం శుక్రవారం ఆట విశేషాలు.

శుక్రవారం ఉదయం రెండవరోజు బ్యాటింగ్ ప్రారంభించిన భారతజట్టు కొద్దిసేపటికే ఫ్రేసర్ బౌలింగ్‌లో మనోజ్ వికెట్ పోగొట్టుకుంది. మనోజ్ 28 పరుగులు చేసి అవుటయ్యాడు. వెంటనే సచిన్‌తెండూల్కర్(21) కూడా కొత్త బౌలర్ విలియమ్స్ బౌలింగ్‌లో రెండవ స్లిప్‌లో వున్న అలన్‌ల్యాంబ్‌కి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అప్పుడు రంగంలోకి ప్రవేశించిన కపిల్‌దేవ్ మెరుపు వేగంతో ఇంగ్లాండ్ బౌలర్లపై దాడిచేశాడు. 75 బంతుల్లో తొమ్మిది బౌండరీలతో అర్ధసెంచరీ పూర్తిచేసిన కపిల్‌దేవ్, రవిశాస్త్రితో కలసి ఏడవ వికెట్ భాగస్వామ్యానికి 110 పరుగులు చేసిన అనంతరం రవిశాస్త్రిని భాగస్వామిగా కోల్పోయాడు. శాస్త్రి మొత్తం 561 నిముషాలు బ్యాటింగ్ చేసి, నాలుగువందల ముప్పయి అయిదుబంతులనెదుర్కొని ఇరవై మూడు బౌండరీలతోనవతన బెస్ట్ జీవితపు అత్యధిక స్కోరు సాధించి వెనుదిరిగాడు. డబుల్ సెంచరీకి అతి చేరువలోవున్న శాస్త్రి, మాల్కం బౌలింగ్‌లో అఫ్ స్టంప్ అవతలికిపోతున్న బంతిని అడబోయి లాంబ్‌కి క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. రవిశాస్త్రికి ఈ సీరీస్‌లో ఇది రెండవ సెంచరీ.

శాస్త్రి స్థానంలో వచ్చిన వికెట్‌కీపర్ కిరణ్‌మోరే, కపిల్‌దేవ్‌లు కలసి చక చక స్కోరు పెంచుతూ పోయారు. టీ సమయానికి 93 పరుగులతో ఆడుతున్న కపిల్‌దేవ్ టీ విరామానంతరం 99 పరుగులు వద్ద హెమ్మింగ్స్ బౌలింగ్‌లో చక్కని బౌండరీ కొట్టి తన క్రికెట్ జీవితంలో ఏడో సెంచరీ పూర్తి చేశాడు. కపిల్ మొత్తం 183 నిముషాలలో 130 బంతులలో 16 బౌండరీలతో 110 పరుగులుచేసిన అనంతరం హెమ్మింగ్స్ బౌలింగ్‌లో భారీ షాట్ కొట్టబోయి రసెల్ చేతిలో స్టంప్డ్ అయ్యాడు. మోరే విజృంభించి ఆడి 9 బౌండరీలతో 61 పరుగులుచేసి నాట్‌ఔట్‌గా మిగిలాడు. వానన్ 15 పరుగులకు అవుటయిన తరువాత భారత్, స్కోరు 606 పరుగులవద్ద వుండగా ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది.

కేవలం 12 ఓవర్లు బ్యాటింగ్‌చేసిన ఇంగ్లాండ్ జట్టు, ఆదిలోనే తమ మొదటి వికెట్ కోల్పోయింది. అర్థర్‌టన్, మనోజ్ బౌలింగ్‌లో వికెట్‌కీపర్ మోరేకి క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే ఇంగ్లాండ్‌జట్టు మొత్తం 407 పరుగులు చేయవలసి వుంది. ఆటముగిసే సరికి గూచ్ 5 పరుగులతో, నైట్‌వాచ్‌మన్ విలియమ్స్ 15 పరుగులతో ఆటలో వున్నారు.

కల్లునిషేధంఆలోచనపై గీతపారిశ్రామికులవిమర్శ

హైదరాబాదు, ఆగస్టు 25:

కర్నాటకలో మాదిరి మన రాష్ట్రంలో కూడా కల్లు విక్రయాలను నిషేధించాలని ఆలోచిస్తున్నట్లు ప్రభుత్వ ఉన్నత అధికారులు ప్రకటించడాన్ని శ్రీ లింగాల గోవర్ధన్‌గౌడ్, శ్రీ బండి నర్సాగౌడ్ తీవ్రంగా విరసించారు.

కర్నాటకలోకల్లుకు కావల్సిన ప్రధాన ముడి సరుకైన ఈత, తాటి మొదలగు గీత చెట్లు లేనందున కర్నాటక ప్రభుత్వం కల్లు విక్రయాలను నిషేధించింది కాని, మన రాష్ట్రంలో ఈత, తాటి కొట్టరి మొదలగు గీత చెట్లు పుష్కలంగా కోట్ల కొలది వనరులవనరుగా వుండగా, కల్లు విక్రయాలను నిషేధించడానికు ప్రభుత్వం ఆలోచించడం దురదృష్టకరమేకాకుండా లోగడ తెలంగాణా ప్రాంతాల పరిరక్షణ సమితి అధ్యక్షులుగా వ్యవహరించిన సమయంలో గీత సహకార సంఘాలు కొనసాగాలని వాదించిన చెన్నారెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా కొనసాగుతూ కల్లు విక్రయాలను నిషేధించాలనడం చాలా విడ్డూరంగా వున్నది.

ఒకవేళ కల్లును కల్తీచేసి విక్రయించడం రాష్ట్రంలో నలుచోట్ల కల్లు విషమవుతోందని కల్తీ కల్లును త్రాగి మరణిస్తున్నారన్న ప్రభుత్వ అభిప్రాయం, ఆరోపణ నిజమైతే అబద్ధమని రాష్ట్రంలో ఇంతవరకు కల్లు త్రాగి ఏ ఒక్కరు కూడా మరణించలేదు అంటూ చెబుతున్నారు. అంతేకాకుండా ఇద్దరు అధికారులు లంచగొండి అవినీతి దక్షిణమధ్య అలవాటుపడి ఆక్రమంగా సూపరింటెండెంట్(పి)గ్రేడు వేలాది కల్లు కల్తీ కేసులు నమోదు ఈ క్రింది స్థానాలు విచారణ జరిపి గీత కార్మికులపై కేసులు నిర్దోషులుగా గుర్తించి, రూ.25/- (ఇరవైఐదు రూపాయలు) జరిమానా విధించి వదిలివేయడం ఏమి నిర్దోషులుగా గుర్తించి, అధికారుల తప్పుడు కేసులను ఎదుర్కోవడానికి తప్పనిసరి తోడ్పడుతుంది.

కొట్టి వేయడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. అంతేకాకుండా ఈత, తాటి చెట్లనుండి పుట్టిన పానీయమే నీరా. ఈ నీరా పులిసివస్తుంది కల్లుగా మారుతుంది. నీరా గురించి చెబుతూ మహాత్మాగాంధీ నీరతో బెల్లం తయారు చేయవచ్చు, ఇది తీపిలా తియ్యగా వుంటుంది. కోట్ల రూపాయల విలువైన తాటిబెల్లం నీరా ఉత్పత్తి చేయడానికి మనకు అవకాశాలున్నాయి. దేశంలో పేదరికాన్ని నిర్మూలించడానికి ఈ ఉత్పత్తి ఉపయోగపడుతుందని చెప్పిన విషయం గుర్తించుకోవాలి.

రాష్ట్రంలోనున్న బడా సారాయి కంట్రాక్టర్లు వేలాది గ్యాలన్ల దొంగసారాయిని అక్రమంగా ఉత్పత్తి చేస్తూ విక్రయిస్తుంటే ఇట్టి దొంగ సారాయిని త్రాగి ఎందరో చస్తుంటే వెదవి విప్పలేని ఈ ప్రభుత్వం పోషకపదార్థాలు కలిగియుండి విరుపేద కార్మిక, కర్షకులకు పేదతిర్చే పానీయమైన కల్లు విక్రయాలను నిషేధించాలని ప్రతిపాదించడం గీత కార్మికులను నిరాశ్రయులను చేయడం కోసం ప్రభుత్వం రాష్ట్రంలో నున్న బడా సారాయి కంట్రాక్టర్లతో కుమ్మక్కై పన్నిన కుటిల రాజకీయమే. బడా సారాయి కంట్రాక్టర్లకు పరోక్షంగా ఇది మద్దతు పలుకడమే అని తెలిపారు.

ప్రభుత్వం తమ ఆలోచనను విరమించుకోవాలని లేకున్న రాష్ట్రంలో గీత పరిశ్రమపై జీవిస్తున్న దాదాపు 80 లక్షల గీత పారిశ్రామికులు తమ జీవనోపాధిని కోల్పోయి నిరుద్యోగులుగా మారుతారని, అంతేకాకుండా ప్రస్తుతం కొనసాగుచున్న గీత సహకార సంఘాలు తమ దయాదాక్షిణ్యములపై నడుస్తున్నాయన్న ఆలోచనను ప్రభుత్వం విడనాడాలని, లోగడ 1957 కు పూర్వం స్వర్గీయ శ్రీ కె. కాశీనాథం, స్వర్గీయ శ్రీ కె. రాజాగౌడ శ్రీ బి. ధర్మభిక్షం, శ్రీ గౌతు లచ్చన్న నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రంగా కొనసాగిన సహకార ఉద్యమం వలన అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత మాజీ రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి మంత్రి మండలిలో అబ్కారీ శాఖా మంత్రిగా కొనసాగిన స్వర్గీయ శ్రీ కళా వెంకట్రావు గీత కార్మికుల ఉద్భుతమైన ఉద్యమానికి తల ఒగ్గి గీత సహకార సంఘాలకు కల్లు దుకాణములను కేటాయించివారని, కాబట్టి రాష్ట్రంలో కల్లు దుకాణములు, గీత కార్మికులు సంఘటితంగా పోరాడి సాధించుకున్నామే కాని ఇవి ప్రభుత్వం పెట్టే భిక్షకాదని వారు వివరించారు.

రాష్ట్రంలో టి.సి.యస్.ఎ, టి.యస్.టి.ఎ క్రింద కల్లు దుకాణములు కలిగియున్న గీత కార్మికులందరు తమ జీవనోపాధిని సంరక్షించుకొనుటకు అన్ని వేళల సంసిద్ధముగా నుండాలని లోగడ ఎందరో ఎన్నోత్యాగాలు చేసిన ఫలితంగా మనకు సిద్ధించిన గీత సంఘాలను రక్షించుకొనే బాధ్యత గీత వృత్తిదారుల నుండి వచ్చిన ప్రతి నాయకుడిదీ వుందని, రాజకీయంగా ఎవరు ఏ పార్టీలో వున్నప్పటికినీ, ప్రస్తుతం ఈ గీతవృత్తికి మచ్చ వాటిల్లితే భావితరాల వారు మనల్ని క్షమించరన్న విషయాన్ని గుర్తించి, గీత సహకార సంఘాల పరిరక్షణకు చేయూత నివ్వాలని కల్లు గీత వృత్తిదారుల ఉపాధిని కొల్లగొట్టకుండా కాపాడుటకు ఉద్యుక్తులు కావాలని గీత పారిశ్రామిక నాయకులందరికి వారు విజ్ఞప్తి చేశారు.

అనారోగ్యానికి 'రక్షిత' మంచినీరు

నగరంలోని మలక్‌పేట ప్రాంతంలో మంచినీటి పంపుల్లో వస్తున్న మురికినీరు

అపరిశుభ్ర మంచినీళ్లతో కలిసిపోవడం ఇక్కడి విశేషం.

IN THE COURT OF THE SUBORDINATE JUDGE, CUDDAPAH
O.S.No.212/88

Mummadi Nageswara Reddy and others Plaintiffs

Vs

Pilli Pulla Reddy having died his Lrs P.Subbalakshmamma

—Defendant No.4

Notice To 4th Defandant

P.Subbalakshmamma D/o Late Pulla Reddy, 6/49 Marativeedi, Nabikota, Cuddapah.

The Plaintiffs filed the suit for recovery of sale advance paid to Late Pilli Pullareddy for Rs.63,750/0 on a agreement of sale executed by him on 5.10.1985. You are impleaded as LR and the suit to posted to 5.9.90 for your appearance. Please appear at 10.30A.M. in the above court. Otherwise the matter will be decided ex-parte.

S.R.SRIRAMAMURTHY, B.A.,B.L, Advocate for plaintiffs.

IN THE COURT OF THE SUBORDINATE JUDGE, CUDDAPAH
S.C.No.133/89

Rayalaseema Grameena Bank, Cuddapah

—Plaintiff

Vs

1. Chinna Yerranna s/o Ranganna Hindu, aged 39 Years, residing at Venkateswaranagar, near Industrial Estate, Cuddapah-2. Modapothurla Subbarayudu s/o Pitchaiah, Hindu, Aged 42 years, APHB 252 LIG II, Prakashnagar colony, Cuddapah.

—Defendants.

NOTICE

Please take notice that the plaintiff filed the suit against you.for recovery of Loan dues. The same stands posted to 5-9-90 for your appearance. Please attend the court on that day at 10.30 A.M. If you fail to attend the court the suit will be decided axparte.

K.NIRANJANKUMAR, Advocate for Plaintiff.



అనంతపురం జిల్లాలోని చాగళ్ళబ్యాలెన్సింగ్ రిజర్వాయిరు కు గురువారం నాడు [illegible] పెన్నా [illegible] బాబు [illegible] రెడ్డి

పాఠశాలబాగుకై విద్యార్థులఆందోళన

నకిరేకల్, ఆగస్టు 25:

నకిరేకల్‌లోని పాఠశాల అధ్వాన్నస్థితిలో ఏ వసతులూలేక, విద్యార్థులకు అసౌకర్యంగా మారిందని పాఠశాల విద్యార్థులు 350 మంది ఆకస్మికంగా ఆందోళనకు పూనుకున్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కుర్చీలు, బల్లలూ లేవని, క్రింద కూర్చోవలసివస్తోందని, భవనం కూలిపోయే పరిస్థితిలో వుందని, మరుగుదొడ్లులేక, త్రాగునీరు సౌకర్యాలులేక విద్యార్థులు అవస్థపడుతున్నారని వారు ఆరోపించారు. అధికారులు పట్టించుకోవడంలేదని తెలుపుతూ ఇటీవల ఆందోళనకు పూనుకున్నారు. రెవెన్యూ అధికారులు విద్యార్థులకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆకాశవాణి,

హైదరాబాద్ కేంద్రం

'జీ వ న రే ఖ'

ఆరోగ్య భాగ్యాన్ని పెంపొందించే ప్రత్యేక సీరియల్ కార్యక్రమం ఈ రోజు ఉదయం - ప్రతి ఆదివారం ఉదయం 8 గం.30 ని.లకు హైద్రాబాద్ - ఎ కేంద్రం నుంచి 406.5. మీ.738 కి.హె.పై ప్రసారమవుతుంది. రాష్ట్రంలోని అన్ని కేంద్రాలు ఈ ప్రసారాన్ని రిలే చేస్తాయి.

ఈ కార్యక్రమం ప్రతిగురువారం సాయంత్రం 7 గం.05 ని.లకు హైద్రాబాద్ బి కేంద్రం నుంచి 217.0 మీ.1377కి.హె.పై పునః ప్రసారం అవుతుంది.

ఈ రోజు జీవనరేఖ 20వ భాగం అద్భుతంకూడా విషమవుతుందని వింటారు. ఈ కార్యక్రమం ఆకాశవాణి-భారతీయ వైద్య పరిశోధన మండలి సంయుక్త సమర్పణ.

davp 690(230)90.